సంపుటము - IV
నెం. 2

17 ఏప్రిల్, 1998
శుక్రవారము,
(శక సం. 1920,
చైత్రం - 27)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయసూచిక

| | | పేజి నెం. |
|---|---|---|
| 1. | సభాకార్యక్రమము : వాయిదా తీర్మానముల అనుమతి గురించి. | 153 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు. | 157 |
| 3. | జీరో అవర్. | |
| 4. | ప్రకటన : శ్రీ జక్కా వెంకయ్య అరెస్టు మరియు విడుదల గురించి. | 191 |
| 5. | 1998-99 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయ పట్టిక గ్రాంట్ల కొరకు అభ్యర్థన - (తొమ్మిదవ రోజు) | 222 |
| | అభ్యర్థన నెం. LII - అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం | |
| | అభ్యర్థన నెం. XXIV - సాంఘిక సంక్షేమం | |
| | అభ్యర్థన నెం. XXVII - మహిళా, శిశు సంక్షేమం | |
| | అభ్యర్థన నెం. LIII - వెనుకబడిన తరగతుల సంక్షేమం | |
| | అభ్యర్థన నెం. XXV - గిరిజన సంక్షేమం (ప్రతిపాదించబడినవి) | |

(తరువాయి మూడవ కవరులో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే
శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1998.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

### ప్రధాన అధికారులు

| | |
|---|---|
| సభాపతి | శ్రీ యనమల రామకృష్ణుడు |
| ఉపసభాపతి | శ్రీ ఎన్. మహమ్మద్ ఫరూక్ |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | శ్రీ పి. చంద్రశేఖర్ |
| | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | శ్రీ కర్రా సుబ్బారెడ్డి |
| | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | శ్రీ డి. రాజగోపాల్ |
| ప్రత్యేక కార్యదర్శి | శ్రీ సి. వెంకటేశన్ |
| కార్యదర్శి | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| సంయుక్త కార్యదర్శులు | శ్రీ బి.వి. శర్మ |
| | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |
| ఉప కార్యదర్శులు | శ్రీ కె. తుల్జానందసింగ్ |
| | శ్రీ అహమద్ అతావుల్లా |
| | శ్రీమతి టి. అంజనీబాయి |
| | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| | శ్రీ కె.వి. డేవిడ్ జ్ఞానకన్ |
| సహాయ కార్యదర్శులు | శ్రీ ఖాజామొయినుద్దీన్ |
| | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | శ్రీ లైకూర్ రెహమాన్ అన్సారి |
| | శ్రీ ఆర్. అంజయ్య |
| | శ్రీ సయ్యద్ అహమద్ |
| | శ్రీ ఎస్.వి. రామిరెడ్డి |
| | శ్రీమతి వి. జయకుమారి |
| | శ్రీమతి ఇందిరాగాంధి |
| | శ్రీ పి. కాశిరాజు |
| | శ్రీ కె. హరినారాయణ రావు |
| | శ్రీ పి. వెంకటరామారావు |
| చీఫ్ రిపోర్టర్ | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(పదమూడవ సమావేశము : ఇరవైయవ రోజు)

శుక్రవారం, ఏప్రిల్ 17, 1998.

(సభ ఉదయం 9-00 గంటలకు సమావేశమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## సభాకార్యక్రమము

### వాయిదా తీర్మానముల అనుమతి గురించి

(సభ ప్రారంభం కాగానే ప్రతిపక్ష పార్టీలకు చెందిన గౌరవ సభ్యులందరు వారి, వారి స్థానాలలో నిలబడి వారు ఇచ్చిన వాయిదా తీర్మానాలపై మాట్లాడడానికి ప్రయత్నించారు)

Mr. Speaker:- I have received four notices Adjournment Motion first one by Sarvasri P. Janardhan Reddy, M. Kodanda Reddy, Gade Venkat Reddy, Kanna Lakshminarayana, J.C. Diwakar Reddy, Dr. D.L. Ravindra Reddy, D.S. Redya Naik, K.R. Suresh Reddy, D. Nagender, E. Pratap Reddy, T. Jeevan Reddy, N. Varda Rajula Reddy, Sompalli Sambaiah, Y.S. Vivekananda Reddy, N. Venkatarama Raju, R. Damodar Reddy, M. Narasimhulu, K. Ram Bhupal Reddy, Devineni Rajasekhar, Gade Lingappa, G. Muddu-krishnam Naidu, Kothakota Prakash Reddy with regard to issue of licences to IMFL Retail Shops without following any norms and against the wishes of local people. It has been dis-allowed. You come in another form.

Second Adjournment Motion given notice of by Sarvasri P. Nageswara Rao, Ch. Rajeswara Rao, V. Satyanarayana, M. Anjaneyulu, M.B. Chowhan, K. Subba Raju, K. Ramakrishna, U. Narayana Rao, V. Abbaiah, G. Demudu Ch. Vittal Reddy, G.M.N.V. Prasad and G. Yadagiri Reddy with regard to indis-criminate issue of licences to shops in the State, has been disallowed. Under Rule 304 it will be admitted. It will be brought to the House.

Third Adjournment Motion given nótice by Sarvasri Asaduddin Owaisi and Mumtaz Ahmed Khan with regard to booking of false criminal cases against the elected representatives and innocent people who have participated in dharna on 10th April, 1998 to protest against the murder of Sri Fareed Khan by the police authorities and for booking the case against the brother of the deceased who was in the hospital at that time has been disallowed. You come in another form.

lastly, fourth Adjournment Motion given by Sarvasri P. Ramaiah, Narra Raghava Reddy, Jakka Venkaiah, M.A. Gafoor, J. Ranga Reddy, N. Narasimha Reddy, P. Bharathi, N. Rammohan Rao and S. Venkata Veeraiah with regard to large-scale protests of working class at District Collectorates throughout the State and repression on the striking workers creating serious situation has been disallowed. You come in another form.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి (ఖైరతాబాద్):- లైసెన్సులు నార్మ్సకు విరుద్ధంగా యివ్వడం జరిగింది.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి (ఆత్మకూరు):- లైసెన్సుల విషయంలో లంచాలు అందుతున్నాయి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము 304 ఇచ్చాము సర్.

Mr. Speaker:- I have already told the Members that I have allowed 304. I will admit and post it. You discuss then.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన ముఖ్యమైన ఇష్యూ సర్. చర్చకు అవకాశం యివ్వండి.

Mr. Speaker:- 304 is also on the same issue. I post it. You discuss.

(Interruptions)

This is Question Hour. 304 is already there. I will bring it.

Sri Gade Venkat Reddy:- It is a burning issue. It should be allowed for discussion.

Mr. Speaker:- Might be. I allow it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారికి ముడుపులు అందుతున్నాయి.

(అంతరాయం)

Mr. Speaker:- In Zero Hour, you can raise it.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- మాకు జీరో అవర్‌లో స్పెషల్ మెన్షన్ చేయడానికి అనుమతి ఇవ్వండి.

శ్రీ ఇ. ప్రతాపరెడ్డి:- లైసెన్సుల పేరుతో లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నారు. గవర్నమెంట్ దృష్టికి తెమ్మంటారు, తెస్తే పట్టించుకోరు.

Mr. Speaker:- Here, two alternatives. One is - Some Members have given notice under rule 304. I will bring it before the House. Another is - Zero Hour. If you want to raise, you can raise.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 304 అన్నారు గదా, రేపటికి పోస్టు చేయండి.

Mr. Speaker:- I will consider your request. You can't dictate.

శ్రీ ప. రామయ్య:- మేము కూడా స్పెషల్ మెన్షన్ చేస్తాము సర్.

Mr. Speaker:- No Special Mention. We have no time. During thirty days Session, only Fridays are meant for non-official business. Today is the only Friday available for discussion. Next Friday will not be available for you.

శ్రీ పి. రామయ్య:- జిల్లా కలెక్టర్ ఆఫీసుల వద్ద వర్కింగ్ క్లాస్ ఉద్యోగుల నిరసన తెలుపుతూ వుంటే వారి మీద లాఠీ ఛార్జీలు జరుపుతారా?

Mr. Speaker:- You raise during Zero Hour. That's why Zero Hour is kept. During Zero Hour you raise. No Special Mention.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రిగారికి ముడుపులు .....

Mr. Speaker:- If time is available I can give you the Special Mention. Why don't you utilize Zero Hour?

శ్రీ పి. రామయ్య:- స్పెషల్ మెన్షన్‌కు అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఇలాంటివి మెన్షన్ చేయడానికే జీరో అవర్ వున్నది. అందుకే జీరో అవర్ పెట్టాము. జీరో అవర్ తీసి వేయమని అంటే తీసి వేస్తాను. అప్పుడు స్పెషల్ మెన్షన్ చేయండి.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- బర్నింగ్ ప్రాబ్లమ్స్ వుంటే జీరో అవర్‌లో రెయిజ్ చేయమని ఎలా చెబుతారు సర్?

9.10 ఉ. Mr. Speaker:- Then, I will do one thing. I will remove Zero Hour.

శ్రీ డి. రాజగోపాల్ (అచంట):- లాఠీ ఛార్జీలు జరిగాయి సర్. ముఖ్యమైన ఇష్యూ కాబట్టి చర్చకు అనుమతి ఇవ్వండి.

Mr. Speaker:- Zero Hour is there. You raise in Zero Hour. Where is the time for us?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- చర్చ చేయాలనే ఉద్దేశ్యంతో అడుగుతున్నాము. స్పెషల్ మెన్షన్‌కు అవకాశం యివ్వండి.

Mr. Speaker:- We will remove Zero Hour and replace it by Special Mention. I cann't create so many Hours. The Member should understand the meaning of the Zero Hour. It is meant for certain important issues.

శ్రీ గాదె వెంకటరెడ్డి (పర్చూరు):- ఒక చిన్న సజషన్ సర్. జీరో అవర్‌లో చాలా మందికి అవకాశం యిస్తున్నారు. స్పెషల్ మెన్షన్ కాబట్టి దీనికి అవకాశం యివ్వమని అడుగుతున్నాము· తమరు అన్ని క్లాజులు పెడితే కష్టం సర్·

Mr. Speaker:- Yes, if time is there, I will allow. Yesterday, we had plenty of time. I had allowed.

Sri Gade Venkat Reddy:- This is an important issue. We leave it to you.

Sri Asaduddin Owaisi:- Sir, I will agree with you. But you kindly direct the Government that answer should be specific. It should not be like 'I have taken note of' or 'We will look into it'. They are running away without answers. Let them give clear answer. They cann't hide.

Mr. Speaker:- In Zero Hour if you want specific answer, I will ask them to give you in writing afterwards. It will not be possible to give in Zero Hour.

Sri Asaduddin Owaisi (Charminar):- They have got the officials. They can get information immediately.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### మెదక్‌జిల్లా, సంగారెడ్డిలో వక్ఫ్ భూమి దురాక్రమణ

181-

*4719-(ఎం)- శ్రీ అసదుద్దీన్ ఒవైసి (చార్మినార్):- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మెదక్ జిల్లా, సంగారెడ్డిలోగల మజీద్-ఇ-దీన్‌దార్‌ఖాన్ (ప్రాచీన మసీదు) క్రింద, సర్వే నెం· 222/1, 219, 412, 359, 311లలో గల భూమి విస్తీర్ణమెంత;

(ఆ) భూదురాక్రమణదారులు ఆక్రమించుకున్న భూమి విస్తీర్ణమెంత; వక్ఫ్ మండలి ఆధీనంలో ఎన్ని ఎకరాల భూమి వుంది;

(ఇ) సదరు దురాక్రమణలను నిలువరించటానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఏమి?

ముఖ్యమంత్రి తరఫున రెవెన్యూ శాఖమంత్రి (శ్రీ టి దేవేందర్‌గౌడ్):-(అ) 222/1 219, 412, 359, 311 మొదలైన సర్వే నెంబర్లలోని భూమి మజీద్-దీన్‌దార్ ఖాన్ (పురాతన మసీదు) నిర్వహణకొరకు ఈ క్రింద వివరించిన విధంగా సర్వీసు ఇనాం భూములుగా ఉన్నాయి·

| సర్వే నెంబర్లు | విస్తీర్ణం | గ్రామం |
|---|---|---|
| 219 ఏ | ఎకరాలు 2·32 గుంటలు | కల్వకుంట, సంగారెడ్డి |
| 222 | 4·31 | -డిటో- |
| 223/1 | 8·18 | -డిటో- |
| 412 | 14·30 | -డిటో- |
| 311 | 13·25 | -డిటో- |
| 359 | 5·15 | సంగారెడ్డి |
| 656/3 | 35·01 | కంది (గ్రామం) |
| 59 | 20·00 | తాలపల్లి (గ్రామం) |

(ఆ) సదరు వక్ఫ్ సంస్థ భూములన్నీ చట్టవిరుద్ధమైన ఆక్రమణల క్రింద ఉన్నాయి· మసీదు స్మశానం వక్ఫ్‌బోర్డు స్వాధీనంలో ఉన్నాయి· ఆమోదం పొందిన నిర్వహణ కమిటీ దానిని పర్యవేక్షిస్తున్నది·

పై ఇనాం భూములకు సంబంధించి రెవిన్యూ డివిజనల్ అధికారి చట్టవిరుద్ధంగా జారీ చేసిన స్వాధీన హక్కు ధృవపత్రాన్ని రద్దు చేయడానికై మెదక్‌లోని జాయింటు కలెక్టరు వద్ద అపీలు దాఖలు చేయడం జరిగింది· అంతేకాకుండ మెదక్ జిల్లా, సంగారెడ్డి లోని దీన్‌దార్ ఖాన్ మసీదుకు చెందిన ఇనాం భూములు అయినట్టి మిగిలిన సర్వే నెంబర్లకు సంబంధించి, స్వాధీన హక్కు ధృవపత్రాలను జారీచేయవద్దని, మెదక్ జిల్లా కలెక్టరుకు ప్రభుత్వం ఆదేశాలను జారీచేసింది·

(ఇ) రెవిన్యూ డివిజనల్ అధికారి మంజూరు చేసిన పట్టా ధృవపత్రాలను రద్దుచేసిన తరువాత ఆక్రమణలను ఖాళీ చేయించడానికి చర్య తీసుకోవడం జరుగుతుంది·

Sri Asaduddin Owaisi:- Sir, this is merely Ac. 104.32 guntas of wakf land covered under Mazid-e-Deendar Khan. The Minister is kind enough to state this. What is the extent of land which is under the possession of Wakf Board now? How much

land that has illegally been encroached upon? As was done in 1970 why have the Wakf Board officials not filed the Land Grabbing cases in the Land Grabbing Court? He is stating in the answer here that the Government issued instructions to the District Collector not to issue Occupancy Rights Certificates. What action the Hon'ble Minister in his capacity as Revenue Minister is going to take against the RDO when there is a proof that it is wakf Board land? What steps the Wakf Board is taking? The Wakf Board is an autonomous Body. The Secretary, Minority Welfare Department has no record. What steps the Wakf Board is taking? Why they have not filed cases in the Land Grabbing Court? What is the extent of land that is under the control of the Wakf Board? What extent is occupied by the land grabbers?

Sri T. Devender Goud:- All these lands are under encroachment. Finally the House Committee was constituted. The House Committee recommendation is there. Therein, they said that this is not a wakf property. But the Government disagreed with the House Committee Report. I have seen the entire report of the House Committee. With due respect to the House Committee, I have already made it very clear, the Government decided not to accept the report of the House Committee in this particular case. We have already directed the Collector to immediately ask the RDO to take up suo motu enquiry on this particular land. We have also directed the Joint Collector to take up the case immediately and take appropriate action.

Mr. Speaker (Addressing the Minister for Revenue) I did not hear properly. What is your answer?

Sri T. Devender Goud:- In this particular case, House Commitee was constituted. The House Committee has given its recommendation. Government disagreed with the recommendation. We will give grounds. We made it very clear that this land is definitely the wakf property. It is not an individual land. We made it very clear that it is only wakf property. We also

directed the Collector, Medak to immediately take action againt the RDO concerned who issued Occupancy certificates. We have also directed the Joint Collector to complete the hearing and dispose of the case.

Mr. Speaker:- If that is the case, you are expected to inform our office. Why you have not accepted the recommendation of the House Committee?

Sri T. Devender Goud:- The reasons we will intimate. The reasons for not accepting the House Committee Report we will definitely intimate.

Mr. Speaker:- You are entitled to assign the reasons. But why the House Committee recommendation has not been accepted? I want to know.

Sri Asaduddin Owaisi:- Sir, the Hon'ble Minister is very right in saying that the House Committee recommendation is rejected. I am also the Member of the House Committee. I have given Protest Note at that time.

Mr. Speaker:- You objection must have been there in the Report.

Sri Asaduddin Owaisi:- Yes Sir. but the Report was printed without our knowledge. In that meeting Sri Gafoor and myself very strongly opposed this. We came to know only when it is published. We opposed it immediately.

Mr. Speaker:- You opposed the recommendation of the House Committee. That must have been noted.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మేము రికమెండ్ చేశాం. గవర్నమెంట్‌కు చెప్పాం.

Sri Asaduddin Owaisi:- You may kindly direct the officials that we should be given notice before printing of the final report. Before printing of the final report we had

given so many protests. Those were not printed. We have given by way of Dissent Note.

Mr. Speaker:- Have you given the Dissent letter?

Sri Asaduddin Owaisi:- Yes, We have given. We have in the meeting opposed also. We have given dissent letters also.

Mr. Speaker:- That must have been there in the Report.

Sri Asaduddin Owaisi:- This was printed without our knowledge. Sir, let the pattas be cancelled immediately. We can file a suit in the Land Grabbing Court.

Sri T. Devender Goud:- First of all, we have to cancel the Occupancy Certificates. That is we are doing now. In the last week, I have myself held the meeting about this particular issue. I called the Collector and concerned officials of the Minority Welfare Department. Therein, I have gone through the entire records. After that we decided to direct the RDO to take suo motu action and cancel the Occupancy Certificates. Only after that we can take further action.

9·20 ఉ· శ్రీ ఎం·ఎ· గఫూర్ (కర్నూలు):- ఫ్యాక్ట్స్ వరకు చెపుతాను సార్· మొదటి హౌజ్ కమిటీ గూర్చోంగానే రికార్డ్స్ రాలేదు· రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుండి నాన్-కోఆపరేషన్ ఉండటం వల్ల రికార్డ్స్ రాలేదు· తరువాత రికార్డ్స్ వచ్చాయి· దాని తరువాత హౌజ్ కమిటీ మళ్ళీ కూర్చొని పరిశీలించిన తరువాత ఆ భూమి అంతా వక్ఫ్ ల్యాండ్ అని క్లియర్ చేశాం·

శ్రీ వంకా సత్యనారాయణ:- అధ్యక్షా, ····

మిస్టర్ స్పీకర్:- మీరు హౌజ్ కమిటీలో ఉన్నారా?

శ్రీ వంకా సత్యనారాయణ (పెనుగొండ):- అధ్యక్షా, It is a serious matter. మీరు అపాయింట్ చేసిన హౌజ్ కమిటీల యొక్క రికమెండేషన్స్ రిజెక్టు చేసే అధికారం గవర్నమెంట్‌కు ఉంటే ఉండవచ్చు· కాని రీజన్స్ ఉండాలి· With what reasons the Government has rejected the House Committee Report? These should be clarified.

Sri Gade Venkat Reddy:- Sir, in the answer that is furnished to this question, they did not mention about the House Committee and the rejection of the House Committee Report. All these details were not furnished to this House. Subsequently, there is no answer as to what were the terms of the reference of the House Committee. Why they have rejected the recommendation? Under what circumstances the Government rejected? They have to place before the House. Unless and until it is placed before the House, they can't give such answer. Otherwise, they have to paste it to the answer itself. If should be the procedure. Anyhow, let all these things be placed before the House within two or three days.

శ్రీ టి. దేవేందర్ గౌడ్:- సార్, హౌజ్ కమిటీ రికమెండేషన్స్‌లో గవర్నమెంట్ ఎక్కడ డిఫర్ అయ్యిందో, ఆ ఇష్యూస్ అన్నింటిని హౌజ్‌లో పెడతాం. Why we hae rejected that? మేము ఎందుకు యాక్సెప్ట్ చేయలేదో రీజన్స్‌తో సహా పెడతాం. వాళ్ళు చెప్పిన దాంట్లో వాస్తవం ఉండవచ్చు. నేను మళ్ళీ వెరిఫై చేయాలి. టోటల్ రికార్డ్స్ మా ముందు పెట్టలేదని గఫూర్‌గారు చెప్తున్నారు. నేను రికార్డ్స్ అన్నీ చూసి ఒక మీటింగ్ కూడ పెట్టాము. 200 సంవత్సరాల నుండి ఉన్న ప్రాపర్టీ అంది. నేను కూడ సాటిస్ఫై అయ్యాను. మా డిపార్ట్‌మెంట్ అధికారులు కూడ సాటిస్ఫై అయ్యారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ప్రాపర్టీయే, ప్రయివేట్ ప్రాపర్టీ కావడానికి వీల్లేదు. కాబట్టి హౌజ్ కమిటీ యొక్క రికమెండేషన్స్ ఏమిటి; మేము ఎందుకు యాక్సెప్ట్ చేయలేదో నేను రికార్డ్స్‌తో సహా నాలుగైదు రోజుల్లో పెడతాను.

Sri Gade Venkat Reddy:- Let them place on the table of the House.

Mr. Speaker:- In such a case, the Government is expected to give Action Taken Report.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల):- ఒక చిన్న సబ్మిషన్. అనేక ముఖ్యమైన అంశాల మీద హౌజ్ కమిటీలు వేస్తున్నాం. హౌజ్ కమిటీలు చాలా సుదీర్ఘంగా పరిశీలించి, ఫాక్ట్స్ పరిశీలించి, లీగాలిటీస్‌ను చర్చించిన తరువాత రిపోర్ట్‌లు ఇస్తున్నాయి. సాంప్రదాయం ప్రకారం అటు పార్లమెంట్‌లోనూ, ఇక్కడ కూడ అసెంబ్లీ తరఫున వేయబడిన కమిటీలు కాబట్టి, వాటికి అసెంబ్లీకి ఉన్న పవర్స్ ఉంటాయి. వాటి యొక్క రిపోర్ట్‌లను హౌజ్‌లో పెట్టిన తరువాత తప్పనిసరిగా It will be deemed to have been accepted by the whole Assembly. అనే అర్థంలోనే ప్రభుత్వం వారు గుర్తిస్తున్నారు. అయినా మన దగ్గర వాటిని అమలుపరచడం లేదు. అనేక రిపోర్ట్‌లను

మూలపెట్టారు. కాబట్టి దయచేసి మీరు రూలింగ్ ఇవ్వాలి. హౌస్ కమిటీల యొక్క రిపోర్టులను శాసనసభలో పెట్టిన తరువాత దానిని అమలు చేయవలసి వచ్చినా, రిజెక్టు చేసినా కారణాలు చెపుతారు. కాని అమలుచేసే విధానం ఇంకా మనకు అస్పష్టంగా ఉంది. అనేక రిపోర్టులు అసంపూర్ణంగా అమలుకాకుండా ఉన్నాయి. కాబట్టి దయచేసి మీరు స్పష్టమైన రూలింగ్ ఇస్తే ప్రభుత్వానికి బైండింగ్‌గా ఉంటుందని కోరుతున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, హౌస్ కమిటీ రికమెండేషన్ ప్రకారం వక్ఫ్ ల్యాండ్ కాదని చెప్పడం జరిగింది. గవర్నమెంట్ రిజెక్టు చేయడం జరిగిందని చెప్పారు. ఇక్కడ ఎప్పుడైనా మేము గవర్నమెంట్ తీసుకున్న నిర్ణయాల్లో కొన్ని పొరపాట్లు జరిగాయని చెప్పి హౌస్ కమిటీలు వేయాలని కోరుతూ ఉంటాం. అయితే ఈ హౌస్ కమిటీ రికమెండేషన్స్‌లో గవర్నమెంట్ కాంట్రవర్షియల్ అయింది. హౌస్ కమిటీ రిపోర్టును ముందు ఇక్కడ పెడితే బాగుండేది. ఇక్కడ చర్చించిన తరువాత చేస్తే బాగుండేది. వాళ్లు గవర్నమెంట్ దగ్గర డైరక్టుగా పెట్టడం వల్ల గవర్నమెంట్ రిజెక్టు చేయడం సరైన న్యాయం కాదు. హౌస్ కమిటీలో చైర్మన్, ఇతర మెంబర్స్ ఉన్నారు. ఈ విధంగా చేయడం వల్ల వారిని కించపరిచినట్లు అవుతుంది. ఈ చర్య వల్ల వేరే హౌస్ కమిటీల మీద కూడ ప్రభావం పడుతుంది. కాబట్టి మీ దగ్గరకు డిస్కషన్‌కు పిలిచి, ఆఫీసర్స్‌ను పిలిపించి చర్చించండి. మేము కూడ అనేక హౌస్ కమిటీల్లో ఉన్నాం. హౌస్ కమిటీ మీద గవర్నమెంట్ నింద వేసింది. ఇన్‌సల్టు చేయడం జరిగింది. ఈ కమిటీలోని ఇద్దరు ముగ్గురు సభ్యులు ప్రొటెస్టు చేసినట్లుగా కూడ చెప్పారు. ఆ ప్రొటెస్టును మంత్రిగారు చూశారా? వారి ప్రొటెస్టును కన్సిడర్ చేసినట్లుగా మంత్రిగారు చెప్పాలి కదా. ఆ విధంగా చేయకపోవడం వల్ల హౌస్ కమిటీ మెంబర్స్‌ను కించపరిచినట్లు అవుతుంది. గవర్నమెంట్ ఈ విధంగా మాట్లాడడం బాగోలేదు. మేము దానిని ప్రొటెస్టు చేస్తున్నాం.

Mr. Speaker:- The Report was already placed on the table of the House.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, as far as House Committee are concerned, the august House has got powers. In this case the House Committee reported to the House, I think, in January, It has been placed on the table of the House. Some allegations have been raised by the Members here. Some members have gone on record. Dissent Notes have been recorded in the House Committee. This requires the attention of this House. I suggest that you kindly do something about it. Sir, the second angle is, as regards the House Committee Reports to this House. The Government need not follow the suggestions. A number of House Committees have gone into and made suggestions. Certain suggestions have been accepted by the Government of the day. Certain suggestions have not been accepted by the Government. It does not bind the Government to action.

Sri Asaduddin Owaisi:- It is very wrong.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- సార్, మీరు రూలింగ్ ఇవ్వండి. ...

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, మీరు అపాయింట్ చేసిన హౌజ్ కమిటీలు ....

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have been a Member for the last 20 years. I have seen numerous House Committees. Some Committees have not even submitted reports. That is another angle. The whole gamut has to be looked into. Once it is looked into, we can come to a conclusion.

శ్రీ పి. నాగేశ్వరరావు:- సార్, మీ రూలింగ్‌కు మేము బద్ధులమయి ఉంటాం. సార్, ఒకసారి హౌజ్‌లో హౌజ్ కమిటీ కానిస్టిట్యూట్ చేసిన తరువాత.... మేము హౌజ్ కమిటీ ఆన్ టెక్స్ట్‌బుక్ ప్రెస్‌లో మెంబర్స్‌ము. తరువాత ఆ కమిటీకి మోడర్నైజేషన్ ఆఫ్ ప్రింటింగ్ ఆఫ్ టెక్ట్స్ బుక్స్ అటాచ్ చేసి ఇచ్చారు. ఒక వైపున హౌజ్ కమిటీ పరిశీలిస్తూ ఉంటే, మరో వైపున గవర్నమెంట్ టెక్ట్స్ బుక్స్ ప్రెస్‌ను క్లోజ్ చేయాలని ప్రొసీడింగ్స్ స్టార్ట్ చేశారు. What is the sanctity of this House? కాబట్టి దీనిపైన మీరు ఏదైనా రూలింగ్ ఇవ్వాలి. హౌజ్ కమిటీ వేసిన తరువాత గవర్నమెంట్ కౌంటర్ ప్రొసీడింగ్స్ స్టార్ట్ చేసింది. మా హక్కుల్ని, ప్రివిలేజ్‌ను హరించడమే అవుతుంది.

Mr. Speaker:- In such cases, you are supposed to bring to the notice of the Speaker.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము లాస్ట్ టైమ్ కూడ చెప్పాం సార్. తరువాత మిమ్మల్ని కూడ కలిశాం. హౌజ్‌లో కూడ చెపుతున్నాం. When the House Committee submitted its report, they start other proceedings.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, గౌరవ మంత్రిగారు ఒక ప్రిన్సిపాల్ పాయింట్‌ను లేవదీశారు. దాని మీద మీరు రూలింగ్ ఇవ్వాలి.

Mr. Speaker:- I will give my opinion.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- గవర్నమెంట్ అంగీకరించవచ్చు, అంగీకరించక పోవచ్చు అనేటువంటి అంశం మాట్లాడుతూ, స్వీపింగ్ పవర్స్ ఉన్నట్లు చెపుతున్నారు. ఒక హౌజ్ కమిటీ యొక్క రికమెండేషన్స్‌ను ఆమోదించినా, ఆమోదించకపోయినా, అందుకు గల కారణాలను గౌరవ స్పీకర్‌గారికి చెప్పడం, వారు పరిశీలించిన తరువాత, తిరిగి శాసనసభ దృష్టికి తీసుకొని రావడం చేయాలి. ఆ విధంగా చేయక, సమ్మరీగా రిజెక్టు చేస్తే ఇక హౌజ్ కమిటీల యొక్క ఉద్దేశ్యాలు ఏమవుతాయి? కాబట్టి మీరు రూలింగ్ ఇస్తే చాల సమస్యలు పరిష్కారం అవుతాయి.

శ్రీ పి. రామయ్య (నిడుమోలు):- అధ్యక్షా, హౌస్ కమిటీలు చాల వేశాం. రిపోర్ట్సు ఇచ్చాం. హౌస్ కమిటీ అంటే తమరు వేసిన కమిటీ. అంటే అది ఒక రకమైన అసెంబ్లీ అన్నమాట. అసెంబ్లీ అంతా ఎక్కడకో వెళ్లి పరిశీలించలేదు కాబట్టి, కొంతమంది సభ్యులను కమిటీలో మెంబర్స్‌గా వేసి పంపడం జరుగుతుంది. అయితే దానికి ఏ మాత్రం విలువ లేకుండా, ఇక్కడ ఏవో ఊరికే కాగితాలు పెట్టేసిపోతే ఎట్లా? దాని ఉపయోగం ఏమిటి?, హౌస్ కమిటీకి ఖర్చు పెట్టిన ఖర్చులు ఏమవుతాయి? హౌస్ కమిటీ వల్ల ఏమి ఆశిస్తాం? ఏదైన ఒక ఫ్యాక్ట్సును సభ దృష్టికి గాని ప్రభుత్వం దృష్టికి గాని హౌస్ కమిటీ తీసుకొని వస్తుందనే ఉద్దేశ్యంతో రిపోర్ట్సు ఇవ్వడం జరుగుతుంది. ఆ ఫ్యాక్ట్సు వచ్చిన తరువాత దాని మీద ఎటువంటి చర్యలు తీసుకోకపోతే, ప్రభుత్వం స్పందించకపోతే ఉపయోగం ఏమిటి? ముఖ్యంగా ఆ కమిటీలో అధికారపక్ష సభ్యులే ఎక్కువగా ఉంటారు. అటువంటప్పుడు వాళ్ల రికమెండేషన్స్‌ను గమనంలోకి తీసుకోవాలి. సార్, తమరు ఏదైన ప్రభుత్వానికి డైరెక్టు చేస్తూ ఒక రూలింగ్ ఇవ్వగల్గితే మంచిది. అది మీ చేతుల్లోనే ఉంది.

Mr. Speaker:- I will give my ruling.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, అత్యధికంగా మీరు హౌస్ కమిటీలు వేశారు. గవర్నమెంట్ అంగీకరించింది. గౌరవనీయులైన స్పీకర్‌గారు మెంబర్స్‌ను నామినేట్ చేశారు. హౌస్ కమిటీ పరిశీలించి, నిర్ణయాలు తీసుకొన్న తరువాత, ఆ నిర్ణయాల్ని అమలుపరచవలసిన బాధ్యత గవర్నమెంట్ మీద ఉంది. ఆ విధంగా చేయనట్లయితే, హౌస్ కమిటీల యొక్క నిర్ణయాలు వృధాగా పడి ఉంటాయి. కాబట్టి మీరు రూలింగ్ ఇవ్వవలసి ఉంటుంది. హౌస్ కమిటీలు ఎన్ని నిర్ణయాలు చేశాయో, వాటిని అమలుపరచేందుకు ప్రభుత్వం పూనుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సార్, ఇప్పుడు కొత్త కాంప్లికేషన్ ఒకటి వచ్చింది. హౌస్ కమిటీల యొక్క పవర్స్ ఏమిటి? బాధ్యతలు ఏమిటి? హౌస్ కమిటీల యొక్క రికమెండేషన్స్ గురించి ఏమిటి? ఇవన్నీ స్పష్టంగా తెల్పవలసిన అవసరం ఉంది. ఒకవేళ కమిటీలోని మెంబర్స్ డిస్సెంట్ ఇస్తే ఏమి చేయాలి? ఇటువంటి కాంప్లికేటెడ్ ఇష్యూస్‌ను తమరు క్షుణ్ణంగా ఆలోచించి ఒక నిర్దిష్టమైన రూలింగ్‌ను ఇవ్వవలసిందిగా కోరుతున్నాను ఒకవేళ హౌస్ కమిటీ యొక్క రికమెండేషన్స్‌ను గవర్నమెంట్ రిజెక్టు చేస్తే ఏమి చేయాలి? This is the point which I would like to submit.

9.30 ఉ. They can reject the Report. వారు రిజెక్టు చేశాక ఆ రీజన్సు హౌసులో డిస్కషన్‌కు అలవ్ చేయండి. That will be a good thing.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, నేను ఈ సందర్భంలో హౌసు కమిటీ యొక్క ప్రాధాన్యత, దాని యొక్క అంశాల గురించి చెప్పదలచుకోలేదు. తమరు ఏ విధంగా నిర్ణయిస్తే ఆ విధంగా వుంటాము. ఈ ప్రత్యేకమైన యిష్యూలో జనవరి 1వ తేదీన హౌసు

కమిటీ రిపోర్టు పెట్టారు. రిపోర్టులో మాత్రం ఖచ్చితంగా ఒక ప్రత్యేకమైన యిండివిడ్యువల్ వున్నారు. ఇది మరి చాలా పెద్ద రిపోర్టు. ఇది వక్ఫు ప్రాపర్టీ కాదని రెండు మూడు రేజన్సు కూడా యిచ్చారు. ఆ రీజన్స్ అన్నీ కూడా క్షుణ్ణంగా స్టడీ చేశాము. దానికి సంబంధించిన డాక్యుమెంట్సు అన్నీ కూడా తెప్పించాము. గౌరవ ముఖ్యమంత్రిగారు నన్ను యిటు మైనారిటీ వెల్ఫేర్ డిపార్టుమెంటు నుంచి, అటు రెవెన్యూకు సంబంధించింది కనుక ఆ అధికారులను పిలిపించి, ఒక సజెషను చెప్పమని చెప్పి నాకు వారు ఫైలు పంపించారు. దానిపైన అధికారులను పిలిపించి, I have gone through all the papers. ఆ పేపర్సులో మాత్రం అది వక్ఫు ప్రాపర్టీ కాదని మాకు తేలింది. హౌసు కమిటీతో మేము ఎందువల్ల డిఫర్ అవుతున్నామో, It is not possible to implement recommendation of the House Committee. మేము దానిలో క్లియర్‌గా చెప్పాము. అయితే గౌరవసభ్యులు ఒక విషయం అడుగుతున్నారు. ఖచ్చితంగా వాళ్ళ రికమెండు చేసినది హౌసులో తెలియవలసివుంటుంది. గవర్నమెంటు యొక్క వెర్షను ఏమిటి? ఎందువల్ల హౌస్ కమిటీతో డిఫర్ అవుతున్నాము? ఇవి రెండు మూడు రోజుల్లో హౌసుముందు పెడతాను. still if you feel that the Government's decision is not right, we will obey it.

Mr. Speaker:- I will reserve my ruling. I will give you on Monday.

వేయి స్థంభాలగుడి, రామప్పదేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధిపరచుట

182-

*4001-సర్వశ్రీ సి. కృష్ణయాదవ్ (హిమాయత్‌నగర్), జి. విజయరామారావు (గజ్వేల్):- సమాచార, పౌరసంబంధాలు, పర్యాటక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) వరంగల్ జిల్లాలోగల వేయిస్థంభాలగుడి, హనుమకొండలోగల రామప్ప దేవాలయాల నిర్వహణను విస్మరించడం జరిగినదా;

(ఆ) అదనపు నిధులను కేటాయించి ఈ ప్రదేశాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి పరచుటకు ఏదైనా ప్రణాళిక కలదా?

సమాచార, పౌర సంబంధాలు, పర్యాటక శాఖ మంత్రి (శ్రీ టి. సీతారామ్)- (అ) లేదండి.

(ఆ) మరి కొన్ని అదనపు నిధులు ఈ కేంద్రానికి ప్రభుత్వం మంజూరు చేయడం జరుగుతోంది.

శ్రీ సి. కృష్ణయాదవ్:- అధ్యక్షా, మొదటి ప్రశ్నకు లేదండి అని సమాధానం వచ్చింది. వరంగల్లు జిల్లాలో హనుమకొండ వేయిస్థంభాల గుడి పురాతనమైనది. దానికి

మీరు ఏమైనా నిధులు కేటాయిస్తున్నారా అంటే ఈ ప్రశ్న ఉత్పన్నం కాదన్నారు. మీ ద్వారా మంత్రిగారిని కోరేది ఏమిటంటే ఈ యొక్క వెయ్యి స్థంభాల గుడి పర్యాటక శాఖ వారి పరిధిలోకి వస్తుందా? రాదా? దేవాదాయశాఖ క్రిందకు వస్తుందా? చాలా మంది పర్యాటకులు వరంగల్లు జిల్లాలోని ఈ వేయి స్తంబాల గుడిని చూడటం జరుగుతున్నదా లేదా? ప్రతిరోజు ఎంతమంది పర్యాటకులు ఈ గుడికి వస్తున్నారు? మరి దానికి అధిక నిధులు కేటాయించడానికి ప్రయత్నం చేస్తారా? అక్కడ కనీస సౌకర్యాలు కల్పించి, మెయింటెనెన్సుకు నిధులు కేటాయిస్తారా అని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ టి. సీతారాం:- అధ్యక్షా, వాస్తవంగా చెప్పాలంటే వెయ్యి స్తంభాల గుడి, రామప్ప దేవాలయం భారత ప్రభుత్వ పురావస్తు శాఖ ఆధ్వర్యంలో వున్నాయి. వచ్చే పోయే వారి సౌకర్యం కోసం వేయి స్తంభాల గుడి ఆవరణలో పురావస్తు శాఖ కార్యలయం ఏర్పాటు చేయబడింది. వరంగల్లు సాంస్కృతిక వ్యవహారాల కౌన్సిల్ సహకారంతో ఇన్టాక్ అనే సంస్థ 1993 నుంచి 1997 జనవరి వరకూ ప్రతి రెండవ శనివారం వేయి స్తంభాల గుడిలో సౌండ్ అండ్ లైట్ షో యాత్రికుల సౌకర్యార్థం ఏర్పాటు చేయబడింది. తదుపరి నిధుల కొరత వల్ల నిలుపుదల చేయబడినది. అయినప్పటికీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో షో నడప టానికి 1997-98వ సంవత్సరంలో రూ.83.85 లక్షల ఎస్టిమేషనులో కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించడమైనది. అందుకు మంజూరు రావలసివుంది. దానికి సెంట్రల్ గవర్నమెంటు షేరు రూ. 61.60 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం షేరు రూ. 22.25 లక్షలు టోటల్గా రూ. 87.85 లక్షలు. యాత్రికుల సౌకర్యార్థం రామప్పదేవాలయంలో ఎ.పి.టి.డి.సి. ఆధ్వర్యంలో 8 కాటేజీలు, ఒక రెస్టారెంటు 1988-89 నుంచి నడప బడుతున్నాయి. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గెస్టుహౌసు, 3 డబుల్రూమ్స్ ఎకామడేషను వుంది. టూరిస్టుల సౌకర్యార్థం వరంగల్లులో పర్యాటక సమాచార కేంద్రం కూడా ఒకటి ఏర్పాటు చేయబడింది. దానితోబాటు రైల్వే స్టేషనులో దిగిన వెంటనే ఇన్ఫర్మేషను అందించేందుకు ఖాజీపేటలో పర్యాటక సమాచార కౌంటరును ఒకదానిని ఏర్పాటు చేయడం

Dr. G. Vijaya Rama Rao:- Sir, the answer of the Minister is disappointing all the pilgrims. These temples are historical ones. They have great significance in the entire Telangana area. People from different parts of the State are visiting these temples. Proper maintenance is not there. Before 1990 there was no maintenance at all. In view of this, whether the Government will allocate funds every year in order to maintain and develop these two temples in the Warangal district?

9.40 ఉ. శ్రీ పి.వి. రంగారావు (హనుమకొండ):- అధ్యక్షా, నేను ముఖ్యమంత్రిగారి దృష్టికి మూడు ఉప ప్రశ్నల ద్వారా ఈ సమస్య యొక్క ప్రాధాన్యతను తేవాలని

అనుకొంటున్నాను. 1993లో ఇంటాక్స్ ద్వారా నెలకు పది వేల రూపాయల చొప్పున నా జీతం నుండి పంపి దాని ద్వారా ప్రతినెల రెండవ శనివారం ఆ దేవాలయంలో దాదాపు సంవత్సరం పాటు ఆ కార్యక్రమాలను నడిపించడం జరిగింది. వేయిస్థంభాల ఆలయానికి దాదాపు వేయి సంవత్సరాల చరిత్ర ఉన్నది. జాయప్ప సేనాని రచించిన నృత్య రత్నావళిలో ఆంధ్రనాట్యం చాలా ప్రాశస్త్యం సంపాదించుకొంది. గణపతి దేవ చక్రవర్తి, కృష్ణ దేవరాయల కంటే ముందు వున్న కాకతీయ చరిత్రను కళ్ళకు కట్టినట్టుగా 'లైట్ అండ్ సౌండ్' తో ఆ ఉత్సవాలు చాలా గొప్పగా సంవత్సరం పాటు జరిగాయి. ఆ దేవాలయం ముగ్గురు యజమానుల చేతులలోకి వెళ్ళి ఎవరికి వారే మాకు బాధ్యత లేదని సరిగా పట్టించుకోవడం లేదని అనుకొంటున్నాను. అది భారతప్రభుత్వం ఆర్కియాలజీ శాఖ క్రింద ఉంది. కేంద్రంలో దాదాపు కోటి రూపాయలు శాంక్షన్ చేయించి పూర్తి పునరుద్ధరణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. రెండవది ఇంటాక్స్ ద్వారా లైట్ అండ్ సౌండ్ ఏర్పాటు చేయడం. మూడవది కాకతీయ ఉత్సవాలు చాలా పెద్ద ఎత్తున ప్రతి సంవత్సరం ప్రభుత్వం ఏర్పాటుచేస్తే లక్షలాది మంది ప్రజలు చూచేవారు. The Government without heart is blind and the Government without art is lame. I repeat it. The Government without heart is blind and the Government without art is lame. మూడవ ప్రశ్న దేవాదాయ శాఖకు సంబంధించింది. ఈ మూడు ఉప ప్రశ్నలు ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు ఇటుప్రక్కన ఉన్నప్పుడు వారు మూడు ఉపప్రశ్నలు వేశేవారు. ఆశ్చర్యకరం ఏమిటంటే ఇది దేవాదాయ శాఖ ఆధీనంలో ఉంది. నేను మూడవ తేదీ మార్చి ఉదయం గెలిచాను. 8వ తేదీని అంటే వారం రోజులలో దేవాలయ కమిటీని ఏర్పాటుచేశారు. అక్కడ దేవాలయానికి దేనికి సంబంధం లేనివారిని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ అపాయింట్ చేశారు. దీనిమీద పూర్తి విచారణ చేయడానికి ముఖ్యమంత్రిగారు స్పందించితే బాగుంటుంది. లైట్ అండ్ సౌండ్ కార్యక్రమం నిరంతరాయంగా ఏర్పాటుచేయడానికి తగిన నిధులు మంజూరు చేయాలి. కాకతీయ ఉత్సవాలు ప్రతి సంవత్సరం జరిపే ఏర్పాటు చేయాలి. మూడవది ఈ దేవాలయ కమిటీ ఏ మాత్రము నియమ నిబంధనలు పాటించకుండా అర్ధరాత్రి అపాయింట్ చేసి ఉదయం ప్రమాణస్వీకారం చేయించారు. ఆ కమిటీని రద్దు చేయాలని అర్థిస్తున్నాను.

శ్రీమతి ఎస్. లక్ష్మీపార్వతి:- అధ్యక్షా, కాకతీయ వైభవాన్ని చాటే రామప్పగుడి, వేయి స్థంభాల గుడి ప్రధానంగా ప్రభుత్వం వీటిని పరిరక్షించాల్సిన బాధ్యత ఎంతో ఉంది. ఎందుకంటే మన సంస్కృతీ వైభవాలను రక్షించకపోతే భారతజాతినే కోల్పోయే ప్రమాదం ఉంది. 12వ శతాబ్దంలో నిర్మింపబడ్డ ఈ దేవాలయం ఈ మధ్యకాలంలో అనేక విధాలుగా ధ్వంసం చేయబడింది. ప్రధాన కళా కేంద్రాలలో పర్యాటక కేంద్రాలలో అతి ప్రాముఖ్యతను సంతరించుకొన్న రామప్ప గుడి, వేయిస్థంభాల గుడి ప్రభుత్వం రక్షించుకోవాల్సిన అవసరం ఉంది. ఎండోమెంట్స్ వారు దీని పరిరక్షణకై ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలి. ప్రభుత్వం దీనిపై ఒక ప్రత్యేక కమిటీని నియమించి ఈ శిల్పవైభవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.

శ్రీ టి. సీతారాం:– అధ్యక్షా, గౌరవసభ్యుల అభిప్రాయాలతో ప్రభుత్వం పూర్తిగా ఏకీభవిస్తుంది. ఇది ఎంతో చారిత్రాత్మకమయిన కట్టడం. ఎంతోమంది చక్రవర్తులు, రాజులు అపూర్వ చాతుర్యంతో ఆనాడు వీటిని నిర్మింపజేయడం జరిగింది. ఈనాడు ప్రభుత్వం చాలా స్పష్టమయిన డైరెక్షన్‌తో టూరిజం డిపార్ట్‌మెంట్‌ను కొన్ని సర్క్యూట్స్‌గా విభజించడం జరిగింది. ఇందులో రెలిజియస్ అండ్ హిస్టారిక్ మాన్యుమెంట్స్ అనబడే ప్రత్యేక ప్యాకేజి క్రింద సర్క్యూట్లు పెట్టడం జరిగింది. ఇందులో రామప్ప, వేయి స్థంభాల గుడి ప్రధానమయిన అంశంగా టేకప్ చేయడం జరుగుతుంది. దీని ప్రెస్బ్రియాను భారత ప్రభుత్వానికి సబ్మిట్ చేయడం జరిగింది. ఇందులో వరంగల్ ఒకటి అని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను. రెండవది పి.వి. రంగారావుగారు చెప్పారు. దానికి సంబంధించి క్లియర్‌గా చెబుతున్నాను. కాకతీయ దేవాలయానికి సంబంధించి భారతప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ ప్రభుత్వం ఒక క్యాలండర్ఇయర్ ఉత్సవాలు జరిపారు. ఈ సంవత్సరం కూడా జరుగుతుంది. సౌండ్ అండ్ లైట్ షో తిరిగి రివైవ్ చేయాలనీ, పునరుద్ధరణ చేపట్టాలనీ 87 లక్షల డబ్బు కేటాయిస్తూ, వెంటనే అన్ని చర్యలు టేకప్ చేయడం జరుగుతుందని మనవిచేస్తున్నాను. గౌరవ సభ్యురాలు లక్ష్మీపార్వతిగారు ఇది ఎండోమెంట్స్ శాఖ క్రింద ఉందని అన్నారు. అటువంటిది ఏమీ లేదు. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆర్కియాలజీ నిర్వహణలో ఉంది. ఈ నిర్వహణకు గత సంవత్సరం సమారు 1 కోటి రూపాయలు మంజూరు చేయబడింది. పడిపోయిన పాతకట్టడాలని కూడా పునరుద్ధరించడం జరుగుతుంది. దీనిని కూడా యాక్షన్‌ప్లాన్‌లో కన్సల్టెన్సీ ద్వారా టేకప్ చేయడం జరిగింది. ఒక స్పష్టమయిన పాలసీతో దీని మీద టివి డాక్యుమెంటరీ కూడా తీయడం జరిగింది. ఇంటర్‌నెట్‌లో రామప్ప, వేయి స్థంభాల గుడిని కూడా కలపడం జరుగుతుందని తెలియజేస్తున్నాను.

## రంపచోడవరంలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు

183–

*4923–సర్వశ్రీ శీతంశెట్టి వెంకటేశ్వరరావు (ఎల్లవరం), ఎ.జె.వి.బి. మహేశ్వర రావు, శ్రీమతి వై. సీతాదేవి (ముదినేపల్లి), సర్వశ్రీ జె. వెంకట అప్పారావు, పి. సుబ్బారావు:– హోం, అగ్నిమాపక సేవల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) తూర్పుగోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రంలేని విషయం వాస్తవమేనా;

(ఆ) రంపచోడవరంలో అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తామని గత ప్రభుత్వం లిఖితపూర్వకమైన సమాధానమిచ్చిన విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో రంపచోడవరంలో అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించకపోవడానికి గల కారణాలేమిటి?

హోంశాఖామంత్రి (శ్రీ ఎ. మాధవరెడ్డి):- (అ) లేదండి.

(ఆ) లేదండి.

(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తూర్పుగోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు లేని విషయం వాస్తవమా అంటే లేదండీ అన్నారు. అంటే వున్నట్లు భావించాలా? కానీ అగ్నిమాపక కేంద్రం లేదు అని సమాధానం చెప్పడంతో అర్థం కావడం లేదు. ఈ సమాధానంతో రాబోయే రోజులలో కొత్త అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తారనే అభిప్రాయం కలుగుతోంది. రాష్ట్రంలో క్రొత్తగా అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారా? రంపచోడవరం ప్రాంతానికి కూడా ఇస్తారా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- తూర్పు గోదావరి జిల్లాలోని గిరిజన ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం లేదనే మాట వాస్తవమేనా అని అంటే అది వాస్తవం కాదని చెప్పాను. ఆ జిల్లాలో నోటిఫైడ్ గిరిజన ఏరియాలలో ఫైర్‌స్టేషన్లు వున్నాయి. ఉదాహరణకు ప్రత్తిపాడు, తుని, పెద్దాపురం, రాజమండ్రి .......

Mr. Speaker:- My constituency, Tuni, does not come under the scheduled area. You please tell the areas which fall under the schedule area. The question is very specific. In East Godavari District, there are number of Fire Stations.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- రాష్ట్రంలో ఇప్పటికి 277 ఫైర్‌స్టేషన్లు వున్నాయి. 99 మంది శాసనసభ్యులు తమ నియోజకవర్గాలలో ఫైర్ స్టేషన్లు పెట్టుకొన్న అర్జీలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో వున్నాయి.

9.50 ఉ. శ్రీ ఎస్. వెంకటేశ్వరరావు (ఎల్లవరం):- సర్, క్రొత్తగా మంజూరైన అగ్నిమాపక కేంద్రాల నుంచి రంపచోడవరానికి ఒక అగ్నిమాపక కేంద్రాన్ని ఇస్తారా అని అడుగుతున్నాను. అలాగే రాష్ట్రం మొత్తం మీద 9 జిల్లాలలో ఉన్న ఐ.టి.డి.ఎ.లలో ఎన్ని చోట్ల అగ్నిమాపక కేంద్రాలు వున్నాయి, ఎన్ని చోట్ల లేవు? లేని చోట్ల అగ్నిమాపక కేంద్రాలను ఏర్పాటు చేస్తారా అని అడుగుతున్నాను.

Mr. Speaker:- This question pertains to the East Godavari District.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, మీ ద్వారా గౌరవ మంత్రిగారిని అడిగేదేమంటే, ఇప్పటివరకూ రాష్ట్రంలో గిరిజన ప్రాంతాలలో ఎన్ని అగ్నిమాపక

కేంద్రాలున్నాయి? గిరిజన ప్రాంతాలలో కాని, మైదాన ప్రాంతాలలో కాని, ట్రైబల్ హామ్లెట్స్‌లో వుండే గుడిశలు తరచుగా ఫైర్ యాక్సిడెంట్స్‌కు గురై కాలిపోతుంటాయి. ఎక్కడో జిల్లా కేంద్రాలలో వున్న ఫైర్ ఇంజన్స్ వచ్చేసరికి అక్కడ వున్న తండాలకు తండాలు కాలిపోవడం జరుగుతూ వుంటుంది. అందుకోసం గిరిజన ప్రాంతాలలో అగ్నిమాపక కేంద్రాలు ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. అందుకని గిరిజన ప్రాంతాలలో క్రొత్తగా అగ్నిమాపక కేంద్రాలను తెరవడానికి ఏమైనా ప్రతిపాదన వుందా అని గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను.

Mr. Speaker:- Is there any plan to open a Fire Station in the scheduled areas?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ఇప్పటివరకు రాష్ట్రంలో 227 ఫైర్ స్టేషన్స్ వున్నాయి. వివిధ జిల్లాలలో, రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడెక్కడ అవసరాలున్నాయో చూసినట్లయితే 99 రిప్రజంటేషన్లు పెండింగులో వున్నాయి. చాలా మంది శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు అడిగారు.

మిస్టర్ స్పీకర్:- ఇవి గిరిజన ప్రాంతాలలోనివా?

శ్రీ ఎ. మాధవరెడ్డి:- గిరిజన ఏరియా అనేది లేదు. రాష్ట్ర వ్యాప్తంగా అడిగారు, మీరు జిల్లాలవారీగా లిస్టు చదవమంటే చదువుతాను.

మిస్టర్ స్పీకర్:- హౌస్‌లో పెట్టండి.

## ఎయిడ్స్ వ్యాధికి టిబెట్ మూలికలు

184-

*5024-సర్వశ్రీ ఎం. శశిధర్ రెడ్డి (సనత్‌నగర్), డి. నాగేందర్ (ఆసిఫ్‌నగర్):- వైద్య, ఆరోగ్య శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్‌లోని ప్రభుత్వ ప్రాణాయామ పరిశోధనాకేంద్రం సంచాలకులు శ్రీ శేషభట్టార్ సుదర్శనాచార్య ఎయిడ్స్ వ్యాధిని నయం చేయగల టిబెట్ మూలికలను కనుగొన్న విషయం ప్రభుత్వమునకు విదితమేనా;

(ఆ) అయినచో, వివరాలెవ్వి, ఈ విషయంలో ప్రభుత్వం తీసుకొనదలచిన చర్య ఏమి?

వైద్య మరియు ఆరోగ్య శాఖామంత్రి (డాక్టర్ ఎన్. జనార్ధనరెడ్డి):- (అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ ఇ. ప్రతాప రెడ్డి (ఆత్మకూరు):- అధ్యక్షా, ఎయిడ్స్ అనేది చాలా భయంకర మైన వ్యాధి. ఈ వ్యాధి సోకితే చనిపోవడమే జరుగుతుంది తప్ప మరొక మార్గం లేదు. దీనికి సరియైన మందు కనుగొనడం జరగలేదు. ప్రపంచం మొత్తం భయాందోళనలకు గురవుతోంది. హైదరాబాదులోని ప్రాణాయామ ప్రభుత్వ పరిశోధనా కేంద్ర డైరెక్టరు శ్రీ శేషభట్టార్ సుదర్శనాచార్యగారు ఎయిడ్స్‌ను నివారించే టిబెటన్ ఔషధులను కనుగొన్న విషయం ప్రభుత్వానికి తెలుసా అంటే 'లేదండి' అన్నారు. గతంలో దీనిని జీరో అవర్‌లో ప్రస్తావించడం జరిగింది. పరిశోధనా కేంద్రంలో కొన్ని గోల్‌మాల్‌లు జరుగుతున్నాయని చెబితే మంత్రిగారు దీని మీద యాక్షన్ తీసుకుంటామని చెప్పారు కాని ఇంతవరకూ ఎటువంటి యాక్షన్ తీసుకోలేదు. అంతేకాకుండా దీనికి ప్రత్యామ్నాయంగా ఏమైనా ఔషధం కనుగొన్నారా అని మంత్రిగారిని అడుగుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, శేషభట్టార్ సుదర్శనాచార్యగారు ప్రాణాయామ ప్రభుత్వ పరిశోధనా కేంద్ర డైరెక్టరుగా పనిచేశారు. వారు 6-3-1995 నుండి లీవ్‌లో వెళ్ళారు. తరువాత ఎయిడ్స్ ట్రీట్‌మెంట్ విషయానికి వస్తే, there is no particular treatment for AIDS. కానీ వైరస్ యొక్క సాంధ్రత తగ్గించడానికి కొన్ని డ్రగ్స్ వచ్చాయి. కాని అవి చాలా కాస్ట్‌లీ డ్రగ్స్. ఎ.జడ్.టి., డి.డి.సి., డి.డి.ఐ ఇన్‌హిబిటర్స్ వంటివి వున్నాయి. ఒక పేషంట్‌కు సి.డి. 4 కౌంట్ తగ్గించడానికి, వైరల్ లోడ్ తగ్గించడానికి ప్రోటీన్ ఇన్‌హిబిటర్స్‌ను కూడా యాడ్ చేస్తే రూ. 4.00 లక్షల వరకూ అవుతుంది. ఈనాడు 'నాకో' ద్వారా డ్రగ్స్ కొనడానికి, 9 మెడికల్ కాలేజీలలో 100 మంది పేషంట్లకు ఈ డ్రగ్స్ అందించడానికి రూ. 30.00 కోట్లు కేటాయించడం జరిగిందని తెలియజేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ రాష్ట్రంలో ఎంతమందికి ఈ ఎయిడ్స్ వ్యాధి సోకింది, ఎంతమంది చనిపోయారు, వ్యాధిగ్రస్తులైన వారి విషయంలో ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటుంది? ఈ టిబెటన్ మూలికే కాకుండా ఏమైనా మూలికలు కనుగొన్నారా ఆయుర్వేదం ద్వారా అని అడుగుతున్నాను.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, 120 కేసులు ఐడెంటిఫై చేయబడ్డాయి. హెచ్.ఐ.వి. పాజిటివ్ వైరస్ కలిగిన ఎయిడ్స్ కేసులు 120 మాత్రం డిటెక్ట్ చేయబడ్డాయి. దీనికి ట్రీట్‌మెంట్ లేదు కాబట్టి చాలా మంది పేషంట్లు చనిపోతున్నారు. ఈ వ్యాధి

ప్రివెన్షన్ కోసం, ప్రజలలో అవేర్‌నెస్ కలుగజేయడం కోసం అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ కండక్ట్ చేస్తున్నాను. ఇండియాలో ఎ.జడ్.టి. అనే మందు మాత్రం అవైలబుల్‌గా వుంది. మరొక మందు మాత్రం ఇంపోర్ట్ చేసుకోవలసి ఉంది.

డాక్టర్ అబ్దుల్ రెహమాన్, ఎస్. :- విశాఖపట్నంలో విదేశీయుల తాకిడి ఎక్కువగా వుంటుంది. అక్కడ పోర్టు వుండడం వల్ల, విదేశీయుల తాకిడి ఎక్కువగా వుండడం వల్ల ఈ వ్యాధి ఎక్కువగా కనపడుతుంది. అక్కడ ఈ వ్యాధి సోకకుండా వుండడానికి ఏమైనా ప్రివెంటివ్ మెజర్స్ తీసుకున్నారా? తీసుకున్నట్లయితే ఆ చర్యలు ఏమిటి?

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- హెచ్.ఐ.వి. పాజిటివ్ వైరస్ కేసులు విశాఖపట్నం, రాజమండ్రిలలో ఎక్కువగా వున్నమాట వాస్తవం. అక్కడ కౌన్సిలింగ్ కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తున్నాము. అక్కడ నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్స్‌కు అప్పజెప్పి ప్రచారం జరిగేలా కౌన్సిలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాము.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- నేను గౌరవ మంత్రిగారిని అడిగిందేమిటి సర్? ఎయిడ్స్ వల్ల ఎంతమంది చనిపోయారని అడిగాను. ఎంతమంది దీనికి గురయ్యారు, ఎంతమంది ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు, ఆయుర్వేదం ద్వారా ఏమైనా ఔషధం కనుగొన్నారా మీ డిపార్టుమెంటువారు అని అడిగితే దానికి జవాబు ఇవ్వలేదు మంత్రిగారు.

Dr. N. Janardhan Reddy:- This question relates to AIDS. ఈ వ్యాధి నివారణ గురించి మందులు కనుగొన్నారా అనేది ఈ ప్రశ్నలో వుంది. ఎంతమంది చనిపోయారు అనేదానికి సమాధానం నా దగ్గర లేదు. I will gather information above that and place on the Table of the House.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:- సర్, ఒకప్పుడు విదేశీయులకు మాత్రమే పరిమితమైన ఈ జబ్బు ఈనాడు భారతదేశంలో విస్తృతంగా వ్యాప్తి చెందింది. అందులో ప్రధానంగా ఆంధ్రప్రదేశ్‌లో దాదాపుగా 15 శాతం మంది ఎయిడ్స్ వ్యాధికి బలైపోతున్నారు అని మనకు నివేదికల వల్ల తెలుస్తున్నది. గ్రామీణ ప్రాంతాలలో కూడా చాలామందికి ఈ వ్యాధి సోకుతున్నది. ఈ వ్యాధి సోకినప్పుడు గ్రామీణ ప్రాంతాల వారికి తెలియకపోయినందువల్ల, వ్యాధి లక్షణాలు గురించి తెలియకపోవడంవల్ల వారు ఈ ప్రమాదకరమైన వ్యాధికి గురవుతున్నారు. ఇటువంటి ప్రమాదకరమైన పరిస్థితులలో ప్రభుత్వం ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నది?

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ప్రతి జిల్లా కేంద్రంలోనూ జిల్లా కలెక్టర్‌గారి అధ్యక్షతలో ఎయిడ్స్ కంట్రోల్‌కు ఒక కమిటీ ఏర్పాటు చేశాము. గ్రామగ్రామాలలో ప్రివెన్షన్ ఏ విధంగా తీసుకోవాలో, ఏ విధంగా గుడ్ హ్యాబిట్స్ వుండాలో అనేదానికి పూర్తి సమాచారాన్ని తీసుకుపోవడం జరిగింది. 15 శాతం ఎయిడ్స్ అంటే అది చాలా ఎగ్జాజరేటెడ్. Actually, we can prevent it. ఏ విధంగా ఎయిడ్స్‌ను ప్రివెంట్ చేయాలి

అనేదానికి పి.హెచ్.సి.ల ద్వారా కాని, పాంప్లెట్స్ ద్వారా కాని, ఇతర ప్రచారాల ద్వారా కాని ప్రతి గ్రామానికి సమాచారాన్ని అందిస్తున్నాము.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- ఈ ఎయిడ్స్ వ్యాధి సోకిన ఒక వ్యక్తి గుంటూరులో ఆసుపత్రిలో చనిపోతే కుక్కలు పీక్కుని తిన్నాయి. రెస్పాన్సిబుల్‌గా ప్రవర్తించవలసిన ఆఫీసర్స్ ఇర్రెస్పాన్సిబుల్‌గా ప్రవర్తించినందుకు గాను వారిపై ఏమి యాక్షన్ తీసుకున్నారు? ఇది పేపర్లలో వచ్చింది. ఈ ప్రాణాయామ ఇన్‌స్టిట్యూట్ కాని, నేమరోపతి హాస్పిటల్ కాని, It may be a different question, I am not deviating from it. ప్రీవియస్‌గా జీరో అవర్‌లో మెన్షన్ చేసాము. దానికి ఏమి యాక్షన్ తీసుకున్నారు? గుంటూరులో చనిపోయిన కేసు విషయంలో ప్రభుత్వం బాధ్యులైన అధికారిపై ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం చెప్పేటప్పుడు అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్ గ్రామాలలో కూడా కండక్ట్ చేస్తున్నామని అన్నారు. ఈ అవేర్‌నెస్ ప్రోగ్రామ్ అనేది చాలా ముఖ్యమైనది. దానికి ఎంత మొత్తాన్ని కేటాయించారు, ఎంత ఖర్చు చేస్తున్నారు? అవేర్‌నెస్ ప్రోగ్రామ్స్‌కు సంబంధించి గ్రామాలలో ప్రచారం ఎక్కడా చేయడం లేదు. ఎక్కడైనా హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్స్ వున్న చోట చేస్తున్నారు తప్ప ఇతర చోట్ల చేయడం లేదు. ప్రచారం అన్ని చోట్లా సక్రమంగా చేసేందుకు ఇప్పుడైనా చర్యలు చేపడతారా?

శ్రీమతి ఇ. సీతారామమ్మ (కూచినపూడి):- అధ్యక్షా, ఈ వ్యాధి చాలా దురదృష్ట కరమైన వ్యాధి. ఈ వ్యాధికి సంబంధించి ప్రైమరీ హెల్త్ సెంటర్లలో ఫస్ట్ ఎయిడ్ కోసం పరికరాలు ఏమైనా వున్నాయా? అటువంటివి లేనట్లయితే, అక్కడ ఏమైనా లోపం వున్నట్లయితే, పి.హెచ్.సి.లకు ప్రిఫరెన్స్ ఇవ్వవలసిందిగా మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

10.00 క్రి. డాక్టర్ డి. శివరాం (కందుకూరు):- అధ్యక్షా, ఈ ఎయిడ్స్ వ్యాధి ట్రీట్‌మెంట్ హైదరాబాదు పట్టణంలో ఇవ్వడం కోసం ముందుగా రోగిని ఐడెంటిఫై చేయడం జరుగుతుంది. ఒక కమిటీని పెట్టారు. అందులో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్స్ డైరెక్టర్ చీఫ్‌గా ఉన్నారు. అక్కడ ఈ రోగులకు ట్రీట్‌మెంట్ సరయిన పద్ధతిలో ఇవ్వడం లేదు. అసలు ఎవరు చేయాలి, ఏవరు చేయరాదు, ఎలా చేయాలనే వాటి గురించి క్లియర్‌గా అవగాహన లేదు. రోగులు బాధలకు గురవుతున్నారు. అల్టిమేట్‌గా ఏమి చేయాలి, ఎలా ట్రీట్‌మెంట్ ఇవ్వాలి, ఏమి ప్రొవైడ్ చేయాలనే విషయంలో కన్‌ఫ్యూజన్ ఉంది. వైద్యారోగ్య శాఖ సరయిన ట్రీట్‌మెంట్ ఇవ్వడం లేదు. దీని వల్ల ఎయిడ్స్ సోకిన రోగులు బాధపడు తున్నారు. సరయిన ట్రీట్‌మెంట్ ఇవ్వడం లేదు. వైద్యారోగ్య శాఖామాత్యులు ఈ విషయంలో జాగ్రత్తలు తీసుకుంటారా?

శ్రీ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ఎయిడ్స్ వ్యాధి అంటే అందరిలో భయం ఉంది. ఈ ఎయిడ్స్ వ్యాధి సెక్సువల్ ఇంటర్‌కోర్స్, బ్లడ్ ట్రాన్స్‌ఫ్యూషన్ వల్ల వ్యాపిస్తుంది. ఈ క్రిములు అవుట్‌స్సైడ్‌బాడీలో కొన్ని క్షణాలకు చనిపోతాయి. చాలా మందికి భయం ఉంటుంది. గుంటూరు ఆసుపత్రిలో రోగి చనిపోతే, శవాన్ని తీయాలంటే అక్కడ ఉన్న నాలుగవ తరగతి ఉద్యోగులు జాప్యం చేశారు. ఏమికాదని, ప్రికాషన్స్ తీసుకొని శవాన్ని డిస్‌పోజ్ చేయడం జరిగింది. సీతారామమ్మగారు ఫస్ట్ ఎయిడ్ గురించి మాట్లాడారు. కండోమ్స్ వాడడంవల్ల ఈ వ్యాధిని అరికట్టవచ్చును. డాక్టర్ శివరాంగారు ట్రీట్‌మెంట్ గురించి అడిగారు. ఫస్ట్ ఎయిడ్ ఉంది కాబట్టి ప్రివెంట్ చేయవచ్చు. ఒకసారి వ్యాధి వచ్చిన తరువాత ట్రీట్‌మెంట్ విషయం గురించి అడిగారు. పర్టికులర్ ట్రీట్‌మెంట్ లేనప్పుడు సపోర్టివ్ ట్రీట్‌మెంట్ ఉంది. 'యాంటీ రెట్రో వైరల్, థెరపీ' బొంబాయిలో ప్రారంభించారు ఇక్కడ కూడా కావాలంటే, ఆ విధంగా దాదాపు 5 మెడికల్ కాలేజీలలో వైద్య సదుపాయాలు అందించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది.

## ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు ప్రపంచబ్యాంకు సహాయం

185-

*4960-సర్వశ్రీ బి. పాలీకుంటప్ప (రాయదుర్గం), కె. రామకృష్ణ (అనంతపూర్), బి.సి. గోవిందప్ప (కళ్యాణదుర్గం):- పంచాయతీరాజ్ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలలో రక్షిత మంచినీటిని సమకూర్చుటకు రూ. 1500 కోట్ల సహాయాన్ని అందించటానికి ప్రపంచబ్యాంకు అంగీకరించినదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలెవ్వి;

(ఇ) కోస్తా జిల్లాలలోని ఉప్పునీటి ప్రాంతాలలో త్రాగునీటిని సమకూర్చుటకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందా?

పంచాయతీరాజ్ శాఖమంత్రి (డాక్టర్ కోడెల శివప్రసాదరావు):- (అ, ఆ) 196 సమగ్ర రక్షితనీటి సరఫరా, 741 రక్షిత నీటి సరఫరా పథకాల ద్వారా 12 జిల్లాలలోని 4887 నివాసప్రాంతాలకు ప్రయోజనం కల్పించే నిమిత్తం "ఏకీకృత గ్రామీణ నీటి సరఫరా, పర్యావరణ పారిశుధ్యం" ప్రాజెక్టును రూపొందించడమయింది. దీని అంచనా వ్యయం రూ. 2500.00 కోట్లు. దీనిని ప్రపంచ బ్యాంకు సహాయం నిమిత్తం 12-2-97 తేదీన కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగింది. ఈ ప్రాజెక్టును ప్రపంచ బ్యాంకు ఇంకా మంజూరు చేయవలసి వుంది. ఈ ప్రాజెక్టు క్రింద ప్రతిపాదించిన జిల్లాలు ఏవంటే:-

1. కృష్ణా, 2. గుంటూరు, 3. ప్రకాశం, 4. నల్గొండ, 5. నెల్లూరు, 6. మహబూబ్‌నగర్, 7. రంగారెడ్డి, 8. మెదక్, 9. ఖమ్మం, 10. వరంగల్లు, 11. కడప, 12. చిత్తూరు.

(ఇ) అవునండీ.

శ్రీ కె. రామకృష్ణ (అనంతపూర్):– ఇది చాలా ముఖ్యమయినది. 196 సమగ్ర రక్షిత నీటి సరఫరా పథకాలు, 740 రక్షిత నీటి సరఫరా పథకాలు అని అన్నారు. ముఖ్యంగా 12 జిల్లాలకు కవర్ అయ్యే ప్రాజెక్ట్ ఇది. రూ. 2,500 కోట్లకుగాను 1997 ఫిబ్రవరి నెలలో అంచనాలు పంపించారు. ఇంతవరకు వరల్డ్ బ్యాంక్ మంజూరు చేయలేదు అని మంత్రిగారు చెప్పారు. వరల్డ్ బ్యాంక్ మంజూరు చేయకపోతే కేంద్ర ప్రభుత్వం నుండయినా, లేదా ఇతరత్రా రుణాలు సేకరించి దీనిని వెంటనే అమలుచేస్తారా? టైంబౌండ్ ప్రోగ్రాం ఉన్నదా? ఇందులో కర్నూలు జిల్లాను చేర్చలేదు. కర్నూలు జిల్లాను చేర్చే ప్రతిపాదన ఉన్నదా? మూడవ ప్రశ్నకు సమాధానంగా అవును అని అన్నారు, కాని వివరాలు చెప్పలేదు. చర్యలు తీసుకుంటారా అని ప్రశ్నిస్తే, అవును అన్నారు కాని ఏమి చర్యలో చెప్పలేదు, అవి చెప్పాలి.

(అంతరాయం)

ఇది ముఖ్యమయినది.

మిస్టర్ స్పీకర్:– ఇది ముఖ్యమయినది. ఐ విల్ గెట్ ఇట్ పోస్ట్‌పోన్డ్ ....

శ్రీ కె. రామకృష్ణ:– జవాబు చెప్పిన తరువాత .....

మిస్టర్ స్పీకర్:– జవాబు చెప్పిన తరువాత ఎందుకు?

శ్రీ కె. రామకృష్ణ:– అయితే పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:– లెట్ ఇట్ బి పోస్ట్‌పోన్డ్. క్వశ్చన్ నెం. 4293 పోస్ట్‌పోన్డ్.

## కుటీరజ్యోతి కార్యక్రమం

186–

*4293–శ్రీ కె. సుబ్బరాజు (విజయవాడ–వెస్ట్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కుటీరజ్యోతి కార్యక్రమం క్రింద రాష్ట్రంలోని పేద కుటుంబాల వారి గృహాలకు విద్యుచ్ఛక్తి కనెక్షన్లను ఇచ్చేందుకు గతంలో కేంద్ర ప్రభుత్వం విద్యుచ్ఛక్తి మండలికి గ్రాంట్లను మంజూరు చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఆ కార్యక్రమాన్ని పునరుద్ధరించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందా?

ముఖ్యమంత్రి తరపున భారీనీటి పారుదల శాఖామంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు) (అ) అవునండీ.

(ఆ) కేంద్ర ప్రభుత్వ కుటీర జ్యోతి కార్యక్రమం క్రింద రెండు సంవత్సరాలలో అంటే 1990-91, 1991-92 సంవత్సరాలలో మినహా, రాష్ట్రంలో 1988-89 నుండి అమలులో ఉంది. ఆ కార్యక్రమాన్ని పైన తెలిపిన రెండు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసింది. ఈ కార్యక్రమాన్ని 1992-93 నుండి తిరిగి ప్రారంభించడమయింది.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, ఈ ప్రశ్నకు సంబంధించి గౌరవ మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో తేడా ఉంది. నేను ప్రభుత్వం నుండి ఏ రకమయిన పద్ధతిలో వస్తుందని అన్నాను. రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్సు మంజూరు చేసిన విషయం నిజమేనా అంటే అవును అన్నారు. ఇది సరయినది కాదు. దీనికి సంబంధించినంతవరకూ, 1988- 89 లో కుటీర జ్యోతి కార్యక్రమం క్రింద ఎన్ని కనెక్షన్స్‌కి ఎంత విడుదల అయ్యింది? క్రితం సంవత్సరంకి సంబంధించి ఈ పథకం క్రింద మన రాష్ట్రానికి ఎన్ని కనెక్షన్స్‌కి ఎంత డబ్బు వస్తుంది? పేదవర్గాలకు, బలహీన వర్గాలకు, ఎస్.సి.లకు సంబంధించి కనెక్షన్స్ ఈ కుటీర జ్యోతి క్రింద ఇచ్చిన కనెక్షన్స్‌కి డైవర్ట్ చేసుకొని చేసిన విషయం వాస్తవమా? గతంలో ఎ.పి.ఎస్.ఇ.బి. ఎస్.సి., ఎస్.టి.లకు ఉచితంగా హౌజింగ్ కనెక్షన్స్ ఇచ్చారు. అది రద్దు చేశారు. అవి పునరుద్ధరించడానికి అవకాశం ఉన్నదా?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:- ఈ కార్యక్రమం మొదలు పెట్టిన తరువాత (1988-89) న రూ. 51.00 లక్షలు రిలీజు చేశారు. 25,560 కనెక్షన్స్ ఇవ్వడం జరిగింది. ఈ విధంగా 10 సంవత్సరాలు ఇచ్చిన వివరాల సంఖ్యలతోసహా గౌరవసభ్యులకు పంపించడం జరుగుతుంది.

## నూతన భూసేకరణ విధానాన్ని ప్రవేశపెట్టుట

187-

*7229-సర్వశ్రీ పాటూరు రామయ్య (నిడుమోలు), ఎన్. రాఘవరెడ్డి, జక్కా వెంకయ్య (అల్లూరు), ఎం.ఎ. గఫూర్ (కర్నూలు), సిహెచ్. రాజిరెడ్డి (జనగాం), ఎస్. వెంకట వీరయ్య (పాలేరు), టి. చెంచయ్య (సంతనూతలపాడు), శ్రీమతి వి. భారతి, శ్రీ జె. రంగా రెడ్డి:- రెవిన్యూ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) భూసేకరణలో కుంభకోణపు లావాదేవీలను అరికట్టుటకు నూతన భూసేకరణ విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచించుచున్నదా; అయినచో; అందుకు సంబంధించిన వివరాలేవి;

(ఆ) ఈ విధానాలకు చట్టపరమైన మద్దతును కల్పిస్తారా;

(ఇ) లేనిచో, అందుకుగల కారణములెవ్వి?

రెవిన్యూ శాఖమంత్రి (శ్రీ టి. దేవేందర్‌గౌడ్):– (అ, ఆ, ఇ) భూసేకరణ చట్టాన్ని సవరించేందుకు, భూసేకరణ కేసులకు సంబంధించిన కార్య విధానాన్ని క్రమబద్ధీకరించే చర్యల విషయంలో ప్రభుత్వం కొన్ని ప్రతిపాదనలను పరిశీలిస్తున్నది.

10.10 ఉ. శ్రీ పి. రామయ్య:– అధ్యక్షా, ఇది చాలా ప్రాధాన్యత కల విషయం. రాష్ట్రంలో ఈ భూసంస్కరణల విషయంలో ఏలేరు, కందలేరు స్కాంలను చూశాము. వీటన్నిటికీ కారణాలు ఏమంటే చట్టంలో ఉన్న లొసుగులు, అవకతవకలు అని తెలియజేస్తున్నాను. చట్టాన్ని సవరణ చేయమని చాలా కాలంగా చెపుతున్నాము. ప్రభుత్వం ఆ ప్రతిపాదనలు ఆలోచనలో ఉన్నాయని కాలయాపన చేస్తున్నారు. మిగులు భూమికి సంబంధించి ఎక్కువగా వివాదాలు వస్తున్నాయి. కోర్టులకు వెళుతున్నారు. భూమికి రేటు నిర్ణయించినప్పుడ రిజిస్ట్రేషన్ ఆఫీసులో నమోదైన రెండు, మూడు సంవత్సరాల రేటుని యావరేజ్‌గా తీసుకొని నిర్ణయిస్తున్నారు. రిజిస్ట్రేషన్‌లో తక్కువ ధర చూపిస్తున్నారు. యాక్చువల్‌గా ఉన్న రేటు ఎక్కువగా ఉంటుంది. అందువల్ల భూయజమాని ఇవ్వడానికి సిద్ధంగా ఉండరు. ఇచ్చినా కోర్టుకి వెళ్ళి రేటు ఎక్కువ చేసుకోడానికి అవకాశం ఉంది. ఆ విధంగా డిఫరెన్స్ ఉంది.

మిస్టర్ స్పీకర్:– క్వశ్చన్ అడగండి.

శ్రీ పి. రామయ్య:– ఇళ్ళ స్థలాలలో ఇంకోదానికో భూసేకరణ ప్రారంభించిన తరువాత భూమి తీసి పేదలకు ఇచ్చే వరకు ఏదో ఒక దశలో భూ యజమానులు కోర్టుకి వెళ్ళి స్టే తెచ్చుకోడానికి అవకాశం ఉంది. ఇలా స్టే తెచ్చుకొన్న దశలో దశాబ్దాలైనా పరిష్కారం కాని పరిస్థితి ఉంది. ఆ విధంగా వారు కోర్టుకి వెళ్ళకుండా ఉండేట్లు ఏమైనా చర్యలు తీసుకొంటారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:– అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యత కల విషయం. ప్రభుత్వం దీని ప్రాధాన్యతను గుర్తించింది. చట్టంలో అనేక లొసుగులు ఉన్నాయి. దీనివల్ల వేలాది, కోట్లాది రూపాయల ప్రభుత్వ ధనం దుర్వినియోగం ఔతోంది. ఆ విధంగా కాంపెన్సేషన్ పే చేయడం జరుగుతోంది. ఈ కేసుల విషయం చూస్తే 1914 కేసులు సబ్ కోర్టుకి వెళితే అందు 28 కేసులు మాత్రమే ప్రభుత్వానికి ఫేవర్‌గా వచ్చాయి. మిగతావి పార్టీలకు ఫేవర్‌గా వచ్చాయి. హైకోర్టులో 839 కేసులు అప్పీల్‌లో ఉంటే అందు కేవలం 39 కేసులు మాత్రమే ప్రభుత్వ ఫేవర్‌లో వచ్చాయి. ఒక్కో సందర్భంలో 1200, 1500 ల ట్రైమ్స్ అదనంగా పే చేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ అనేక కేసులలో ఈ విధంగా ప్రజా ధనాన్ని ఇవ్వాల్సిన పరిస్థితుల ఏర్పడ్డాయి. అందువల్ల చట్టాన్ని సవరించాలని ఆలోచిస్తున్నాము. రెండు మూడు రోజులలో ఇదే సమావేశాలలో డ్రాఫ్ట్ పాలసీని గౌరవ సభ్యులకు ఇవ్వాలని అనుకొంటున్నాము. డ్రాఫ్ట్ పాలసీ మీరు చూసిన తరువాత, చర్చించిన తరువాత దీనికి సంబంధించిన ఏ ఏ అమెండ్‌మెంట్స్ తీసుకురావాలో అవి ప్రభుత్వం ఆలోచిస్తుంది. డ్రాఫ్ట్ పాలసీ గౌరవ సభ్యులకు ఇవ్వడం జరుగుతుంది. దానిని మనం పాస్ చేసుకొంటే అమెండ్‌మెంట్స్ తీసుకురావడానికి అవకాశం ఉంటుంది.

లాభకరంగాలేని ప్రైవేట్ కళాశాలలు

188-

*6336-సర్వశ్రీ పి. చంద్రశేఖర్, జి. విజయరామారావు, శేతంశెట్టి వెంకటేశ్వర రావు, శ్రీమతి వై. సీతాదేవి, శ్రీమతి కె. ప్రతిభాభారతి, శ్రీ ఎ. సుదర్శన్:- ముఖ్య మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) నిర్దేశిత ఉపాధ్యాయ - విద్యార్థి నిష్పత్తిని పరిపూర్తి గావించని లాభకరంగా లేని 18 ప్రయివేటు ఎయిడెడ్ ప్రైవేట్ కళాశాలల మూసివేతకు చర్య తీసుకోవడంలో జరుగు తున్న జాప్యం వల్ల 1991-92 నుండి 1995-96 వరకు గల కాలంలో గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ రూపంలో రూ. 5.88 కోట్ల తప్పనిసరి వ్యయం జరిగినదా;

(ఆ) అయినచో, అందుకు గల కారణములెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీ కె. శ్రీహరి):- (అ) అవునండి.

(ఆ) ప్రతిపాదనలను పరిశీలించిన తరువాత, మొదటి దశలో 29-12-97 తేదీ గల విద్యాశాఖ ఎం.ఎస్.నెం.438 జి.వో.లో 6 ఓరియంటల్ కళాశాలలను మూసివేయడం/ విలీనం చేయడానికి ఉత్తరువులు జారీచేయడం జరిగింది. పరిపాలనపరమయిన కారణాల వల్ల జాప్యం జరిగింది.

Dr. G. Vijaya Rama Rao:- Speaker Sir, this is a question with regard to the mal-functioning of the private colleges. Nearly 49 colleges are not functioning as per the norms of the Government. It was noticed in the year 1988. From 1988 onwards the Government is not able to take a decision whether to go in for closure of the colleges or to run them. Ultimately in 1995-96, sixteen colleges were found to be totally not having infrastructure, that student-teacher ratio was not being maintained and that the laboratory and library facilities were not available in these colleges. Sir, in the year 1995-96 there were nil students in Tanuku and Ongole Degree Colleges. There was no admission in these colleges. In the year 1995-96 the Government decided to close some of the colleges. Inspite of this, the Government paid Rs. 5.88 crores in the shape of grant-in-aid. In respect of the Government colleges where the students are there and where the students and the administrative authorities are a

asking for infrastructure facilities, the Government is not able to pay anything, whereas for the colleges where there are no students at all, it is able to pay. I want to know whether the Government would divert the said amount to the Government colleges for th infrastructure facilities and whether it would close down the private colleges.

శ్రీ కె. శ్రీహరి:– అధ్యక్షా, ఓరియంటల్ కాలేజీలలో ప్రధానంగా ల్యాంగ్వేజ్‌కి ప్రాధాన్యం ఇస్తారు· మన సంస్కృతి, భాషని ప్రచారం చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. రాష్ట్రంలో 30 ఓరియంటల్ కాలేజీలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఇస్తున్నాం· నాలుగు గవర్నమెంట్ సెక్టర్‌లో ఉన్నాయి. ఈ 30 ఎయిడెడ్ కాలేజీల్లో 17 అన్ ఎకనామికల్‌గా ఉన్నాయి. వీటిలో నాలుగు కళాశాలలను మూసివేయడానికి ఉత్తర్వులు ఇచ్చారు· రెండు కళాశాలలను మెర్జ్ చేసి ఒక కళాశాలగా నడపమని ఆర్డర్స్ ఇవ్వడం జరిగింది. ఇంకా 11 కళాశాలల గురించి వివిధ వర్గాల వారి నుండి వచ్చిన విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని మన సంస్కృతి, భాషని ప్రచారంలోకి తీసుకురావాలని తుది నిర్ణయం తీసుకోలేదు. ఏదేమైనా రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు భారం పడకుండా త్వరలో నిర్ణయాలు తీసుకోవడం జరుగు తుందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను·

## తోటపల్లి రెగ్యులేటర్‌ను రిజర్వాయర్‌గా మార్చుట

189–

*6854–శ్రీ గద్దె బాబూరావు (చీపురుపల్లి):– పెద్దతరహా, మధ్యతరహా నీటి పారుదల శాఖమంత్రి యచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) విజయనగరంజిల్లాలో 1908లో నిర్మించిన తోటపల్లి రెగ్యులేటర్‌ను రిజర్వాయర్ కమ్ బ్యారేజ్‌గా మార్చాలను ప్రతిపాదన ఏదైనా కలదా;

(ఆ) 15–12–1978 తేదీన ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 1982–83 సంవత్సరంలో దాని కోసం సమగ్రమైన అంచనా లను తయారుచేసిన విషయం వాస్తవమేనా;

(ఇ) విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలలో ప్రస్తుతపు 64 వేల ఎకరాల ఆయకట్టు భూమితోపాటుగా అదనంగా మరో 1·20 లక్షల ఎకరాలకు సాగునీరు, దానితోపాటుగా త్రాగునీరు సరఫరా అగు విషయము వాస్తవమేనా;

(ఈ) అయినచో, దానిని ఎప్పటికి పూర్తి చేస్తారు?

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– (అ) అవునండీ· ప్రస్తుతమున్న తోటపల్లి రెగ్యులేటరుకు 200 మీటర్ల ఎగువన నాగావళినదిపై ఒక బ్యారేజీని నిర్మించాలని ప్రతిపాదించడం జరిగింది·

రూ.134.70 కోట్లకు (ఎస్.ఎస్.ఆర్. 1989–90) ఒక లైను వేసే అంచనాను తయారు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ముఖ్యమంత్రుల మధ్య 15–12–78 తేదీన జరిగిన అంతర్రాష్ట్ర ఒప్పందం ప్రకారం, 16 టి.ఎం.సి.ల నాగావళి నీటిని ఆంధ్ర ప్రదేశ్ వినియోగించుకోవడం కోసం సమగ్ర నివేదిక పథకాన్ని మరుకుగా పరిశీలించడం జరుగుతున్నది.

(ఇ) అవునండీ. తోటపల్లి రెగ్యులేటరు క్రింద ప్రస్తుతమున్న 64,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడానికి, ఐ.డి.(ఖరీఫ్) 1.20 లక్షల ఎకరాలకు మాత్రమే సాగునీటిని అందించడానికి,, తోటపల్లి బ్యారేజ్ పథకాన్ని ప్రతిపాదించడం జరిగింది.

(ఈ) 1998, డిసెంబరు చివరినాటికి ప్రాజెక్టు నివేదికను ఖరారు చేయవలసి వుంది. అటు తర్వాత ఆ నివేదికను భారత ప్రభుత్వ జలవిషయాల సంఘం అనుమతి కోసం పంపడ మవుతుంది. సరైన అనుమతిని పొందిన తరువాత మాత్రమే ప్రాజెక్టు పనిని చేపట్టడం జరుగుతుంది.

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్షా, ఇది శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించిన ప్రశ్న. ఇది ఒక వరం కాబట్టి మాకు ఒక నిమిషం మాట్లాడడానికి సమయం ఇవ్వండి. ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు. మంత్రిగారు అడిగిన ప్రశ్నలన్నింటికీ ఔనండి అని సమాధానం చెప్పారు. విజయనగరం తోటపల్లి రెగ్యులేటర్ 1978 లో నాగావళి రివర్‌పై 500 మీటర్స్ మాత్రమే నిర్మించడం జరిగింది. అప్పుడు 64 వేల ఎకరాలకు నీరు ఇస్తున్నామని చెప్పారు. క్రొత్తగా ఈ రిజర్వాయర్ కం బ్యారేజ్ వల్ల అదనంగా ఎన్ని ఎకరాలు సాగులోకి వస్తోందని అడిగితే లక్షా 20 వేల ఎకరాలని సమాధానం చెప్పారు. దీంట్లో విజయనగరం జిల్లాకి ఎంత వస్తుంది? శ్రీకాకుళం జిల్లాకి ఎంత వస్తోంది? మెట్ట ప్రాంతాలకు నీరు రావాలంటే మరొకటి లేదు. దీనికి గాను 134 కోట్ల రూపాయలు కూడా ఖర్చౌతోందని చెప్పారు. ఒక కోటి రూపాయలకు వెయ్యి ఎకరాలు సాగౌతోంది. ఇంత మంచి ప్రాజెక్టు ఇంకెక్కడా లేదని మనవిచేస్తున్నాను. దీంట్లో ఎన్ని గ్రామాలు ముంపుకి గురౌతున్నాయి? ఎన్ని ఎకరాల భూమి ముంపుకి గురౌతోంది? దీంట్లో సాగు భూమి ఎంత? బంజరు భూమి ఎంత?

(బెల్)

అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. రెండు వెనుకబడిన జిల్లాలకు సంబంధించింది. మీరు ఇప్పుడు సమయం ఇవ్వనంటే దయచేసి ఈ ప్రశ్నను రేపటికి పోస్ట్‌పోన్ చేయండి.

మిస్టర్ స్పీకర్:– మీరు ప్రశ్న వేయండి.

శ్రీ గద్దె బాబూరావు:– అధ్యక్షా, దీని వల్ల జంఝావతి ప్రాజెక్టుకి గుమ్మడి గడ్డకి కాని, గుడిగడ్డ రిజర్వాయర్‌కి ఏమైనా నష్టం ఉందా? లేదు? దీని రైట్ సైడ్

ప్రధాన కాలువ 162 కి.మీ. అని ఎస్టిమేట్‌లో చూపించారు. ఇది చంపావతిలో కలుస్తుందని చూపించారు.

10.20 ఉ. ఇది చాలా ముఖ్యమైనదండీ, దీనిమీద ఇన్వెస్టిగేషన్ వచ్చేనాటికి డిసెంబరు 1998 అంటున్నారు. ఈ విషయంలో యింకా యిప్పుడు సర్వేలు అవి జరగడం ఏమిటి? అవన్నీ ఎప్పుడో అయిపోయాయి దానికి సంబంధించిన సర్వే రిపోర్టు, మ్యాప్ అన్నీ వున్నాయి. ఈ రిజర్వాయరు వల్ల విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు సాగునీటి పారుదలే కాకుండా, మంచినీరు కూడా అందుతుంది. మరి వారు ఏదో చెపుతున్నారు.

(అంతరాయం)

శ్రీ తుమ్మల నాగేశ్వరరావు:– ఆయకట్టు పాత కొత్త అంతా మనం చూసినట్లయితే పాతది 64 వేల ఎకరాలు, కొత్తది లక్ష 20 వేల ఎకరాలు వుంది. ఇది విజయనగరం జిల్లాకు మాత్రమే వస్తుంది. ముంపుకు 5 వేల 37 ఎకరాలు గురి అవుతాయి. 8 గ్రామాలు ముంపుకు గురి అవుతాయి. దీని ద్వారా గరుగుపల్లి, పార్వతీపురం, బొబ్బిలి, మెరకముడుదాం, చీపురుపల్లి, గుర్ల, పూసపాటిరేగ, గరివిడి ప్రాంతాలు లబ్ధిపొందుతాయి. ఇది చాలా మంచి ప్రాజెక్టు దీనిని తప్పకుండా ఈ సంవత్సరమే కేంద్ర జల సంఘానికి పంపించి సత్వరం చేయడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను.

Mr. Speaker:- Anyhow, I will postpone the Question to a future date.

Question No. 190 (4721) is postponed at the request of the Member.

Now, we will take up postponed questions. Question No. 4187.

1996 లో ఎ.సి.బి. దాడులు

66–

*4187–సర్వశ్రీ ఎం. కోదండరెడ్డి (ముషీరాబాద్), జె.సి. దివాకర రెడ్డి (తాడిపత్రి), డి. నాగేందర్ (ముషీరాబాద్), కన్నా లక్ష్మీనారాయణ (పెదకూరపాడు), కె.ఆర్. సురేష్‌రెడ్డి (ఆసిఫ్‌నగర్):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎ.సి.బి. డైరెక్టర్ జనరల్ 1996 నవంబర్ 6వ తేదీన చేసిన ప్రకటన ప్రకారం 1996 సంవత్సరంలో 37 కేసులలో 7.85 కోట్ల రూపాయల విలువగల అక్రమ ఆస్తులను ఎ.సి.బి. వెలికి తీసిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ కేసులతో ప్రమేయమున్న వ్యక్తులు, ఆదాయానికి మించి వారు కలిగి వున్న ఆస్తుల వివరాలను సభా సమక్షములో వుంచెదరా?

ముఖ్యమంత్రిగారి తరఫున ఆర్థిక శాఖ మంత్రి (శ్రీ అశోక్ గజపతిరాజు):- (అ) అవునండి.

(ఆ) ఒక నివేదికను సభా సమక్షంలో వుంచడమయింది.

| వరుస సంఖ్య | 1996 సంవత్సరంలో (1-1-95 నుండి 31-10-96) ఆదాయానికి మించి అత్యంత ఎక్కువ ఆస్తులను కలిగి ఉన్నట్లుగా అవినీతి నిరోధకశాఖ, రిజిస్టరు చేసిన కేసులలోని అధికారుల వివరాలు. |
|---|---|
| (1) | (2) |
| 1. | అడిషనల్-డివిజనల్ ఇంజనీరు, ఎ.పి.ఎస్.ఇ.బి. కాకినాడ. |
| 2. | అసిస్టెంటు ఇంజనీరు, ఎ.పి.ఎస్.ఇ.బి. బుక్కరాయ సముద్రం, అనంతపురం జిల్లా. |
| 3. | వాణిజ్య పన్నుల శాఖ డెప్యూటీ కమిషనరు, విశాఖపట్నం. |
| 4. | వాణిజ్య పన్నుల అధికారి, ఆటోనగర్, విజయవాడ. |
| 5. | వాణిజ్య పన్నుల అధికారి, ఆర్.పి.రోడ్ సర్కిలు, సికింద్రాబాదు. |
| 6. | వాణిజ్య పన్నుల అధికారి, డివిజను-1, విజయవాడ. |
| 7. | సీనియర్ అసిస్టెంటు, వాణిజ్య పన్నుల అధికారి కార్యాలయం, సూర్యారావు పేట, విజయవాడ. |
| 8. | ప్రభుత్వ చీఫ్ ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు. |
| 9. | డివిజనల్ అటవీ అధికారి, సామాజిక అడవుల పెంపకం, సంగారెడ్డి. |
| 10. | ఫారెస్టు రేంజి అధికారి, డెసర్టు డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, అనంతపురం. |
| 11. | సబ్ డివిజనల్ అటవీ అధికారి, సత్తుపల్లి, ఖమ్మం జిల్లా. |
| 12. | సహాయ ప్రణాళికాధికారి, హుడా, హైదరాబాదు. |
| 13. | అసిస్టెంటు ఎక్సైజు ప్రొహిబిషన్ సూపరింటెండెంటు, నల్గొండ. |

| (1) | (2) |
|---|---|
| 14. | అసిస్టెంటు ఎక్సైజు సూపరింటెండెంటు, ఏలూరు. |
| 15. | డైరెక్టరు, లోకల్ ఫండ్ ఆడిటు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాదు. |
| 16. | మున్సిపలు కమీషనరు, విజయవాడ. |
| 17. | అసిస్టెంటు ఇంజనీరు, మునిసిపలు కార్పొరేషను, విశాఖపట్నం. |
| 18. | అసిస్టెంటు ఇంజనీరు, మునిసిపలు కార్పొరేషను, వరంగల్లు. |
| 19. | డార్క్ రూం అసిస్టెంటు, కింగ్‌జార్జ్ ఆసుపత్రి (ప్రభుత్వ), విశాఖపట్నం. |
| 20. | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్, కావలి, నెల్లూరు జిల్లా. |
| 21. | ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్ శాఖ, గూడూరు, నెల్లూరు జిల్లా. |
| 22. | డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్ శాఖ, కర్నూలు. |
| 23. | డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, పంచాయతీరాజ్, కాకినాడ. |
| 24. | కమాండెంటు, బి-111 బెటాలియన్, కొండాపూరు, రంగారెడ్డిజిల్లా. |
| 25. | పోలీసు అసిస్టెంటు కమీషనర్, టాస్క్‌ఫోర్స్, హైదరాబాదు. |
| 26. | పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు, పెద్దాపురం, తూర్పుగోదావరి జిల్లా. |
| 27. | పోలీసు ఇన్‌స్పెక్టరు, పోలీసు కమీషనరు కార్యాలయం, విశాఖపట్నం. |
| 28. | పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు, కాకినాడ. |
| 29. | చీఫ్ ఇంజనీరు, కాకినాడ పోర్టు. |
| 30. | అడిషనల్ డైరెక్టరు, ప్రభుత్వ ముద్రణాలయం, హైదరాబాదు. |
| 31. | మండల డిప్యూటీ సర్వేయరు, రెవిన్యూశాఖ, కల్లూరుమండలం, కర్నూలు జిల్లా |

32. మోటారు వాహనాల ఇన్స్పెక్టరు, ఆర్.టి.ఎ. కార్యాలయం, హైదరాబాదు (తూర్పు), మలక్‌పేట, హైదరాబాదు.

33. మోటారు వాహనాల ఇన్స్పెక్టరు, కరీంనగర్.
34. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, జిల్లా షెడ్యూల్డు కులాల సహకార సంఘం లిమిటెడు, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.

35. అసిస్టెంటు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీ కృష్ణ దేవరాయ సహకార నూనె గింజల పెంపకందార్ల యూనియన్ లిమిటెడు, హిందూపురం, అనంతపురం జిల్లా.

36. డివిజనల్ ఇంజనీరు, టి.టి.డి. తిరుపతి, విజయవాడలో పనిచేస్తున్నారు.

37. ఫుడ్ ఇన్స్పెక్టరు, విజయనగరం.

---

పైన పేర్కొన్నట్లుగా 1-1-1996 నుండి 31-10-1996 వరకు రిజిస్టరు చేసిన 37 కేసులలో నుండి రెండు కేసులకు సంబంధించి, అంటే (1) విజయవాడ, సూర్యరావు పేటలోని వాణిజ్య పన్నుల అధికారి కార్యలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంటు పైన (జాబితాలో 7వ వరుస సంఖ్య), (2) కాకినాడ పోర్టు చీఫ్ ఇంజనీరుపైన (జాబితాలో 29వ వరుస సంఖ్య) దర్యాప్తు పూర్తయింది. విజయవాడ, సూర్యరావుపేటలోని వాణిజ్య పన్నుల అధికారి కార్యాలయంలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంటుకు సంబంధించి, ప్రాసిక్యూషనును సిఫార్సుచేసి, అపరాధి అయిన సదరు అధికారిపై ప్రత్యేక కోర్టులో చార్జిషీటు దాఖలువేయడమయింది. అది విచారణలో వున్నది. కాకినాడ పోర్టు ఛీఫ్ ఇంజనీరుకు సంబంధించి చర్యను విరమించవలసిందిగా బ్యూరోకు చేసిన సిఫార్సు పరిశీలనలో వున్నది. మిగిలిన 55 కేసులు దర్యాప్తులో ఉన్నాయి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, there is a little correction to be made in that. In the annexure at point 16, it was mentioned as Municipal Commissioner, Vijayawada. It is incorrect. Instead of Municipal Commissioner, Vijayawada, it should be Muricipal Commissioner, Jaggaiyyapeta.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- అధ్యక్షా, ఇక్కడ ఈ స్టేట్‌మెంట్‌లో ఆఫీసర్ల డిజిగ్నేషన్స్ వున్నాయి తప్ప, పేర్లు లేవు. అలాగే మిస్‌ప్రాప్రియేషన్ ఎంత వుందో ఎక్కడా తెలుప లేదు. మరి ఈ విధంగా యిచ్చిన దానిపై మేము ఏమి చెప్పేందుకు గానీ, మాట్లాడేందుకు గాని అవకాశం లేదు. అంతేకాకుండా ఎక్కడా కూడా పేర్లు చెప్పబడలేదు. అదీగాక ముఖ్యమైన ఆఫీసర్లను వదలివేసి లోయర్ కేటగిరికి చెందిన వారి పేర్లు మాత్రమే బయటికి వస్తున్నాయి దీనిని బట్టి మాకు అనుమానం వస్తుంది. ఇంకా ఎక్కువ పేర్లు వుండవచ్చుననే, ఇంకా

ఎక్కువ మిసప్రాప్రియేషన్ జరిగి వుండవచ్చునే అనిపిస్తున్నది. మరి తమరు దానిని క్లారిఫై చేయాలి. ఏ గవర్నమెంటు అయినా, అక్కడ ఎవరు వున్నా ఆఫీసర్లను రక్షించాలనే చూస్తారు. అది సహజం. అక్కడ ఎవరున్నా అదే పని చేస్తారు. ఆఫీసర్లు యిచ్చే లిస్టుమీద ఆధారపడక తప్పదు. ఇక్కడ కూడా వారు యిచ్చిన లిస్టు చెప్పారు తప్ప స్వతహాగా వాళ్ళ ఏజెన్సీ ద్వారా ఎంక్వయిరీ చేయించలేదు. కనుక మీరు ఈ విషయాలను క్లియర్‌గా యివ్వాలని కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, he has mentioned that no names have been given. The ACB procedure is like that. First of all, we have to remember that this question is the result of a statement made on 6th November, 1996. So, on that statement they have put forward the questions. Regarding names, the ACB procedure is such, that till the Court gives its judgment, they will not reveal the names. It is wrong to give names because it indirectly amounts defamation. So, names are withheld because of that procedure. The above procedure was being adopted to protect the persons identity till he is proved corrupt. Once he is proved corrupt by the court his name would also be made public. Till then ACB will not reveal the names. According to that Statement, the said others have been left out. I do not think anybody else has been left out, because it is a question which has arisen out of the statement.

శ్రీ కె. సుబ్బరాజు:- గౌరవ మంత్రివర్యులు యిచ్చిన సమాధానంలో ఆఫీసర్ల పేరు, పొరపాటున వచ్చింది అంటున్నారు. అధ్యక్షా, ఈ ప్రశ్న యిప్పటికే నాలుగుసార్లు వాయిదా పడింది. ఇప్పుడు కూడా అందులో పొరపాటు వచ్చింది అంటున్నారు. బాధ్యతాయుతంగా సమాధానాన్ని యివ్వవలసిన పరిస్థితుల్లో జాగ్రత్త లేకుండా ఈ విధంగా చేయడం మంచి పద్ధతి కాదు. ఇదిలా ఉండగా ఒక ప్రజాప్రతినిధి మీద ఒక ఆఫీసరు ఎవరో ఒక పత్రికలో వేశారని చెప్పి, అది అంతా ఎం.ఎల్.ఏ. సుబ్బరాజు వేశారనడం మంచి పద్ధతి కాదు. దానిమీద ఒక ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి, ఒక ప్రజాప్రతినిధిమీద బాధ్యతా రహితంగా నిందలు వేయడం పద్ధతి కాదు. దీనిని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూడాలని, మళ్ళీ యిలాంటివి రాకూడదనే తమ ద్వారా కోరుతున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, this is an official statement. There is no people's representative involved in it. That is one angle. The second angle, which Subba Raju garu

says is that somebody had held a press conference and talked about what he said in this House. If that is the thing, it is clear case of breach of privilege of this House. You may kindly take up the matter suo-motu and.....

Mr. Speaker:- Basing on the report placed on the Floor of the House, it seems somebody...

Sri P. Ashok Gajapathi Raju:- Sir, nobody can question the report placed on the Table of the House. As you know Sir, a Member can participate in the proceedings of this House, in any fashion, he likes.

Mr. Speaker:- That is not the case. Here, the point is, basing on the report tabled in this House, Sri Subba Raju has made a statement against the Officer and the Officer has also given a statement against Sri Subba Raju.

Sri P. Ashok Gajapathi Raju:- If that is the case, it is left to be sorted out in between Sri Subba Raju and the concerned officer and the House is not involved in it.

Sri Gade Venkat Reddy:- Sir, first of all, I will read out Question B, which says" details of persons involved together with assets passed over and above their sources of income, be placed on the Table of the House". Sir, that is the question put by us. The Government is not able to answer the question in a satisfactory manner. That is one aspect. The other aspect is, not only one point but on so many important points the Government is not able to answer properly. Sir, there is no information submitted pertaining to the question as to how many have been suspended after the ACB report. Out of the 37 cases registered from 1.1.1996 to 31.10.96, only in one case enquiry has been completed, and two cases are in progress. This is the incomplete answer furnished by the Government. Is this the way to answer the House? This is the attitude of the Government with regard to the ACB cases. There are no points such as the proposed

action by the Government, etc. So, the question given by the Hon'ble Minister is incomplete and insufficient. Let it be postponed.

ఇదివరకు కూడా పోస్ట్‌పోన్ చేయబడిన క్వశ్చన్ యిది. దీనిని అర్థం చేసుకుని చేయాలి. ఎంతమందిని సస్పెండు చేశారు? ఎంతమందిని అక్కడే వుంచి విచారణ చేస్తున్నారు? ఎన్ని కేసులు వేశారు? మీరు ఒక కేసు వేశాము; అది విచారణ జరిగింది; ఛార్జ్ షీట్ ఫైల్ చేశాము అంటున్నారు. రెండు కేసులు విచారణలో వున్నాయి అన్నారు. మిగిలిన వాటిని పట్టించుకోలేదు అంటున్నారు. అంటే it shows the callousness of the Government with regard to the A.C.B. cases. ఇది మంచిది కాదు.

10.30 ఉ. Sri P. Ashoka Gajapathi Raju:- Sir, the question relates to 37 cases. Sir, I have already told that investigations are on and unless they are finalised in the court of law, the assets cannot be disclosed. Because of that they have been guarded. It is now in preliminary stage. Out of these 37 cases registered, 31 are still pending enquiry with A.C.B. and in two cases prosecution orders were issued and 2 cases were also referred to A.P. Vigilance Commission for their advice, one on December, 1997 and one on January, 1998. In one case, recommendation was made for departmental action and in another....

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, వేసిన క్వశ్చన్‌కు సమాధానం రాలేదు. దానికి జవాబు చెప్పే పరిస్థితిలో వారు లేరు. ఎంతమందిని సస్పెండు చేశారు? ఎంతమందిని ట్రాన్స్‌ఫర్ చేసినారు? ఇవి అన్నీ క్వశ్చన్‌కు సంబంధించిన విషయాలు. వారికే రెండు కేసులు అని చెప్పారు. ఈ విషయం మీరు ఇచ్చిన జవాబులో వుంది. Regarding assets, we expect a specific answer from the Government and we feel that the answer given by them and information furnished are not sufficient. వీళ్ళకు ఎసెట్స్ ఎంత ఉన్నది చెప్పకపోతే ఎందుకండి?

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I have the original copy of the statement with me, on which the question has arisen. If we go through Question-A, it says "whether it is a fact that as per the statement made by the Director-General of A.C.B.". So, the question is about the statement made by

ACB. Sir, all those details are already made available to the Members, Sir, what has been withheld and why it has been withheld has also been mentioned. Coming to Question-B, it says that the assets acquired over and above the source of income be placed on the Table of the House. That has to be finalised. That is why it has not been placed. Whatever action has been taken and whatever action is going to be taken was also informed to the House. I have already told that I had not hidden anything from the Hon'ble Members. Sir, the whole press statement had been dealt with 37 cases, registered by ACB, during 1996. 31 cases are still pending enquiry by the ACB. ప్రెస్ స్టేటుమెంటు ఇచ్చిన దానిప్పైన క్వశ్చన్ వచ్చింది.

Mr. Speaker:- The question here is, that basing on the prima facie case, did the Government suspend any officer? That is the point.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, in two cases prosecution orders were issued.

Mr. Speaker:- What about suspension?

Sri P. Ashok Gajapathi Raju:- I am telling the same thing Sir. Out of the 37 cases registered in 1996, 31 cases are still pending ACB enquiry. Two cases were referred for advice to Vigilance Commission. One case has been dropped against the accused officer and one case has been recommended for departmental action.

(Interruptions)

Mr. Speaker:- The answers have been given by the Government. I have to go according to the timings. I cannot help, otherwise, we will miss business posted for the rest of the day.

Sri Gade Venkat Reddy:- Sir, this question is very important.

Mr. Speaker:- In that case, every question is an important one.

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, గతంలో ఈ క్వశ్చన్‌కు సరైన జవాబు రాలేదని దీనిని పోస్టుపోను చేయమని కోరడం జరిగింది. ఎంత మందిని సస్పెండు చేశారు? ఏమి చర్య తీసుకొన్నారు? ఇందులో 37 మంది చిన్న చిన్న ఆఫీసర్లు ఉన్నారు. ఎ.సి.బి. రైడ్ చేసిన వారిలో ఐ.ఎ.ఎస్., ఐ.పి.ఎస్. ఆఫీసర్లు ఎవరైనా ఉన్నారా? ఈ విషయాలు మా పార్టీ తరఫున మేము క్లియర్‌గా అడగడం జరిగింది. ఈ విషయాలు తెలియచేయాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, the details are in the statement. If it is a cadre post then a cadre person will be there. If it is not a cadre person, it won't be cadre post. Sir, moreover, unless the prosecutions are not completed, it is difficult. to suspend any of the personnel. The Court has to prove it.

(Interruptions)

Mr. Speaker:- No suspension would take place till the prosecutions are completed. That is the answer given by the Minister.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు సమాధానం సంపూర్ణంగా చెప్పలేదని స్పష్టంగా కనపడుతుంది. వ్యక్తుల పేర్లు చెప్పడానికి ఫైనల్‌గా కోర్టు ఫైండింగ్ వచ్చే దాకా చెప్పకూడదనే విషయం వాస్తవం. ఆ వాస్తవాన్ని మేము అంగీకరిస్తాము. తమ యొక్క జీతభత్యాలకు ప్రొపోర్షనేట్‌గా లేకుండా అతిగా ఎంత ధనం సంపాదించినదీ ఒక ఫిగరైనా మీరు చెబితే వాస్తవం తెలిసేది. మీరు 7.5 కోట్ల రూపాయలని చెప్పారు. 1996లో 9 మాసాలకు సంబంధించినది. 1997, 1998 ఉన్నది. అందుకొరకు ఆ మాత్రం కేసులో కూడా ఇన్‌వెస్టిగేషన్ ఎంత ప్రోగ్రెస్ అయినది? ఎంత మందిని సస్పెండు చేశారు? సస్పెండు చేయకూడదని అనుకొన్నారా? ఒక థరో ఆన్సర్ వుంటే బాగుంటుంది. 1996లో ఈ 37 మంది పైన ఏ చర్య తీసుకొన్నారో మనకు స్పష్టంగా అర్థం అవుతుంది.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- అధ్యక్షా, రాజేశ్వరరావుగారు ఇన్‌కంప్లీట్ ఆన్సర్ అని చెబుతూ అండర్ ఇన్‌వెస్టిగేషన్ ఎమౌంటు ఎంత అని మళ్ళీ అడిగారు. Sir, there are three angles in which the Rajeswara Rao Garu asked the questions.

Mr. Speaker:- What is the approximated amount?

Sri P. Ashok Gajapathi Raju:- It is difficult to tell Sir. First, the investigation has to be completed then only the Government will be in a position to tell it.

10.40 ఉ. Two cases have ben referred for advice to the Vigilance Department. This is the routine practice adopted by A.C.B. Out of the two cases one was referred in the month of December, 1997 and another in January, 1998. One case was dropped against the accused Officer and in one case it was recommended for departmental action. I have given the progress of the cases also. This Government need not and will never shield any dishonest Officer.

Mr. Speaker:- Question No. 7161 is postponed. The Short Notice Question No. 190 is also postponed.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- సి.ఎమ్.గారిని చెప్పమనండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- డీటెయిల్స్ మీరు అడుగుతున్నారు, పాలసీ స్టేట్‌మెంట్ అయితే చెప్పవచ్చు. ఎంతమందిని సస్పెండ్ చేశారో, ఏమిటో నా వద్ద ఇన్ఫర్మేషన్ లేదు. ఇన్ఫర్మేషన్ లేకుండా ఇంటర్‌ఫీయర్ కాకూడదు. దీనిని నేను కూడా రెవ్యూ చేస్తాను, తప్పకుండా చర్యలు తీసుకుంటాను. ఎ.సి.బి.ని. స్ట్రెంగ్థెన్ చేస్తాను, అవసరమైతే అందరం ఇంకో రోజు డిస్కస్ చేద్దాము. హాఫ్ హాండెడ్‌గా ఇప్పటికిప్పుడు చెప్పమంటే నా వద్ద ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- సి.ఎమ్. మాటలతో ఇస్యూ మొత్తం సబ్‌సైడ్ అయిపోయింది.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మీరు ఒక లాయర్. ఒకదాని గురించి మీరు ఏమైనా ఆర్గ్యూ చేయగలుగుతారుగాని ఇన్ఫర్మేషన్ లేకుండా నేను ఎట్లా మాట్లాడతాను?

## జీరో అవర్

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల):- అధ్యక్షా, ఇది శాంతిభద్రతలకు సంబంధించిన విషయం. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా సభలో ఉన్నారు. రెండు దినాల క్రితం రాష్ట్రంలో దిగజారుతున్న శాంతిభద్రతల విషయం సభలో చర్చించినప్పుడు ముఖ్యమంత్రిగారు ఈ సమస్యల పరిష్కారానికి ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వాస్తవంగా

వాస్తవంగా ముఖ్యమంత్రిగారి మాటలకు చేతలకు పొంతన్నైతే కనబడటం లేదు. ఈ మాట ఎందుకు చెప్పవలసి వస్తోందంటే నిజామాబాద్ జైలు నుండి దాదాపు 70 మంది ఖైదీలు పారిపోయిన తరువాత ప్రభుత్వం దానికి పరోక్షంగా బాధ్యత వహించవలసినది పోయి వివిధ నేరాలతో సంబంధం ఉన్న ప్రజా ప్రతినిధులు కానీయండి, ఇతర నేరగాళ్ళు కానీయండి విచారణలో ఉన్న 200 కేసులను ఉపసంహరించడం జరిగింది. నేరం ఋజువు చేయబడి శిక్ష అనుభవిస్తున్న చెంచల్‌గుడా జైలులోని 400 మంది ఖైదీలలో దాదాపు 81 మందిని గౌరవ హోంమంత్రిగారు పెరోల్ మీద వదులుతున్నారు. శిక్ష అనుభవిస్తున్న ఖైదీ యొక్క శిక్ష కాలం కనీసం రెండు సంవత్సరాలు పూర్తికావించబడితే మాత్రమే అతని పెరోల్ అప్లికేషన్ కన్‌సిడర్ చేయబడాలి. రెండు సంవత్సరాలు కాదు కదా, జైలుకు పోయిన రెండవ దినానే ఖైదీ బయటకు రావడం, వచ్చిన తరువాత నేరాలకు పాల్పడటం రాష్ట్రంలో పరిపాటి అయిపోయింది. ఈ విధంగా ఉంటే రాష్ట్రంలో శాంతిభద్రతలు ఏ విధంగా పరిరక్షించ బడతాయో మాకు తెలియటం లేదు. నగరంలో రూ. 10,000 ఇస్తే పెరోల్, రూ. 5,000 ఇస్తే పెరోల్ ఎక్స్‌టెన్షన్ రేట్లు సాగుతుంటే ఏ విధంగా శాంతిభద్రతలు పరిష్కరింపబడతాయి? బదిరి నారాయణగౌడ్ అనే ఒక ఖైదీకి సెషన్ కోర్టులో, హైకోర్టులో, చివరికి సుప్రీం కోర్టులో కూడా కేసు కన్ఫర్మ్ చేసిన తరువాత పెరోల్ లభించింది. గంగిరెడ్డి అనే మరొక ఖైదీ పెరోల్ మంజూరు అయినప్పుడు 6 సంవత్సరాలు పారిపోయి మరలా వచ్చి పెరోల్ అప్లికేషన్ పెట్టుకుంటే గౌరవ హోంమంత్రిగారు దయతో అతనికి పెరోల్ శాంక్షన్ చేశారు. హబీద్ అనే మరొక ఖైదీ గల్ఫ్ దేశాలకు పోయి ఉద్యోగం చేసుకుని వచ్చాడు. వచ్చిన తరువాత హోంమంత్రిగారు దయతో మరలా ఆ నేరగాడిని పెరోల్ మీద వదిలిపెట్టారు. జీరయ్య అనే వేరొక ఖైదీ హైదరాబాదు నగరంలో ఉన్న ఒక పోలీస్ స్టేషన్‌పై దాడి చేశాడన్న నేరంపై శిక్ష అనుభవిస్తున్నాడు. ఆ ఖైదీని కూడా ప్రేమతో చూసిన హోం మంత్రిగారిని ఏ విధంగా అభినందించాలో తెలియటంలేదు. ఈనాడు రాష్ట్రంలో సామాన్యులకు రక్షణ లేకుండాపోతోంది, ఒకప్పైపు పోలీసులు స్వయంగా నేరాలకు పాల్పడుతున్నారు. వారిపై చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు. మరి ఇక్కడ హోం మంత్రిగారే బాధ్యులు. పెరోల్‌ను స్వయంగా పరిశీలించే వారు చట్ట ప్రకారం పెరోల్ ఇవ్వాలంటే రెండు సంవత్సరాల ఖైదు పూర్తి చేయాలన్న విషయం పరిశీలించలేదా? ఈ విధంగా పెరోల్ అప్లికేషన్స్ కన్‌సిడర్ చేయటం వలన రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయి.

Mr. Speaker:- There should be specific question during zero hour.

శ్రీ టి. జీవన్‌రెడ్డి:- ఎందుకు ఇదంతా చెప్పవలసి వచ్చిందంటే గౌరవ ముఖ్య మంత్రిగారు శాంతిభద్రతలు పరిరక్షించటం కొరకు ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. పేరు మోసిన నేరస్థులకు శిక్ష పడిన తరువాత చట్టానికి వ్యతిరేకంగా వారికి హోంమంత్రిగారు పెరోల్ మంజూరుచేయడం అనే కార్యక్రమం శాంతిభద్రతలలో భాగం గానే జరిగిందా? ముఖ్యమంత్రిగారి నోటీసుకు తెచ్చి ఇది జరుగుతుందా లేక వారి నోటీసుకు రాకుండానే జరుగుతుందా? బాధ్యులైన పోలీసు అధికారులపై చర్య తీసుకుంటామని

చెప్పారు. బాధ్యులైన హోంమంత్రిగారిప్పై ఏ చర్య తీసుకుంటారని మీ ద్వారా నేను ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు జీవన్‌రెడ్డిగారు మాట్లాడుతూ క్రిమినల్ బ్యాక్‌గ్రౌండ్ ఉండి జైళ్ళలో ఉన్నవారికి పెరోల్స్ చాలా లిబరల్‌గా ఇస్తున్నామని అన్నారు. వాస్తవానికి పరోల్స్ ఇచ్చే అధికారం ప్రభుత్వానికి ఉంది, దాని ప్రకారమే ఎలిజిబుల్ పర్సన్స్‌కు ఇస్తున్నాము. అందులో అధికారులు రికమండ్ చేసినవి కూడా కొన్ని ఉన్నాయి. అన్ని పార్టీలకు సంబంధించిన వారు, ఇన్‌క్లూడింగ్ కాంగ్రెస్, బి.జె.పి., సి.పి.ఎం., ఎం.బి.టి., ఎ.ఐ.ఎమ్.ఐ.ఎమ్. మొదలగు అన్ని పార్టీల వారు వారి వారి నియోజకవర్గాలలో లేదా జిల్లాల్లో ఉన్న ఖైదీలు 4, 5 సంవత్సరాల నుండి జైళ్ళలో ఉన్నారని, వారికున్న ఇబ్బందులను తెలుపుతూ రికమండ్ చేసినప్పుడు ఆ విధంగా చేయడం జరిగింది. అన్నీ రికార్డ్స్‌లో ఉన్నాయి. నేను స్వతహాగా ఒక్క పెరోల్ కూడా ఎవరికీ ఇవ్వలేదు. అఫీషియల్ రికమండేషన్స్ వచ్చినప్పుడు కూడా ఎలిజిబుల్ పర్సన్స్‌కు ఇచ్చాము. తెలిసో, తెలియకో నేరం చేసిన వారిని కన్‌సిడర్ చేస్తూ పెరోల్ ఇచ్చిన విషయం వాస్తవమే. అనవసరంగా పేపర్స్ చూసి రాజకీయంకోసం చూస్తే మంచిది కాదు, ఎలిజిబుల్ పర్సన్స్‌కే ఇస్తున్నాము.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మా పార్టీ పేరు తెచ్చారు. మా సబ్‌మిషన్ కూడా దయచేసి వినండి.

Mr. Speaker:- Parole can be given, It is legally permitted. If there is any particular case then you can raise it.

(Interruptions)

11.50 ఉ. శ్రీ వి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ ద్వారా మేము ఒక విషయాన్ని చెప్పదలచుకున్నాము. మేము ప్రజాప్రతినిధులుగా పెరోల్ అప్లికేషన్ను హోం మినిస్టర్‌గారికి ఇచ్చిన మాట వాస్తవం. మేము జెన్యూయిన్ అని భావించినవి, మళ్ళీ జైలుకు విత్‌డ్రాయల్ చేయడానికి హోమ్ తీసుకున్న వాటి విషయంలో మేము రిప్రజెంట్ చేశాము. We have gone on record. There is nothing wrong in it. వారు విడుదలై వచ్చి మళ్ళీ ఏదో చేయడానికి రికమెండ్ చేయలేదు.

Mr. Speaker:- That is the usual procedure. Why do you bother about it?

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ప్రజా ప్రతినిధులుగా మేము ఏదో సానుభూతితో జైలుకు వెళ్ళిన కొంతమంది ఖైదీలు తమ కుటుంబసభ్యులతో గడపడానికి వీలుగా

అవసరమని భావించిన వారి విషయంలో రికమెండ్ చేస్తాము తప్ప అందరు ఖైదీల విషయంలో ఎందుకు రెకమెండ్ చేస్తాము?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక్కసారి మైకు ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్:- ఇది జీరో అవర్ అండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, జీవన్‌రెడ్డిగారు కొంత మంది ఖైదీలకు పెరోల్ ఇచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. దాని మీద హోం మినిస్టర్‌గారు నేను నా బంధువులకు, మిత్రులకు పెరోల్ ఇవ్వలేదు. ఇక్కడున్న గౌరవసభ్యులు రికమెండ్ చేస్తేనే ఇచ్చానని చెప్పారు. ఎవరెవరు రికమెండ్ చేశారు, ఎంతమందికి పెరోల్ ఇచ్చారు అనేవి వివరాలన్నీ హౌస్‌లో పెట్టమనండి.

Mr. Speaker:- You put a separate question. I will admit it.

శ్రీ వి. నారాయణరావు (మునుగోడు):- అధ్యక్షా, నల్గొండ జిల్లాలోని నా నియోజకవర్గం మునుగోడు ప్రాంతంలో లోవోల్టేజి వల్ల ప్రజలు ఇబ్బందిపడుతున్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించి మర్రిగూడలో 132 కె.వి. సబ్‌స్టేషన్‌ను మంజూరు చేసింది. దానికి సంబంధించిన భూమిని కూడా ఐదు ఎకరాలు సేకరించింది. కాని ఆ రైతులకు ఇంతవరకు నష్టపరిహారం ఇవ్వలేదు. అలాగే కొండమల్లెపల్లి సబ్‌స్టేషన్‌లో లోవోల్టేజి వల్ల రైతులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఆ సబ్‌స్టేషన్‌లో ట్రాన్స్‌ఫార్మర్ పెట్టడానికి చాలాసార్లు ప్రయత్నం చేశాము. కాని అది సాధ్యపడలేదు. కరెంటు ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియక రైతాంగం ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఒవైటీలను జిల్లా అంతటా ఇచ్చారు. నా నియోజకవర్గంలో 150 ట్రాన్స్‌ఫార్మర్లను మంజూరు చేసి దాదాపు 2 సంవత్సరాలుగా 50 ట్రాన్స్‌ఫార్మర్లను మాత్రమే ఇచ్చారు. మిగతా 100 ట్రాన్స్‌ఫార్మర్లకు ఇంతవరకు మెటీరియల్ ఇవ్వనందున రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివల్ల ఎస్.సి., ఎస్.టి., బి.సి. కమ్యూనిటీ వెల్స్‌కు కరెంట్ ఇవ్వనందువల్ల ఆ బావులన్నీ నిష్ప్రయోజనంగా పడివున్నాయి. కాబట్టి ఒవైటీలకు మెటీరియల్ ఇవ్వాలని అలాగే మర్రిగూడలో 132 కె.వి.సబ్ స్టేషన్‌కు సేకరించిన భూమికి గాను ఆ రైతుకు వెంటనే నష్టపరిహారమివ్వాలని, నా నియోజకవర్గంలో లోవోల్టేజి సమస్యను తీర్చాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవ సభ్యులు భూమిని సేకరించినందుకు రైతుకు పరిహారం చెల్లింపు గురించి చెప్పారు. అదేవిధంగా లోవోల్టేజి సమస్య తీర్చాలని కోరడం జరిగింది. ఈ విషయాలను నేను నోట్ చేసుకోవడం జరిగింది. పవర్ కనెక్షన్స్ విషయంలో ప్రభుత్వం ప్రయారిటీగా తీసుకొని చేస్తుంది. ఎస్.సి., ఎస్.టి., బి.సి., తదితర ఫైనాన్షియల్ కార్పొరేషన్స్ అసిస్టెన్స్ తీసుకున్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పి ఆర్డర్స్ కూడా ఇవ్వబోతున్నాము. మిగిలిన వాటి విషయంలో నేను సంబంధిత అధికారులకు తెలియచేస్తాను.

(శ్రీ పి. చంద్రశేఖర్ అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ కుంజ బొజ్జి (భద్రాచలం):– అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్‌లోని ఐదారు వేల మంది గిరిజనులు వారి సమస్యల పరిష్కారం కోసం ఇవాళ హైదరాబాదుకు వచ్చారు. వారి సమస్యల గురించి వారు ఇచ్చిన మెమోరాండంను మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఇవ్వమని వారు కోరుతున్నారు. వారి సమస్యలు ఏమిటంటే ఏజెన్సీ ప్రాంతాలలోని గిరిజనుల ఉత్పత్తులకు మార్కెట్ సదుపాయాలు కల్పించాలనేవి. 1/70 చట్టం ఉన్నప్పటికీ వారికి భూమి రోజురోజూకూ తరిగిపోతున్నది. వారి ఆధీనంలో ఉన్న భూమికి కోల్పోయి దిన కూలీలుగా, పాలేర్లుగా పనిచేస్తూ ఆకలిదప్పులతో జీవించవలసిన పరిస్థితి ఈ రోజు గిరిజనులకు ఏర్పడింది. వారి డిమాండ్స్ ఏమిటంటే షెడ్యూల్డ్ ఏరియాలో స్వయంప్రతిపత్తి కల్పించాలని, 1/70 చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని అన్యాక్రాంతమైన, కోర్టులలో వున్న వారి భూములను వెంటనే పరిష్కరించి వారికి చెందేలా చేయాలని, ఐ.టి.డి.ఎ. ప్రాజెక్టులలోని 30 వేల బ్యాక్‌లాగ్ వారితోనే భర్తీ చేయాలని వారు కోరుతున్నారు. అడవి మృగాల బారిన పడి చనిపోయిన గిరిజనులకు వెంటనే ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి. గిరిజనులకు పక్కా ఇళ్ళు కట్టించి వారిని ఆదుకోవాలి. పోడు భూములను సర్వే చేసి పట్టాలు ఇవ్వాలి. గిరిజన ప్రాంతాలలో వున్న ఏరియా మొత్తాన్ని సర్వే చేసి వారికి ఉద్యోగాలు కూడా ఇవ్వాలి. సాగునీరు, త్రాగునీరు అలాగే భూమరమ్మతులు కల్పించాలి. ఐ.టి.డి.ఎ. క్రింద తునికాకు సేకరణకు రూ. 1.50 పైసలు కావాలని డిమాండ్ చేస్తున్నారు. వారు రాత్రిపగలు పనిచేసి ప్రభుత్వానికి కోట్లాది రూపాయలు సంపాదించి పెడుతుంటే వారికి కనీసం రూ. 1.50 పైసలైనా కూడా చెల్లించకుండా అన్యాయం చేస్తున్నారు. కాబట్టి గిరిజనులకు అన్ని సౌకర్యాలు కల్పించడానికి, వారి హక్కులను కాపాడడానికి ప్రభుత్వం ముందుకు రావాలి.

ఛైర్మన్:– ఇది జీరో అవరండి. ఇంత సేపు మాట్లాడితే ఎలా?

శ్రీ కుంజ బొజ్జి:– వారంతా ఈ రోజు వారి సమస్యల పరిష్కారానికి హైదరాబాదుకు వచ్చారు. వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ జి. నగేష్:– అధ్యక్షా, గౌరవ సభ్యుల శ్రీ కుంజా బొజ్జిగారు చాల విషయాలు చెప్పారు. రాష్ట్రం నలుమూలల నుండి గిరిజనులు తమ సమస్యల పరిష్కారం కోసం మెమోరాండం ఇవ్వడానికి వచ్చారన్నారు. గిరిజనుల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ విషయం కానీ, వారి ఉత్పత్తులకు తగిన రేట్లు ఇవ్వడంలో గానీ తగిన చర్యలు తీసుకుంటాము.

11.00 ఉ. అడవి మృగాల దాడివల్ల మరణించిన గిరిజనులకు ఎక్స్‌గ్రేషియా యివ్వాలని, అదే విధంగా గిరిజనులకు పక్కాయిళ్ళు యివ్వడం మొదలైన విషయాలను గౌరవ సభ్యులు ఒక మెమోరాండమ్ ద్వారా మా దృష్టికి తీసుకవచ్చారు. వీటన్నింటినీ ప్రభుత్వం తప్పకుండా సానుభూతితో పరిశీలించి గిరిజనులకు తగు న్యాయం చేస్తామని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ సి. రామస్వామి (మహారాజ్‌గంజ్):- అధ్యక్షా, నేను మాట్లాడబోయే విషయానికి సంబంధించిన మంత్రిగారు హౌస్‌లో లేరు, మరి దీనికి ఎవరు సమాధానం యిస్తారో నాకు తెలియదు. ఇంతకుముందు అత్తాపూర్ నుంచి ఉప్పల్ వరకు మూసినది ద్వారా డ్రయినేజ్ వాటర్ ఏ అడ్డంకులు లేకుండా ప్రవహించేది. ఆ విధంగా ఉప్పల్ కలాన్ తటాకాన్ని చేరేది, అయితే ఈ మధ్యకాలంలో మూసీనది బెల్ట్‌లో డ్రెయినేజ్ వాటర్‌ను స్టాగ్‌నేట్ చేసి, వెట్ కల్టివేషన్ ద్వారా గ్రాస్‌ను పెంచుతున్నారు. దీనివల్ల మురికినీరు సాఫీగా ప్రవహించడానికి వీలుకావడం లేదు. మూసీనది బెల్ట్‌లో డ్రెయినేజ్ వాటర్‌ను స్టాగ్‌నేట్ చేసి వెట్ కల్టివేషన్‌ను టేకప్ చేస్తూ కొంతమంది బిజినెస్ చేస్తున్నారు. ఈ విధంగా చేయడం వల్ల మురికినీరు నిలువవుండి, పూడిక పేరుకపోయి, ఆ పరిసర ప్రాంతాలలో దుర్గంధ వాతావరణం ఏర్పడింది. తత్ఫలితంగా దోమలు వృద్ధిచెంది రకరకాల రోగాలు వ్యాప్తి చెందడంతో ఆ పరిసరప్రాంతాలలోని ప్రజలు నానా యిబ్బందులు పడుతున్నారు. కాబట్టి సంబంధిత డిపార్టుమెంట్‌వారు వీలైనంత త్వరగా మూసీనది డ్రైయిన్‌ను క్లీన్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- రామస్వామిగారూ, త్వరగా కంప్లీట్ చేయండి, మీరు కేవలం మెన్షన్ మాత్రమే చేయాలి.

శ్రీ సి. రామస్వామి:- సార్, యిది చాలా ముఖ్యమయిన విషయం. మీకు కరెంట్ సప్లై బాగా వుంది కాబట్టి యిబ్బందులు తెలియవు, మేమంతా పేదవాళ్ళం సార్, మాకు కరెంట్ సరఫరా సరిగా లేదు, మూసీ నది ఒడ్డున బ్రతుకుతున్నాము, దోమలు కరుస్తున్నాయి, ఈ విషయం గురించి యింతకుముందు ఎన్నిసార్లు చెప్పినా ఎవ్వరూ పట్టించుకోలేదు. నందనవనం మొదలైన ప్రాజెక్టులను చేపడుతున్నామని చెబుతున్నారు కాని యిక్కడ వున్నటువంటి పరిస్థితులను ఎవ్వరూ పట్టించుకోవడం లేదు. డ్రెయినేజ్ వాటర్‌ను స్టాగ్‌నేట్ చేసి వెట్ కల్టివేషన్ టేకప్ చేయడం వల్ల కేవలం 50 శాతం మురికి నీరు మాత్రమే సాఫీగా ప్రవహిస్తోంది. కాబట్టి వెంటనే ఆ వెట్ కల్టివేషన్‌ను ఆపుచేసి డ్రెయిన్‌ను క్లీన్ చేయడానికి యుద్ధప్రాతిపదికమీద చర్యలు తీసుకోవాలి. ఎంతోమంది పేదప్రజలు మూసీనది ఒడ్డున, ఫుట్‌పాత్‌ల మీద పడుకుంటున్నారు. స్టాగ్‌నెట్ అయిన మురికినీటి వల్ల దోమల బెడద పెరిగిపోయి పేదప్రజలు నానా రోగాలకు గురవుతున్నారు. కాబట్టి ఈ పేద ప్రజల మీద దయతలచి ప్రభుత్వం వెంటనే స్పందించి, వెట్ కల్టివేషన్‌ను స్టాప్ చేసి, మూసీనది డ్రెయిన్‌ను క్లీన్ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు మూసీనది బెల్ట్ గురించి చెప్పారు. వాస్తవంగా ఈ విషయం చాలా సంవత్సరాలుగా పెండింగ్‌లో వుంది. అనేక సంవత్సరాలుగా డ్రెయిన్‌ను క్లీన్ చేయకపోవడం వల్ల దోమలు వృద్ధి చెంది రోగాలు వస్తున్న విషయం అందరికీ తెలిసిందే. దీని గురించి ఎవ్వరూ కూడా తగిన చర్యలు తీసుకోని మాట వాస్తవం. కాని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నేను పర్సనల్‌గా రెండు, మూడు సార్లు ఈ విషయానికి సంబంధించి మీటింగ్‌లు కూడా పెట్టాను. దాంట్లో 'నందనవనం' ప్రాజెక్టును అప్రూవ్ చేశాం, వర్క్‌ను కూడా టేకప్ చేయబోతున్నాం. We released

certain amounts. We are going to start. మూసీనది బెల్ట్‌లో డ్రెయిన్‌ను క్లీన్ చేయడానికి, అదేవిధంగా ఏవయినా ఎన్‌క్రోచ్‌మెంట్స్ వుంటే వాటిని తొలగించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. We are going to execute it.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఆ ప్రాంతంలో దోమల నివారణకై ఫాగింగ్ చేయడం లేదు. దానివల్ల పేదవారు రోగాలకు గురై యిబ్బందులు పడుతున్నారు.

ఛైర్మన్:- మీరు కేవలం మెన్షన్ మాత్రమే చేయాలి.

శ్రీ పి. రామస్వామి:- అక్కడ ఎంత దుర్గంధపూరిత వాతావరణం వుందో మీరు ఒక్కసారి వెళ్లి చూడండి సార్, మీకే అర్థం అవుతుంది. పేదప్రజలు దోమల బెడదను తట్టుకోలేక పోతున్నారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- రామస్వామిగారితోబాటు ఎంతోమంది సిటీ ఎం.ఎల్.ఏ.లు కూడా యిక్కడ వున్నారు. కావాలంటే ఈ విషయానికి సంబంధించి వచ్చే నెల మొదటి వారంలో మీటింగ్‌ను పెట్టుకుందాం. మీరు కూడా సలహాలివ్వండి. This is one of the good projects. దోమలకు సంబంధించి స్ప్రే విషయాన్ని సంబంధిత మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడుతాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- స్పీకర్ సార్, యిది స్కూల్ ఎడ్యుకేషన్ మినిస్టర్ గార్కి సంబంధించిన విషయం. పోయిన సంవత్సరం కూడా ఈ సమస్యను యిదే సభలో లేవనెత్తాను. విద్యార్థులు ఏడవ తరగతి పరీక్షలు వ్రాస్తున్నారు. పోయిన సంవత్సరం వారికి పరీక్షా కేంద్రాలు మూడు నుంచి అయిదు కిలోమీటర్ల దూరంలో వేశారు. ఏడవ తరగతి విద్యార్థులంటే పది నుంచి పదమూడు సంవత్సరాల మధ్య వయస్సువారు కాబట్టి వారు అంత దూరం వెళ్లి పరీక్షలు వ్రాయాలంటే యిబ్బందికరంగా వుంటుంది. దీని గురించి డి.ఇ.ఓ.గారిని అడిగితే హైస్కూలు బిల్డింగులు ఎక్కడ వుంటే అక్కడ వేస్తామని అంటున్నారు. పోయిన సంవత్సరం జీరో అవర్‌లో ఈ విషయం గురించి చెప్పాను. అయితే అప్పటికే అంతా సెటిల్ అయిపోయింది, యిప్పుడు వీలు కాదని అన్నారు. వచ్చే సంవత్సరం తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మినిస్టర్‌గారు ఈ హౌస్‌లో హామీ యిచ్చారు. ఎస్యూరెన్స్ యిచ్చినప్పటికీ ఈ సంవత్సరం కూడా అదేవిధంగా పరీక్షా కేంద్రాలను మూడు నుంచి అయిదు కిలోమీటర్ల దూరంలో వేస్తున్నారు. ఈ హౌస్‌లో మినిస్టర్‌గారు యిచ్చిన ఎస్యూరెన్స్ కంటే డి.ఇ.ఓ. గారు చెప్పే మాటకే ఎక్కువ ప్రాధాన్యతను యిస్తారా? మినిస్టర్‌గారి మాటకు గౌరవం లేదా, లేక డి.ఇ.ఓ.కు భయం లేదా? ఈ విధంగా చేయడం పరిపాటి అయిపోయింది. ఆనాడు ఈ హౌస్‌లో ఎందుకు హామీ యిచ్చారు. ఈ ఆగష్టు హౌస్ గౌరవం ఏమి కావాలి? డి.ఇ.ఓ. ఏమీ పట్టించుకోవడం లేదు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- గౌరవసభ్యులు చెప్పిన విషయాలకు సంబంధించి సంబంధిత డి.ఇ.ఓ.ను పిలిపించుకొని, పూర్తి వివరాలను సేకరించి తెలియజేస్తానని గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

Chairman:- He said that he would take action.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- పోయిన సంవత్సరం కూడా గట్టిగా చెప్పాం, అయితే అంతా అరేంజ్‌మెంట్స్ అయిపోయాయి, ఇప్పుడు వీలు కాదు, వచ్చే సంవత్సరం చూద్దాం అని అన్నారు, కాని పాత పద్ధతినే ఈ సంవత్సరం కూడా అనుసరిస్తున్నారు.

శ్రీ కె.ఇ. ప్రభాకర్:- సంబంధిత డి.ఇ.ఓ.గారిని పిలిపించుకొని తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ మహ్మద్ అమానుల్లాఖాన్:- మినిస్టర్‌గారు పిలిచినా డి.ఇ.ఓ. గారు వస్తారా, లేదా అన్నది నాకు అనుమానంగా వుంది.

شری اسدالدین اویسی (چار مینار) :- آج تحریک التواء دیا تھا اسپیکر نے نامنظور کرتے ہوئے کہا کہ اس واقعہ کو زیرو اوور میں اٹھائیے۔ ۱۰ر تاریخ کے دن فرید خان کو پولیس والوں نے جلا کر مار ڈالا۔ اس تعلق سے اس ایوان میں بحث ہو چکی۔ میں اس تعلق سے کچھ کہنا چاہتا ہوں کہ ۱۰ر تاریخ کے دن فرید خان کو لیکر میں اس کے بھائی حمید خان کو لیکر عثمانیہ ہاسپٹل گئے۔ فرید خان کو برننگ وارڈ میں رکھا گیا۔ میرے مطالبہ پر پولیس عہدہ دار ایک مجسٹریٹ کو طلب کئے۔ فرید خان نے اپنا بیان دیا۔ اسکے بیان کو قلمبند کیا گیا۔ فرید خان نے سارے واقعات کو تفصیل کے ساتھ بیان کیا۔ اسکو غیر ضروری اغواء کرکے اسکو لایا گیا۔ اس حادثہ پر بالکل صحیح ہے کہ ہماری پارٹی مجلس اتحاد المسلمین نے اپنے کارکنوں کے ساتھ شمشیر گنج پولیس اسٹیشن پر پرامن دھرنا دیا۔ اسلئے دیئے کہ ۱۰ر تاریخ کی رات میں تقریباً ۱/۲ ۱۲ بجے تین پولیس والوں نے اور ایک پولیس مخبر معین ان چاروں نے ملکر شمشیر گنج پولیس اسٹیشن آئے تھے اسوقت وہ نشہ کی حالت میں تھے۔ اسوقت پولیس اسٹیشن پر وہاں متعلقہ سب انسپکٹر بھی موجود تھا۔ اس نے کہا کہ آپ لوگ نشہ میں ہیں یہاں سے چلے جائیے۔ یہ تین پولیس والے سی سی ایس کے تھے۔ وہاں کا سب انسپکٹر نے ان لوگوں کو بڑا دیا۔ یہ سب واقعہ شمشیر گنج پولیس اسٹیشن کے حدود میں ہوا۔ یہاں کے متعلقہ پولیس آفیسرس کو اس کا علم تھا لیکن ان لوگوں نے کوئی کارروائی نہیں کی۔ یہ تین پولیس والے فرید خان کو اغواء کرکے لائے تھے۔ اسلئے ہم نے شمشیر گنج پولیس اسٹیشن پر دھرنا دیئے۔ پہلے یہ کہا گیا کہ یہ پولیس والے رنگاریڈی ڈسٹرکٹ کے ہیں بعد میں یہ کہا گیا کہ یہ سی سی ایس کے ہیں۔ دھرنا اسلئے دیا گیا کہ یہ عوامی مسئلہ تھا۔ عوام کے ساتھ پولیس کی کیا حرکت ہے اسکو بتانے کیلئے ہمیں دھرنا دینا ضروری تھا کیونکہ عوام ہمیں ووٹ دیکر منتخب کئے ہیں۔ ہم انکی نمائندگی کرنیکے لئے اس ایوان میں آئے ہیں۔ ہم کو ان کے لئے آواز اٹھانا ضروری ہے۔ یہاں پر فرقہ وارانہ فساد ہو سکتا تھا لیکن میں نے عوام کو روکا۔ عوام سے کہا کہ یہ لڑائی ہماری صرف پولیس سے ہے کس ہولناک طریقہ سے فرید خان کو جلا ڈالا۔ اس دھرنا دینے پر ہمارے خلاف کارروائی کی جاتی ہے۔ ہمارے اوپر کئی دفعات ڈالکر ہمیں بک کرتی ہے۔ ہمارے کارکنوں اور خود مجھ پر مقدمات دائر کئے گئے ہیں ہمارے اوپر کیس بک کرنے کے خلاف نہیں ہوں بلکہ ایک عوامی نمائندہ کے خلاف ۳۰۷ آئی پی سی لگا کر بک کیا جاتا ہے۔ مجھ پر اقدام قتل کا کیس بک کیا جاتا ہے۔ یہ بالکل ناانصافی پر مبنی ہے۔ میں کیس سے ڈرنے والا نہیں ہوں۔ آج سے ۲۰ سال قبل ۱۸ر مارچ

۱۹۷۸ء کے روز نلگنڈہ پولیس اسٹیشن کے اندر رمیزہ بی کی عصمت ریزی پولیس والوں نے پولیس اسٹیشن کے اندر کی تھی۔ اسوقت کیا ہوا۔ عوام جذبات میں آگئے تھے۔ پرامن طریقہ سے یہاں پر احتجاج کیا گیا۔ پولیس کے ظلم کے خلاف ہمیں آواز اٹھانا تھا کیوں انکے خلاف ۳۰۷ آئی پی سی کے سیکشن دائر کیوں نہیں کئے گئے۔ ہمارے اوپر جھوٹے مقدمات ڈالتی ہے۔ عوام کس طریقہ سے خاموش رہ سکتے ہیں۔ اولڈ سٹی کے مسلمان ہی نہ صرف بلکہ دوسرے علاقوں کے مسلمان بھی حکومت اور پولیس کے پنجوں کو جکڑ سکتے ہیں۔ ہوم منسٹر اس بات کو نہیں سمجھ رہے ہیں۔ ہوم منسٹر پولیس کے (mouthpiece) بنے ہوئے ہیں۔ پولیس آفیسرس باکس کے اندر بیٹھ کر جو کچھ بھی لکھکر دیتے ہیں وہی پڑھ لیتے ہیں۔

مسٹر چیرمن :- آپ اپنی تقریر کو ختم کریں۔

شری اسدالدین اویسی :- ایسا ظلم آخر کب تک چلے گا۔ پولیس ہم پر بھی ظلم کرتی ہے۔ ہمارے اوپر بھی مقدمات درج کرتی ہے۔ حکومت کو معلوم ہونا چاہیئے کہ فرید خان کے بھائی اس دھرنے میں موجود نہیں تھے۔ اسپر بھی ۳۰۷ کا مقدمہ دائر کردیئے۔ یہ سراسر ناانصافی ہے۔ جبکہ وہ دھرنے میں موجود نہیں تھا۔ وہ ایک گورنمنٹ کا ملازم ہے۔ وہ سرکاری ملازم ہے اپنی تنخواہ سے پورے خاندان کی دیکھ بھال کرتا ہے۔ جب سے یہ حکومت بی جے پی کی تائید کی ہے جب سے ہی اس حکومت کا رنگ بدل چکا ہے۔ اب یہ کمیونل گورنمنٹ ہو چکی ہے۔ ہمیں عوام کے مسائل کو اٹھانا ہے۔ اب یہاں کے مسلمان جان چکے ہیں کہ حکومت کس طرف جھک رہی ہے۔ پولیس ہمارے اوپر مقدمات درج کرتی ہے۔

مسٹر چیرمن :- آپ بول دیئے ہیں اب بیٹھ جائیے۔

شری اسدالدین اویسی :- ایکس گریشیا کے طور پر ایک لاکھ دو لاکھ روپیئے دے دیئے ایک پٹہ زمین دے دیئے اور کسی کو ملازمت دے دیئے۔ اس سے کچھ ہونے والا نہیں ہے۔

مسٹر چیرمن :- آپ زیرو اوور میں اتنی لمبی بات نہیں کرنا چاہیئے۔

شری اسدالدین اویسی :- آخر پولیس مخبر معین کو کیوں گرفتار نہیں کرتی اسپر عصمت ریزی کا مقدمہ دائر کیوں نہیں کرتی۔ جبکہ خود پولیس کہتی ہے کہ رشید کی بیوی کے ساتھ عصمت ریزی ہوئی ہے۔ پھر معین پر عصمت ریزی کا مقدمہ دائر کیوں نہیں کرتی۔ خود پولیس والے ان تینوں پولیس والوں کے گھروں پر جاکر ۱۵۰۰ روپیئے دیکر آتے ہیں بیل (bail) حاصل کرنے کیلئے۔ وہ کچھ دنوں کے اندر بیل پر آجائینگے۔ وہ عوام کے سامنے مذاق اڑائینگے۔ حمید خان کا نام ایف آئی آر میں موجود ہے فوری اسکا نام نکال دینا چاہیئے۔

شری اے۔ مادھوا ریڈی :- میں جواب دے رہا ہوں آپ بیٹھ جائیے۔ میں معلومات حاصل کرنیکے بعد حمید خان کا نام ایف آئی آر میں سے نکال دینے کیلئے کہہ دیا ہوں۔

شری اسدالدین اویسی :- ہمارے اوپر مقدمات دائر کرتی ہے۔ اسپیکر صاحب عوام جانتی ہے کہ تلگو دیشم حکومت کیا کر رہی ہے۔

مسٹر چیرمن :- اب آپ بیٹھ جائیے۔

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు ఒవైసీగారు ....

(అంతరాయం)

నేను చెప్పేది వినండి ఒవైసీగారు, కూర్చోండి. నేను మీకు జవాబు ఇస్తాను కూర్చోండి గౌరవ సభ్యులు ఒవైసీగారు ...

(అంతరాయం)

ఛైర్మన్:- ఆల్‌రెడీ మీకు పర్మిషన్ ఇచ్చాను, ప్లీజ్ కూర్చోండి.

شری اسدالدین اویسی :۔ ایسا نہیں ہے وہ جھوٹ بول رہے ہیں ۔

مسٹر چیرمن :۔ آپ بیٹھ جائیے

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. అంటే ప్రభుత్వం చెప్పేది తప్పని, వారు చెప్పేది కరక్టు అని అంటున్నారు. వారు చెప్పేది కరెక్టు ఎంతవరకు వాస్తవాలు, అవాస్తవాలు ఉన్నాయో, ఒవైసీగారు ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి. పదవ తేదీన అక్కడ వున్న వారిని రెచ్చగొట్టి పోలీస్ స్టేషన్ మీద దాడి చేయ చేయడం వల్ల కానిస్టేబులు దెబ్బలకు గురికావడం జరిగింది. ఆ రోజు బస్సుల గ్లాసులు పగులగొట్టిన పరిస్థితి మొదలైన వాటి వల్ల చాలా ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. బస్సులు డామేజ్ అయ్యాయి. రాస్తారోకో చేసారు అందువల, ఆ రోజు అవాంఛనీయ సంఘటనలు జరుగుకుండా ఉండటం కోసం కేసు రిజిస్టరు చేసి, ఒవైసీగారిని మరియు ఇంకా కొంతమందిని అరెస్టు చేసి రిమాండు చేయడం జరిగింది. అదేవిధంగా ఫరీద్‌ఖాన్ బ్రదర్ అమీద్‌ఖాన్ కూడా ధర్నాలో పాల్గొన్న సందర్భంలో ....

(అంతరాయం)

شری اسدالدین اویسی :۔ ایسا نہیں ہوا ہے وہ جھوٹ بول رہے ہیں ۔ ہاؤز کو مس لیڈ کر رہے ہیں ۔

شری اے . مادھوا ریڈی :۔ مجھے بھی بولنے کا موقع دیں ۔ ایف آئی آر کے اندر .......

شری اسدالدین اویسی :۔ سراسر جھوٹ بول رہے ہیں ۔

شری اے . مادھوا ریڈی :۔ حمید خان کا نام ایف آئی آر میں سے نکال دیئے ہیں ۔

مسٹر چیرمن :۔ نام نکال دیئے ہیں منسٹر صاحب جواب دے چکے ۔

شری اسدالدین اویسی :۔ عوام کے نمائندہ کو ۳۰۷ میں بک کیا جاتا ہے ۔ یعنی تلگو دیشم حکومت یہ کہنا چاہتی ہے کہ نکسلائیٹ کو مارنے والوں کو ۵ لاکھ روپئے انعام دیتی ہے ۔ عوامی نمائندہ جب احتجاج کرتے ہیں تو انھیں گرفتار کرنے کیلئے پولیس والوں کو کیا انعام دیا جاتا ہے معلوم نہیں ۔ میں حکومت سے مطالبہ کرتا ہوں کہ ان سب واقعات کی جوڈیشنل انکوائری کروائی جائے ۔

مسٹر چیرمن :۔ اب آپ بیٹھ جائیے ۔

شری اسدالدین اویسی :۔ آخر معین کے خلاف پولیس عصمت ریزی کا مقدمہ کیوں بک نہیں کرتی ۔

شری پی. جناردھن ریڈی :۔ ایک ایم ایل اے کے خلاف ۳۰۷ کا مقدمہ بک کیا جاتا ہے یہ ٹھیک طریقہ نہیں ہے ۔

مسٹر چیرمن :۔ آپ بیٹھ جائیے ۔

شری اسدالدین اویسی :۔ معین کے خلاف کیس کیوں بک نہیں کئے گئے ۔ حکومت کو چاہئیے کہ حقائق پیش کرے ۔

(انٹرپشن)

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అమేద్‌ఖాన్ పేరు ఎఫ్.ఐ.ఆర్.లో వచ్చింది. అయితే తరువాత ఇన్వెస్టిగేషన్‌లో ఆయన అక్కడ వున్నప్పటికీ ఎలాంటి సంఘటనలో పాల్గొనలేదన్న ఆలోచనలో ఆయన పేరును కేసు నుంచి తొలగించాలని కోర్టులో ఈ రోజు మెమోను కూడ ఫైల్ చేయడం జరిగింది.

شری اسدالدین اویسی :۔ حمید خان کے نام کو مقدمہ میں سے نکال دیں۔ حقیقت یہ ہے کہ اسکا نام درج مقدمہ کیا گیا۔

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, ప్రతి ఒక్కటీ రాజకీయం చేయడం మంచిది కాదు. ఆ సంఘటన గురించి వివరంగా చర్చించాం. నిందితుల మీద చర్య తీసుకొన్నాం. అదేవిధంగా వారి కుటుంబాన్ని ఆదుకొన్నాం, ఎక్స్‌గ్రేషియా, ఉద్యోగం కూడా ఇచ్చాం. ఒవైసీగారు దీనిన్ని రాజకీయ లబ్ధి పొందాలనుకొంటున్నారు. మైనారిటీల రక్షణ కోసం ఈనాడే కాదు, మొదటినుంచే ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఈనాడు రాష్ట్రంలోనూ, హైదరాబాదు పట్టణంలోనూ మత సామరస్యం ఉందంటే అది తెలుగుదేశం ప్రభుత్వంలోనే ఉంది. మైనారిటీల రక్షణ కోసమే ప్రభుత్వం కట్టుబడి వుంది. ఈ రోజు శాంతిభద్రతలను గానీ, మత సామరస్యాన్ని గానీ కాపాడేది ఈ ప్రభుత్వమే అని మనవిచేస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మాకు కూడా జీరో అవర్‌లో అవకాశం ఇవ్వండి. అసలు ఈ విధంగా దెబ్బగొడితే పోలీసులకు ఆత్మస్థైర్యం వుంటుందా చెప్పండి? ఈ ప్రభుత్వం హంతకులను ఎందుకు దాస్తున్నది? మోయిన్‌గానీ, ఆటో డ్రైవర్‌గానీ ఎక్కడ వున్నారు?

శ్రీ ఎం. గోపాలకృష్ణ:- అధ్యక్షా, నేను సివిల్ సప్లయిస్‌కు సంబంధించిన విషయం చెప్పదలచుకొన్నాను. ఎసెన్షియల్ కమోడిటీస్ ఆక్టు ఉంది.

شری اسدالدین اویسی :۔ معین کو کیوں گرفتار نہیں کیا گیا۔ پولیس والوں نے ملکر تین پولیس والوں کے گھروں کو جاکر ۱۵۰۰ روپئے دیئے ہیں بیل حاصل کرنے کیلئے ۔ یہ حکومت کیا کر رہی ہے ۔

(انٹرپشن)

مسٹر چیرمن :۔ آپ بیٹھ جائیے ۔

شری اسدالدین اویسی :۔ عوام دیکھ رہی ہے ۔

مسٹر چیرمن :۔ اب آپ بیٹھ جائیے۔

شری اسدالدین اویسی :۔ چیف منسٹر کو چاہیئے کہ وہ مستعفی ہوجائیں ۔

شری اے ۔ مادھوا ریڈی :۔ حمید خان کا نام پہلے یف آئی آر میں آیا تھا۔ انکا نام اب نکالدیا ہوں.

شری اسدالدین اویسی :۔ آپ ان پولیس والوں کے خلاف میمو جاری کریں ۔ کیا حقائق ہیں عوام کے سامنے لانے کی ضرورت ہے ۔ کیا پولیس عوامی نمائندوں کے خلاف ۳۰۷ کا مقدمہ ڈال سکتی ہے ۔

శ్రీ సి. కృష్ణ యాదవ్:- అధ్యక్షా, గత మూడు రోజుల నుంచి దీనిపై చర్చ జరుగుతున్నది. 17 మంది సభ్యులు మాట్లాడారు. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. జరిగిన దానికి ప్రభుత్వం కూడా ఎంతో బాధపడుతున్నది. ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోందో చెప్పడం జరిగింది. నిన్న కూడా ఈ హౌస్‌కు వచ్చిన తరువాత ఉదయం 9.00 గంటల నుంచి గంటసేపు ప్రొసీడింగ్స్‌ను స్టాల్ చేయడం జరిగింది. ఈ విధంగా ప్రతి విషయంలోనూ తెలుగుదేశం ప్రభుత్వం మైనారిటీలకు వ్యతిరేకం అనే విధంగా మాట్లాడడం, ఏదో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నం చేస్తే బాగుండదు.

شری اسدالدین اویسی :۔ آپ حکومت کو حکم دیجیئے ۔ معین کہاں پر ہے ۔ اسکے خلاف عصمت ریزی کا مقدمہ دائر کیوں نہیں کیا گیا ۔ معین کو گرفتار کیوں نہیں کیا گیا ۔

శ్రీ సి. కృష్ణయాదవ్:- ఓవైసీగారు అడిగిన దానికి హోం మినిస్టరుగారు సమాధానమిచ్చారు. కోర్టులో మెమో కూడా ఫైల్ చేయడం జరిగిందని చెప్పారు. జీరో అవర్‌లో ఇక్కడికక్కడే సమాధానం చెప్పమంటే ఇది ఎక్కడిది? హౌస్‌లో చాలా మంది సభ్యులు ఉన్నారు, మిగతావారెవరికీ అవకాశం ఇవ్వరా? ఈ ఇన్సిడెంట్ జరగడంవల్ల అందరం బాధపడుతున్నాం. ఈ రోజు హౌస్‌ను స్టాల్ చేయడం పద్ధతి కాదు..... ..

شری اسدالدین اویسی :۔ الیکشن کروائیے معلوم ہوجائیگا ۔ بلدیہ کے الیکشن کروادیں تو معلوم ہوجائیگا ۔ پولیس والے فرید کے قتل کرنیوالے پولیس والوں کے گھر جاکر ۵۰۰ روپیئے دے رہے ہیں بیل حاصل کرنے کیلئے ۔

مسٹر چیرمن :۔ برائے مہربانی خاموش بیٹھ جائیے ۔

شری اسدالدین اویسی :۔ چیرمن صاحب آپ حکومت کو ہدایت دیں ۔

مسٹر چیرمن :۔ وہ جواب دے دیئے ہیں آپ بیٹھ جائیے ۔

شری اسدالدین اویسی: ـــــ سارے آندھرا پردیش کے مسلمان (ایک کروڑ) آپکی حرکتوں کو دیکھ رہے ہیں۔ یہاں پر مسلمان یہ مذہب کا نام لینے کی ضرورت نہیں ہے۔

مسٹر چیرمن: ـــ آپ بیٹھ جائیے۔

شری اسدالدین اویسی: ـــ پولیس والوں کے خلاف ۳۰۲ کا مقدمہ اور عصمت ریزی کا مقدمہ دائر کیے ہیں نہیں کئے ہیں۔ میں اس حادثہ کے مکمل حالات حکومت کے سامنے پیش کر رہا ہوں لیکن حکومت اسکا جواب دینے سے قاصر ہے۔ اسلئے میں احتجاجاً اس ایوان سے واک آوٹ کرتا ہوں۔ (شری اسدالدین اویسی ایوان سے واک آوٹ کر گئے)

11.30 ఉ. శ్రీ ఎ. మాధవరెడ్డి:- ఈ విషయం గురించి చాలా వివరంగా చర్చించడం జరిగింది అన్ని వివరాలను సేకరించి సమాధానం చెప్పాను. సందితులుగా అందరినీ అరెస్టు చేశాము.

(ఇంటరప్షన్స్)

మా ప్రభుత్వం ఎప్పుడు కూడా మైనారిటీల సంక్షేమం కోసం కట్టుబడి వుంది. మైనారిటీలకు మేము చేసినంత ఎవరూ చేయలేదు. కేవలం రాజకీయం కోసం మాట్లాడు తున్నారు తప్ప ఏమీ లేదు. మైనారిటీల సంక్షేమంపై నమ్మకం ఉంది. తప్పకుండా వారికి రక్షణ కల్పిస్తాము. వారి హక్కులను కాపాడతాము.

(ఇంటరప్షన్స్)

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి (పాతపట్నం):- అధ్యక్షా, ప్రభుత్వం కొన్ని విషయాలలో ఎంత బాగా నిద్రపోతున్నది అనేదానికి కొన్ని ఉదాహరణలు చెపుతాను. పెద్ద స్థాయిలో అవినీతి జరుగుతున్నది. దాని మీద ప్రభుత్వంపై పదే పదే ఒత్తిడి తీసుకురావడం జరిగింది. సిబిసిఐడి ఎంక్వయిరీ చేసి, ఎంక్వయిరీ రిపోర్టు అందించినా కూడా ప్రభుత్వం ఏక్షన్ తీసుకోనటువంటి సంఘటనను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రధానంగా కడప జిల్లాలో, మండల ప్రధాన కేంద్రం అయిన సిద్దవటంలో ఒక జూనియర్ కాలేజి వుంది. యీ కాలేజీలో అనేక విచిత్రాలు - ఒకటి అయితే పర్వాలేదు - చిత్రాతి విచిత్రాలు జరుగు తున్నాయి. సిబిసిఐడి ఎంక్వయిరీ వేయడం జరిగింది. రిపోర్టు వచ్చింది. కాని, ఏక్షన్ మాత్రం తీసుకోలేదు. ప్రధానంగా, శ్రీ బండారు గోపాలకృష్ణ యీ కాలేజీకి కరెస్పాండెంటుగా వ్యవహరిస్తున్నారు. స్వయంగా ఆయన సోదరుడు రాజగోపాలయ్యగారు 83లో నాగపూర్ యూనివర్సిటీ నుంచి మూడవ శ్రేణిలో ఎం.ఎ. పాసు అయ్యారు. అది పొలిటికల్ సైన్సు. ఆయనకు థర్డు క్లాసు రావడం వల్ల లెక్చరరుగా పోస్టు ఇవ్వడానికి కూడా అర్హత లేదు. ఆయన ప్రిన్సిపాల్‌గా వున్నారు. కేవలం 45 శాతం మార్కులు వచ్చాయి. ఆయన ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు. ఫోర్జరి సర్టిఫికేట్స్ అదేవిధంగా మార్కులను మార్చడం థర్డు క్లాసు వస్తే సెకండు క్లాసుగా మార్చి, 52 శాతం మార్కులుగా మార్చి అక్కడ

ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నారు. ఇంకా అనేక అవకతవకలు వున్నాయి. దీని మీద రిపోర్టు వచ్చింది. కడప సిఐ సాంబశివయ్యగారు రిపోర్టును గవర్నమెంటుకు పంపించారు. కేసులు బుక్ చేయడం జరిగింది. ఈయన బెయిల్ కోసం ప్రయత్నం చేస్తే కోర్టు బెయిల్ కూడా ఇవ్వలేదు. అయినాసరే ఇప్పటికి ఆయన ప్రిన్సిపాల్‌గా అక్కడ కొనసాగుతూనే వున్నారు. కొనసాగడమే కాకుండా అక్కడ కాలేజీలో అనేక అవకతవకలు చేస్తున్నాడు. రూ. 80 లక్షలు స్కాలర్‌షిప్పులను వీరు ముగ్గురు అన్నదమ్ములు కలిసి దుర్వినియోగం చేశారు. ముగ్గురు అన్నదమ్ములు అక్కడే పనిచేస్తున్నారు. ఒకాయన కరెస్పాండెంటు, ఒకాయన ప్రిన్సిపాల్, ఒకాయన సెక్రటరీగా వున్నారు. యీ ముగ్గురు కలిసి రూ. 80 లక్షలు పిల్లలకు సంబంధించిన స్కాలర్‌షిప్పులు స్వాహా చేయడం జరిగింది. దాని మీద కూడా రిపోర్టు వచ్చింది. సిబిసిఐడి ఎంక్వయిరీ రిపోర్టు ఇచ్చినా కూడా వారి మీద ఏక్షన్ తీసుకోలేదు. ఇంకొక విచిత్రం ఏమిటంటే, సుబ్బయ్య అనే వ్యక్తి చనిపోయాడు. 1991లో చనిపోయాడు, ఆయన కంటింజెంటుగా పని చేశాడు. ఈ మధ్య ఆయనకు ప్రమోషన్ ఇచ్చారు. ప్రతి నెలా ఆయన పేరుతో వచ్చే సాలరీని యీ ముగ్గురు వ్యక్తులు స్వాహాచేస్తున్నారు. ఎల్‌ఐసి ఎమౌంటు కూడా వస్తే అది కూడా తీసుకున్నారు. స్టేట్ బ్యాంకు — జె.సి. నెం.40 క్రింద డ్రా చేయడం జరిగింది. అన్ని వివరాలు అంద చేస్తున్నాను. దాదాపు ఆరు సంవత్సరాల నుంచి చనిపోయిన సుబ్బయ్య పేరు మీద వచ్చే సాలరీని ముగ్గురు కలిసి స్వాహా చేస్తున్నారు. లెక్చరర్స్ ప్రావిడెండు ఫండును కూడా దుర్వినియోగం చేస్తున్నారు. బ్యాంకు మేనేజరుతో కలిసి కాజేయడం జరిగింది. సిబిసిఐడి ఎంక్వయిరీ చేసి సమాచారం ఇచ్చారు — రిపోర్టు ఇచ్చిన తరువాత కూడా ఆయన ఇంకా ప్రిన్సిపాల్‌గా కొనసాగుతున్నారు. అతని మీద రెండు కేసులు బుక్ చేశారు. 1. ఫోర్జరీ కేసు; 2. దుర్వినియోగం కేసు. రెండు కేసులున్నాయి.

శ్రీ కడియం శ్రీహరి:— సిద్ధవటం కాలేజీలో జరిగిన నిధులు దుర్వినియోగం గురించి చెప్పారు. ఇంకా కొనసాగుతున్నారని చెప్పారు. వెంటనే సమాచారం తెప్పించుకుని అన్ని అవకతవకలపై చర్య తీసుకుంటాము.

శ్రీమతి ఎన్. లక్ష్మీపార్వతి:— ఎంక్వయిరీ రిపోర్టు ఏమి అయింది?

శ్రీ కడియం శ్రీహరి:— నేను త్వరలోనే సమాచారాన్ని తెప్పించుకుని, ఏక్షన్ తీసుకుని మీ ద్వారా గౌరవ సభ్యురాలకు తెలియచేస్తాను.

శ్రీ ఎం. గోపాల కృష్ణ (కాకినాడ):— ఇది సివిల్ సప్లయికి సంబందించిన విషయం. ఎసెన్షియల్ కమోడిటీస్ ఏక్టు చాలా కఠినమైన ఏక్టు. అధికారులు ఈ ఏక్టు క్రింద వ్యాపారస్తులపై నాన్‌బెయిలబుల్ కేసులు పెడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో రాష్ట్రంలోని చిన్న వ్యాపారస్తులు, బలహీనవర్గాల వారిపై విజిలెన్సు డిపార్టుమెంటు వారు అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, లక్షలాది, కోట్లాది రూపాయలు లంచాలు తీసుకుంటూ ప్రజలను వేధిస్తున్నారు. ఈ పరిస్థితులలో మన రాష్ట్ర ప్రభుత్వం రికమండ్ చేస్తే దీ. 5.10.1992 కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని ఎమెండు చేసింది. బెయిలబుల్‌గా చేయాలని ఏక్టును మార్చడం జరిగింది.

11.40 ఉ. చిన్న, మధ్య తరగతి వ్యాపారస్థులకు అన్యాయం జరుగుతోందనే దృష్టితో మన ప్రభుత్వం కోరిన సందర్భంలో అప్పుడు గల యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్ అక్టోబరు, 3వ తేదీన ఆర్డినెన్సును పాస్ చేస్తే, ఇప్పటి వరకూ అమలు చెయ్యలేదు. ఆరు మాసాలు అయినా కూడా ఇప్పటికీ చిన్న చిన్న కేసులన్నీ పెట్టి, నాన్ బెయిలబుల్ అఫెన్స్‌గా బుక్ చేస్తూ, జైళ్ళపాలు చేస్తున్నారు. ఆర్డినెన్సు ఇచ్చిన మాట నిజమే కానీ రాష్ట్ర ప్రభుత్వం ఫార్మల్ ఆర్డర్స్ ఇవ్వలేదు. అందువల్ల యాక్ట్‌ని ఇంప్లిమెంట్ చెయ్యలేదని చెప్పారు. వెంటనే ఆ ఆర్డినెన్సును అమలు చెయ్యాలి. అనేక మంది పేద వ్యాపారులకు పనికివచ్చేది కనుక ఆర్డినెన్సు ఫలితాలు వారికి చేరడం లేదు కనుక ఫార్మల్ ఆర్డర్స్ వెంటనే ఇచ్చి, అమలు చేసేలా సివిల్ సప్లయిస్ డిపార్ట్‌మెంట్‌కు ఆదేశాలు ఇవ్వాలి.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. వెంటనే చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. సూర్యనారాయణ (కొడంగల్):- అధ్యక్షా, ఈ సమస్య రెవిన్యూ, రిలీఫ్ అండ్ అగ్రికల్చర్‌కు సంబంధించినది. డిసెంబర్ మాసాంతంలో కంది పంట నష్టపోయిన రైతులకు రిలీఫ్ కావాలని ముఖ్యమంత్రిగారిని కోరితే మహబూబ్‌నగర్ జిల్లాకు రూ.3 కోట్లకు పైగా రెవెన్యూ శాఖ నుంచి అగ్రికల్చర్‌కు ఇవ్వడం జరిగింది. ఐడింటిఫికేషన్‌కు వచ్చే సరికి గ్రామాలకు పోతే, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ వారు టోటల్‌గా వి.ఎ.వో.ల మీద ఆధారపడి పంట లేని వారికి, చనిపోయిన వారికి, ఇచ్చారు. వి.ఎ.వోలు గ్రామాలలో గ్రూపులుగా తయారయి, వారికి కావలసిన వారికి ఇవ్వడం జరిగింది. పంట నష్టపోయిన వారికి ఇవ్వలేదు. పంట వేసుకున్న వారికి నష్టం వస్తే, వారి పేర్లు వ్రాయకుండా చేశారు. అప్పుడు ఎన్నికలు ఉన్నందున సరైన విధంగా ఐడెంటిఫికేషన్ చెయ్యలేదని అగ్రికల్చర్ ఆఫీసర్స్ చెప్పారు. ఇప్పుడు ఎన్నికలు లేవు కనుక గ్రామాలలో నిజమైన రైతులకు లబ్ధి జరిగే విధంగా గ్రామ సభలను ఏర్పాటు చేసి, ఐడెంటిఫికేషన్ చేసి, తప్పు చేసిన అధికారులను శిక్షించాలి. మహబూబ్‌నగర్ జిల్లాలో పత్తి రైతులు చాలా మంది నష్టపోయారు. వారికి కూడా ఈ రిలీఫ్ ఎక్స్‌టెండ్ చేస్తారా?

డాక్టర్ ఎన్. జనార్దన్ రెడ్డి:- ఎన్యుమరేషన్ చెయ్యడంలో తప్పు జరిగితే, ఎంక్వయిరీ చేసి, సరి చేస్తాము.

శ్రీ పి. రాంభూపాల్‌రెడ్డి (గిద్దలూరు):- అధ్యక్షా, శాసనసభలో అందరు ఎం.ఎల్.ఎలు కూడా ప్రజల వోట్ల ద్వారా ఎన్నికయి వచ్చినవారే. అందరికీ సమస్యలు ఉంటాయి. జీరో అవర్ లేదు. ప్రశ్నోత్తరాలు లేవు - అన్నీ వారి ఇష్టం వచ్చిన విధంగానే చేస్తుంటే, మాకు బాధ కలుగుతోంది, వారికే కాదు. మాకు సమస్యలు ఉన్నాయి. అపోజిషన్ వారికే కాదు ప్రజలు ఉన్నది, మాకు ఉన్నారు. సమస్యలున్నాయి. దానిని గమనించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ సమస్య రెవెన్యూ డిపార్ట్మెంట్‌ది. పక్కా గృహాలను కట్టడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తోంది. దానిలో లబ్ధిదారులకు స్థల సేకరణ, పట్టాలు, పొసెషన్ సర్టిఫికేట్స్ ఇవ్వడానికి ఆలస్యం జరుగుతోంది. టైం బౌండ్ ప్రోగ్రాం ప్రభుత్వం నిర్ణయించింది కానీ పట్టాలు ఇవ్వడానికి, పొసెషన్ సర్టిఫికేట్స్ ఇవ్వడానికి కూడా టైంబౌండ్ ప్రోగ్రాం పెట్టాలి. ప్రభుత్వ స్థలాలు అర్బన్, రూరల్ ఏరియాస్‌లో ఉన్నాయి. పబ్లిక్ పర్పస్ కోసం అంటే హాస్పటల్స్ నిర్మాణం, ఇతరత్రా అవసరమైన కార్యక్రమాలకు ఇచ్చేందుకు చాలా నిర్లక్ష్యం, జాప్యం జరుగుతోంది. దాని మీద ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుని టైం బౌండ్ ప్రోగ్రాం పెట్టాలని కోరుతున్నాను.

ఛైర్మన్:- ప్రభుత్వం తరఫున రిప్లయ్ ఇస్తారా?

శ్రీ ఎన్. రఘురాం:- సభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. ఆ మేరకు చర్యలు తీసుకుంటాము.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- అధ్యక్షా, ఇది ఫుడ్ అండ్ సివిల్ సప్లయిస్‌కు చెందింది. ముఖ్యమంత్రిగారు లేరు.

ఛైర్మన్:- జనార్ధన్‌రెడ్డిగారు నోట్ చేసుకుంటారు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):- నోట్ చేసుకోవడం కాదు. ఇది ముఖ్యమైనది. రాష్ట్రానికి సంబంధించినది. ఇందాక రాంభూపాల్‌రెడ్డిగారు అడిగినదానికి వెంటనే రిప్లయ్ ఇచ్చేవారే లేకపోయారు. వాజ్‌పేయ్‌గారు ప్రధాన మంత్రి కాగానే, ఉత్తర భారతదేశానికి చెందిన గోధుమ పండించే రాష్ట్రాల ముఖ్యమంత్రులు కలిసి, ప్రధాన మంత్రిగారిని కలిసి, గోధుమకు సపోర్ట్ ప్రైస్ గురించి వత్తిడి చేస్తే, రూ. 55 పెంచారు లాస్ట్ ఇయర్ రూ. 455 ఉండేది. ఈసారి సపోర్ట్ ప్రైస్‌ను గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రూ.55 పెంచింది. 1.4.98 నుండి అమలులో ఉంది. గత సంవత్సరానికి ఇచ్చింది రూ.60 రెట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్‌తో ఎరియర్స్‌ను రైతులకు ఇవ్వాలని కూడా పెంచారు. నార్త్ ఇండియాలో గోధుమ పండించే రాష్ట్రాలు - మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, బీహార్, పంజాబ్, హర్యానాల ముఖ్యమంత్రులు యునైటెడ్ అయి ప్రధాన మంత్రిగారిని వత్తిడి చేస్తే, సపోర్ట్ ప్రైస్ గోధుమకు పెంచారు. మన రాష్ట్రం విషయానికి వస్తే 1997-98లో ప్యాడీ కామన్ వెరైటీ రూ. 415, గ్రేడ్-1 క్వింటాల్‌కు రూ. 445 ఉంది. ఈ సంవత్సరం అదే రేటుకు పైసా కూడా పెంచకుండా ఎఫ్.సి.ఐ. తీసుకుంది. సౌత్‌లో ఆంధ్రప్రదేశ్, కర్నాటక, తమిళనాడులలో ఎక్కువగా వరి పండించడం జరుగుతుంది. ఆల్ ఇండియాలో మన ఆంధ్రప్రదేశ్‌కు ధాన్యాగారం అని పేరు. 50 లక్షల ఎకరాలలో వరి పండుతూ 1 కోటి 20 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుంది. 40 లక్షల నుండి 50 లక్షల టన్నులను ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్ చేస్తుంది. ఈ రోజు ఎందుకు మనకు సపోర్ట్ ప్రైస్ పెంచలేదు? మన ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి పోయారు. బి.జె.పి.ని సపోర్టు చేశారు.

(అధికార పార్టీ నుండి అంతరాయం)

వినండి. రాష్ట్రం యొక్క ఇంట్రెస్ట్సను దృష్టిలో పెట్టుకుని సపోర్ట్ చేశామన్నారు. అటువంటిది ఈ రోజున సపోర్ట్ ప్రైస్‌ను ఏమీ కూడా పెంచలేదు. ఈ రోజున వాజ్‌పాయ్‌గారు ప్రధానమంత్రి అయ్యారంటే 62 మంది పార్లమెంట్ సభ్యులు సౌత్ ఇండియాలోని మూడు రాష్ట్రాల నుంచి సపోర్ట్ చేశారు. ఒకప్పుడు నార్త్ ఇండియా వారి సపోర్ట్‌తో ప్రధానమంత్రి కాలేకపోయారు. సౌత్ ఇండియా బలం పెరిగింది. టి.డి.పి. అన్నా డి.ఎం.కె.ల నుండి 62 మంది ఎం.పి.లు ఈ రోజు సపోర్ట్ చేస్తే ఆయన ప్రధాని కాగలిగారు.

ఛైర్మన్:- సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఈ రోజు మూడు రాష్ట్రాలలో వరి ఉత్పత్తి ఎక్కువ ఉంది. గోధుమ వరకే పెంచడం ఎంతవరకూ సమంజసం? ఈ ప్రభుత్వం ఏం చేస్తోంది? ముఖ్యమంత్రిగారు ఏం చేస్తున్నారు? దాని మీద అసెంబ్లీలో రెజల్యూషన్ పెట్టి, వారికి ఏ విధంగా రూ. 55 పెంచారో, మనకు వరికి కూడా పెంచాలి. గత సంవత్సరానికి రూ.60 ఎరియర్స్ ఇవ్వాలి.

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, ... సమాధానం ఎవరు చెబుతారు? బాల్‌రెడ్డిగారు చెబుతారా?

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- రెజల్యూషన్ పాస్ చేసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపి, డిమాండ్ చేసే అవసరం ఉంది. ప్రత్తి రైతులు, పొగాకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకుంటూ ఉంటే ఇక వరి రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఈ రాష్ట్రంలో వస్తుంది. దీనిని నివారించాలంటే, రైతాంగాన్ని ఆదుకోవాలంటే, ఈ రోజున రాష్ట్ర అసెంబ్లీలో యూనానిమస్‌గా రెజల్యూషన్ పెట్టి, కేంద్రాన్ని డిమాండ్ చేసే అవసరం ఉంది. దీనికి ప్రభుత్వం, ముఖ్యమంత్రిగారు స్పందిస్తారా? ఆ విధంగా టేకప్ చేస్తారా?

(ఇంటరప్షన్స్)

సీరియస్ ఇష్యూ కనుక ముఖ్యమంత్రిగారిని రమ్మనండి. ఇక్కడ ఉన్న వారిలో చాలా మంది రైతులు ఉన్నారు. అన్ని జిల్లాలలో ప్యాడీ ఉంది. ఏదో నోట్ చేసుకున్నాం అనడం కాదు.

ఛైర్మన్:- డోంట్ వేస్ట్ టైం. ప్లీజ్, కూర్చోండి. జనార్ధన్‌రెడ్డిగారు రిప్లయ్ ఇస్తారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఒక్క నిమిషం ఇవ్వండి. వారిని కంప్లీట్ చెయ్యనివ్వండి. మైక్ ఇవ్వండి.

ఛైర్మన్:- నో. 5 నిమిషాలు టైం తీసుకున్నారు. ప్రాపర్‌గా టైం వాడుకోవాలి. మిస్‌యూజ్ చేస్తే, ఐ కాంట్ హెల్ప్.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- వారినే నోటీసు ఇవ్వమనండి. డీటెయిల్డ్‌గా ఆన్సర్ ఇస్తాను. వారు చెప్పింది నోట్ చేసుకున్నాను. యాక్షన్ తీసుకుంటాను.

11.50 ఉ. శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మంచి సజెషన్స్ ఇవ్వడం కూడా తప్పా? రిజల్యూషన్ పెట్టమన్నాము. పెట్టండి.

(అంతరాయం)

ఛైర్మన్:- చెప్పారు కదా. అక్కడికి అయిపోయింది.

(అంతరాయం)

ప్లీజ్ కన్‌క్లూడ్ చేయండి.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- సర్. ఇది చాలా ఇంపార్టెంట్. రైతులకు సంబంధించిన సమస్య. రూ. 55లు పెంచితే ఎకరానికి రూ. 1600 లు రైతు లాభపడతాడు. ఈ రోజు మన రైతు నష్టపోతున్నాడు. నార్త్ ఇండియాలో ఉండే రైతులు లాభ పడుతున్నారు. వీట్‌కి పెంచారు. ప్రధానమంత్రి అక్కడ తన ముఖ్యమంత్రులున్నారని పెంచారు. మీరేమి చేస్తున్నారో మాకు అర్థం కావడం లేదు. ఇంత సీరియస్ మ్యాటర్‌ని నవ్వులాటగా తీసుకోవడం మంచి పద్ధతి కాదు. ఎంతో మంది రైతులు మన రాష్ట్రంలో ఆత్మహత్యలు చేసుకున్నారు. ఈ విధంగా భారతదేశంలో మరెక్కడా లేదు. పత్తి రైతులు 300 మంది ఆత్మహత్యలు చేసుకున్నారు.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుల నుంచి షేమ్, షేమ్ అన్న నినాదాలు)

ఛైర్మన్:- ప్లీజ్ సిడౌన్. మంత్రిగారు మాట్లాడండి. నాయుడు గారు నేను మిమ్మల్ని ఎలౌ చేయడం లేదు. యు ఆర్ మిస్ యూజింగ్ ది టైం. కూర్చొండి.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- రైతుల విషయంలో ప్రభుత్వం ఏ చర్యలు తీసుకోవాలో ఆ చర్యలు తీసుకుంటుంది. ప్యాడీకి సపోర్ట్ ప్రైస్ ఇస్తున్నాము. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తగు విధంగా చర్యలు తీసుకుని రైతులను ఆదుకుంటాము. బి.జె.పి. ప్రభుత్వం అని బాల్‌రెడ్డిగారి వైపు చూస్తూ మాట్లాడితే, వారికి విజ్ఞప్తి చేస్తే వారికి సమాధానం చెప్పే అవకాశం ఉండదు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ముద్దుకృష్ణమ నాయుడుగారికి అవకాశం ఇవ్వండి.

(కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు తమ తమ సీట్లను వదిలి ముందుకు వచ్చారు)

ఛైర్మన్:- ఇది జీరో అవర్. ప్లీజ్ గో టు యువర్ సీట్స్.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- రైతుల గురించి మాట్లాడుతుంటే ఇది ఆషామాషీగా తీసుకుంటే ఎలా?

Chairman:- It is not necessary. You have misused the time. You cannot give speeches during Zero-Hour. NO, it is very bad. Please sit down. I have given ample time. You have misused it.

(అంతరాయం)

డాక్టర్ ఎన్. జనార్ధన్ రెడ్డి:- అధ్యక్షా, ప్రతి రోజూ వారు ఈ విధంగా గొడవ చేయడం మంచిది కాదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నడూ కూడా రైతుల గురించి పట్టించుకోలేదు. ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ గురించి కానీ, సపోర్ట్ ప్రైస్ గురించి కానీ రైతుల గురించి కానీ, వారు ఎన్నడూ ఆలోచించ లేదు. రైతులకు ఇచ్చిన యూరియా కూడా అమ్ముకుని వారికి నష్టం కలుగుచేశారు. ఇప్పుడు అనవసరంగా రాద్ధాంతం చేస్తున్నారు.

(కాంగ్రెస్ శాసనసభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్ళారు, మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేయసాగారు)

ఛైర్మన్:- మీరు ఒక విషయం అర్థం చేసుకోవాలి. మీకు జీరో అవర్‌లో టైం ఇచ్చాము. జీరో అవర్‌లో స్పీచ్ ఉండదు. వేరే రూపంలో రండి. అవకాశం వస్తుంది. జీవన్‌రెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు మీరంతా వెళ్ళి కూర్చోండి. ఇటీజ్ వెరీ బ్యాండ్. జీరో అవర్‌లో రెండు నిముషాల కంటే ఎక్కువ మాట్లాడడానికి లేదు. మీరు స్పీచ్ ఇస్తున్నారు. During Zero-Hour you cannot give speeches. Mr. Redya Naik, this is very bad. You cannot threaten the Chair. What is Zero-Hour? If you do not know Zero-Hour you please go thorugh the rules.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి:- ఇది జీరో అవర్ సర్.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- జీరో అవర్ అయితే మాత్రం రైతుల సమస్యల గురించి ప్రస్తావించకూడదా?

శ్రీ ఆర్. చంద్రశేఖర్‌రెడ్డి:- సర్ నేను తమ అనుమతితో మాట్లాడుతున్నాను. ఇది జీరో అవర్. మనకు కొన్ని కన్వెన్షన్స్ ఉన్నాయి. ఐదారుగురు సభ్యులు సభను నడపడం కరెక్టు కాదు. ఏ సభ్యుడైనా తనకు కేటాయించిన సీటులో ఉండి మాట్లాడాలి. I am protesting it. I want to go on record to protest. I want a clarification on this. Is this the procedure? Let them go to their seats. Let them go to their seats first. Is it the procedure? ఆయన ఏ రాజకీయ పార్టీ తరఫున మాట్లాడుతున్నారు? ఐ వాంట్ క్లారిఫికేషన్ ఆన్ దిస్. హౌ ఆర్ యు ఎలవింగ్? Let him sit in his seat. You must give direction on it.

శ్రీ ఎం. నర్సింలు (ఆలేరు):- ఎక్కడ కూర్చుని మాట్లాడితే ఏమయింది?

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- వుయార్ ఎం.ఎల్.ఎస్.

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి:- సీటు మారాలన్నా, వేరే మైకు కావాలన్నా మీ అనుమతి తీసుకోవాలి. యు మస్ట్ గివ్ హిమ్ డైరెక్షన్. సభ్యుడిని ఆయనకు కేటాయించిన సీటులో కూర్చోమని చెప్పండి.

ఛైర్మన్:- నాయుడుగారు మీరు కంప్లీట్ చేస్తారా? ఇంకా సమస్య క్రియేట్ చేస్తారా? ఒక్కటి గుర్తు పెట్టుకోండి. ఇష్యూ సీరియస్ అని చెప్పారు. సీరియస్ ఉన్నప్పుడు విషయం క్లుప్తంగా చెప్పి గవర్నమెంట్ నుంచి సమాధానం పొందాలి. ఇట్లా రాజకీయం చేస్తే ఇష్యూ మీద ఇంటరెస్టు లేనట్లు కనపడుతుంది. ఇమీడియట్‌గా కన్‌క్లూడ్ చేయండి. రెడ్యా నాయక్‌గారు కూర్చోండి.

శ్రీ జి. ముద్దు కృష్ణమ నాయుడు:- ఇది సీరియస్ మ్యాటర్. నార్త్ ఇండియాలో కూడా లేబర్ ఛార్జ్ పెరిగింది. ఇన్‌పుట్ ఛార్జ్ పెరిగింది. నార్త్ ఇండియాలో, వాజ్‌పాయిగారు ప్రధానమంత్రి కాబట్టి అక్కడ రు. 55 లు ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ వీట్‌కు పెంచారు. ప్యాడీకి ఇవ్వలేదు. 1998-99కి ప్రొక్యూర్‌మెంట్ పాలసీ బిగిన్ అయింది. మార్కెట్ సపోర్ట్ ప్రైస్ పెంచాలి. ఈ రోజు ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళుతున్నారు. అక్కడ స్పీకర్ పోస్టు తీసుకున్నారు. రేపు మంత్రి పోస్టు తీసుకోబోతున్నారు. ప్రజల గురించి ఏమి చేస్తున్నారు? (మైక్ తీసి వేయబడినది) మైకు ఇవ్వండి సర్. ఎందుకు కట్ చేస్తున్నారు?

(అంతరాయం)

ఛైర్మన్:- ఎగైన్ యు ఆర్ మిస్‌యూజింగ్ ది టైం. నేను ఎలా చేయడం లేదు. కూర్చోండి.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతాము. ఖచ్చితంగా దాని విషయంలో చర్య తీసుకుంటాము. లెట్ దెమ్ కమ్ ఇన్ ఎ సపరేట్ ఫారమ్. నోటీస్ ఇచ్చి డిస్కస్ చేయమనండి, డిమాండ్స్‌లో మాట్లాడమనండి. ఈ రోజు వారికి రైతుల మీద ప్రేమ పుట్టుకు వచ్చిందా? Let them come in proper form.

(ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ శాసన సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వెళ్లి ముద్దుకృష్ణమ నాయుడుగారికి అవకాశం ఇవ్వాలంటూ డిమాండ్ చేయసాగారు)

Chairman:- It is very bad. Please go to your seats. You are misusing time. I will not allow. I will not yield to pressure. Please go to your seats.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- రైతుల గురించి వారికి మాట్లాడే హక్కు లేదు సర్. మొత్తం ఫెర్టిలైజర్స్ మింగేసి రైతుల నడ్డి విరిచేసింది కాంగ్రెస్ పార్టీ.

(అంతరాయం)

ఛైర్మన్:- ఐ విల్ నాట్ గివ్ యు. మీకు తగినంత సమయం ఇవ్వబడింది. ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్. మీకిచ్చిన సమయాన్ని దుర్వినియోగం చేస్తున్నారు. నాయుడుగారు మీకు మూడు సార్లు అవకాశం ఇచ్చాను. దీసీజ్ వెరీ బ్యాడ్. మీరు సబ్జెక్టు మాట్లాడండి. సమయం ఇచ్చినా కూడా మిస్‌యూజ్ చేస్తున్నారు. రైతు సమస్యలకు సెంట్రల్‌లో మంత్రులకు ఏమి సంబంధం? You have wasted the time. If you again misuse the time I will cut the mike.

డాక్టర్ ఎన్. జనార్ధన్‌రెడ్డి:- తెలుగు దేశం వారు కాంగ్రెస్ పార్టీ వారి కంటే ఎక్కువ బాధపడుతున్నారు. రైతుల గురించి కాంగ్రెస్ పార్టీ వారు ఎన్నడూ పట్టించుకోలేదు. రైతులకిచ్చిన యూరియా కూడా అమ్ముకుని షార్టేజ్ చేశారు. ఇవన్నీ ప్రజలకు తెలియవు అనుకుంటున్నారు. రైతులను చాలా ఇబ్బందుల పాలు చేశారు. ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ విషయంలో తప్పకుండా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తప్పనిసరిగా ప్రయత్నం చేస్తాము.

(అంతరాయం)

ఛైర్మన్:- నాయుడుగారు మీకు మూడుసార్లు సమయం ఇచ్చాను. ఇష్యూ సీరియస్ అన్నారు. ఎగైన్ యు ఆర్ మిస్ యూజింగ్ ది టైం. Please be in your limits. I am warning you to be limited to the subject. Do not misuse the time.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- మా రిక్వెస్టు ఏమంటే మేము ఆంధ్రప్రదేశ్ రైతాంగం గురించి మాట్లాడుతున్నాము. కేంద్ర ప్రభుత్వం 1.4.98 నుంచి వీట్ ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ పెంచింది. ప్యాడీ ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ పెంచలేదు. ముఖ్యమంత్రిగారు ఢిల్లీకి వెళుతున్నారు, వస్తున్నారు. ఏ సమస్య గురించి పట్టించుకోవడం లేదు. 55 లక్షల ఎకరాలలో ప్యాడీ పండుతోంది. రూ. 55లు పెంచితే ఎకరానికి రూ. 1600 లు రైతుకు పెరుగుతుంది. లేనట్లయితే రూ. 800 కోట్లు ఆంధ్రప్రదేశ్ రైతాంగం నష్టపోతుంది. కానీ ఈ ప్రభుత్వం పట్టించుకోలేదు. ముఖ్యమంత్రిగారికి రైతుల మీద ఇంటరెస్టు లేదు. పత్తి రైతులు, మిర్చి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఈ రోజు ప్యాడీ రైతులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి రాబోతోంది. షుగర్‌కేన్, మామిడి, శనగ, కంది రైతులు నష్టపోయారు. ఇది మనం ఇచ్చేది కాదు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాలి. ఈ రోజు మీరు బి.జె.పి.ని సపోర్టు చేస్తున్నారు. ప్రజల కోసం ఒక మంచి పని చేయండి. స్పీకర్ పదవి తెచ్చుకున్నారు. దాని వల్ల ఒక వ్యక్తే లాభపడతారు. ప్రొక్యూర్‌మెంట్ ప్రైస్ తీసుకువస్తే మొత్తం ప్రజలు లాభపడే అంశం. కాబట్టి రిజల్యూషన్ పెట్టండి. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయండి. కేంద్ర ప్రభుత్వంలో వాజ్‌పాయి గారున్నారని నార్త్ ఇండియాలో వీట్‌కి పెంచారు. సౌత్ ఇండియాని నెగ్లెక్టు చేస్తారా? షుగర్ కేన్ రైతులకు ఇంకా బకాయిలు చెల్లించవలసి ఉంది. షుగర్ కేన్‌కు సపోర్టు ప్రైస్ ఇస్తామని ముఖ్యమంత్రిగారు ఎలక్షన్స్ అప్పుడు చెప్పారు. ఇవన్నీ ఏమీ చేయలేదు. జనార్ధన్‌రెడ్డిగారికి, చంద్రశేఖర్ రెడ్డిగారికి ఈ అసెంబ్లీ ప్రొసీడింగ్స్‌లో అనుభవం తక్కువ.

(అంతరాయం)

12.00 మ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్ సర్, ప్రధానమంత్రి గురించి ఎందుకు మాట్లాడుతారు? మా పార్టీ పేరు తీశారు కాబట్టి నాకు అవకాశం యివ్వండి.

(అంతరాయం)

శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- విద్యాధరరావుగారు, చంద్రబాబునాయుడుగారు మేమంతాకూడా పని చేశాము. జీరో అవర్‌లో గంటల తరబడి చర్చ చేసుకున్న ఆనవాయితీ కూడా ఈ అసెంబ్లీలో వున్నది. అందరం చూశాము. ఈ రోజు మాకు నేర్పవద్దు. 15 సంవత్సరాల నుంచీ శాసనసభ్యులుగా వున్నాము. వారు చెప్పింది నేర్చుకోడానికి మేము ఇక్కడ లేము. శాసనసభలో ఎలా నడుచుకోవాలన్నది మాకు తెలుసు. ఎన్. జనార్ధన్‌రెడ్డి, మరియు చంద్రశేఖర్‌రెడ్డిల నుంచి నేర్చుకోవలసిన పని లేదు. విద్యాధరరావుగారు, మాధవరెడ్డిగారు, అశోకగజపతిరాజుగారు ఏమీ చేశారో అంతా తెలుసు. కాబట్టి ఈ రోజు రిజల్యూషన్‌ను పాస్ చేయవలసిందిగా మేము డిమాండ్ చేస్తున్నాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, ....

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- స్పీకర్ సర్....

ఛైర్మన్:- బాల్‌రెడ్డిగారు కూర్చోండి. మీ పేరు ఎత్తలేదు. పార్టీతో సంబంధం లేదు. దయచేసి కూర్చోండి. మీరు ఎప్పుడయినా మాట్లాడవచ్చు. మీకు అవకాశం వస్తుంది. ఒక్కరే సభ్యులు వున్నారు. మొత్తం మీరే మాట్లాడవచ్చు. విద్యాధరరావుగారు మాట్లాడండి.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- మా పార్టీ పేరు తెచ్చారు. ప్రధానమంత్రి పేరు తెచ్చారు. ప్రధానమంత్రికి పక్షపాతం అన్నారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, నేను మాట్లాడిన తరువాత అవకాశం యివ్వండి. ముద్దుకృష్ణమనాయుడుగారు సుధీర్ఘంగా వ్యవసాయ రంగంలో అన్ని పంటల గురించి మాట్లాడారు. దయచేసి నేను చెప్పేది ఒక్కటే వారు 'భుజాలు తడుముకోకుండా' ఓపికతో వినాలని కోరుతున్నాను. సపోర్ట్ ప్రైస్ గురించి మాట్లాడుతూ బి.జె.పి. గవర్నమెంట్, బి.జె.పి. గవర్నమెంట్ అని చెప్పారు. గోధుమలకు రూ. 60 లు అదనంగా బోనస్ ఇచ్చారన్నారు. ఈనాడు దక్షిణాది రాష్ట్రాలలో ధాన్యం పండుతుంది. మన రాష్ట్రంలో నష్ట పోతున్న రైతుల గురించి ప్రొక్యూర్‌మెంట్ పాలసీలో అదనంగా మినిమమ్ సపోర్ట్ ప్రైస్ పెంచలేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నదని అడుగుతున్నారు. ఒక్కటే ముద్దు కృష్ణమ నాయుడుగారు ముఖ్యంగా తెలుసుకోవలసిన విషయం వున్నది. ఈనాడు క్రొత్త పరిచయాలు అయ్యాయని ఆవేదనతో మాట్లాడితే ప్రయోజనం లేదు. బి.జె.పి. గవర్నమెంట్ మార్చి నెలలో ఏర్పడింది. మరి మినిమమ్ సపోర్ట్ అగ్రికల్చర్ ప్రైస్‌లు నిర్ణయం చేసింది ఎప్పుడో వారు తెలుసుకోవాలి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, ...

శ్రీ కె. విద్యాధరరావు:- కూర్చోవయ్యా, అధ్యక్షా. ఈనాడు రాష్ట్ర రైతాంగం యొక్క శ్రేయస్సు కోరి మొట్టమొదటిసారిగా కేంద్ర ప్రభుత్వం అగ్రికల్చర్ సపోర్ట్ ప్రైస్ మీద నిర్ణయం చేసేప్పుడు కేవలం ఒకటి, రెండు రాష్ట్రాలలో సంప్రదించి వేయడం సరైనది కాదు. ఉదాహరణకు పత్తికి కేవలం రూ. 1350 లు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇచ్చారు. ఔట్‌డేటెడ్ మెథడ్‌లో కేవలం ఒకటి, రెండు రాష్ట్రాలలో సంప్రదించి డిసైడ్ చేయడం న్యాయం కాదు. కనీసం రూ. 2350 లు మినిమమ్ సపోర్ట్ ప్రైస్ పత్తికి వుండాలని కేంద్రానికి వ్రాసింది ఈ రాష్ట్రప్రభుత్వ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారే అని గౌరవంగా, సవినయంగా మనవిచేస్తున్నాను. వారు ఇవ్వకపోగా ఈ రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మొట్టమొదటిసారిగా మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇచ్చి కొనుగోలు చేసింది. ఈనాడు జీవన్‌రెడ్డిగారు, రెడ్యానాయక్‌గారు మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు 'చెవిటి వాడి ముందు శంఖం ఊదినట్లు' ఎన్.పి.కె. ఫెర్టిలైజర్స్

మరియు హొటాషియం మీద విపరీతంగా ధర పెంచడం మూలాన ఈనాడు వ్యవసాయానికి భూములు పనికిరాకుండా చౌడు తేలి దెబ్బతిన్నాయి. అందువేత కాంప్లెక్స్ ఫెర్టిలైజర్ ధర తగ్గించలేని పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రిగా వున్నప్పుడే పదే, పదే చెప్పినా పట్టించుకోలేదు. కానీ మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారికి అవకాశం వచ్చినప్పుడు యునైటెడ్ ఫ్రంట్ గవర్నమెంట్‌తో చెప్పి ఆనాడు టన్నుకు రూ.1000 లు సబ్సిడీ ఇప్పించిన సందర్భం వున్నది. అదేవిధంగా ఈనాడు రాష్ట్ర రైతాంగం అన్ని విధాల దెబ్బతిన్నారనే ఉద్దేశ్యంతో మొట్టమొదటిసారిగా స్పందించి భారత దేశంలో ఏనాడు రాయితీ యివ్వని విధంగా ఆర్.బి.ఐ.ని ఒప్పించి ఒకసారి పంట నష్టపోయినప్పటికి కూడా రెండు సంవత్సరాల మారిటోరియంతో ఏడు సంవత్సరాలు రీషెడ్యూల్ తొమ్మిది సంవత్సరాలకు సన్నకారు, చిన్నకారు రైతాంగానికి పీనల్ ఇంట్రెస్టు రద్దు ఇవన్నీ ఇంప్లిమెంట్ చేసే దానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు రైతుల కోసం ఆర్.బి.ఐ. ద్వారా అవకాశం పొందడం జరిగింది. ఆదేశాలు జారీ చేయవలసి వున్నది. రైతుల శ్రేయస్సు కోరి రూ. 62 కోట్లు ఒకే విడత రిలీజ్ చేసి విత్తనాలకు కానీ, పంట నష్టానికి రాయితీ ఇచ్చిన సందర్భాలు గతంలో ఏనాడయినా వున్నాయా? ఈనాడు ముద్దుకృష్ణమ నాయుడుగారు క్రొత్త పరిచయాలతో ఆందోళన చెందినంత మాత్రాన ప్రయోజనం లేదు. 'పచ్చ కామెర్లు వచ్చిన వాడికి దేశం అంతా పచ్చగా కనబడు తున్నట్లు' మాట్లాడితే లాభం వుండదు. రైతాంగానికి ఈ ప్రభుత్వం చేసినంతగా గతంలో ఏనాడు ఏ ప్రభుత్వం చేయలేదు. ఇక ధరల విషయానికి వస్తే గత సంవత్సరం పంజాబు రైతులు ఆందోళన చేస్తే గోధుమలు క్వింటాలుకు రు. 60 లు బోనస్ ఇచ్చారని, అదే విధంగా ధాన్యానికి యివ్వాలని మన ముఖ్యమంత్రిగారు గతంలో వ్రాయడం జరిగింది. ఈనాడు కూడా అదనంగా ధాన్యం ధర పెంచాలని పోరాటం జరుగుతున్నది. మినిమం సపోర్టు ప్రైస్ పెంచలేదని అన్నారు. వాస్తవం కాదు. పెంచడం జరిగింది. నేను ముద్దు కృష్ణమ నాయుడుగారికి, మిత్రులు కాంగ్రెస్ సోదరులకు మనవిచేయదలచుకున్నాను. మొట్టమొదటిసారిగా రాష్ట్రానికి ఈనాడు ఎఫ్.సి.ఐ. ప్రొక్యూర్‌మెంట్‌లో ఎగ్జంప్షన్ ఇచ్చి స్టాండర్డ్ రిలాగ్జేషన్ ఇస్తున్నాము. ధాన్యం దెబ్బతిన్నదని, రంగు మార్పిడి వచ్చిందని రిలాగ్జేషన్ ఇచ్చి ప్రొక్యూర్‌మెంట్ చేస్తున్నాము. గతంలో ఇలా ఏనాడయినా చేశారా అని అడుగుతున్నాను. గతంలో కాంగ్రెస్ వారు పట్టించుకున్నారా అని అడుగుతున్నాను. మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు చేసిన కృషి వలన ఈనాడు అనేక రకాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతున్నది. అదే గాకుండా మన రాష్ట్రంలో 45 లక్షల టన్నుల బియ్యం సేకరిస్తున్నాము. ఈ రాష్ట్ర అభివృద్ధికి, డెవలప్‌మెంట్ సెస్ పేరుతో 145 కోట్ల రూపాయలు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావడం జరిగింది. ఈనాడు అదనంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పొందుతున్నది. మరి ఇది ఏనాడయినా కాంగ్రెస్ పార్టీ వారు పట్టించుకున్నారా? ఎన్ని సంవత్సరాలు ఆంధ్ర రాష్ట్రానికి బియ్యం సేకరించి సప్లయ్ చేయడం జరిగింది? ఏనాడు పట్టించుకోలేదు. ఇవాళ 'గుమ్మడికాయల దొంగ అంటే బుజాలు తడుముకుంటున్నారు'. ఈ రాష్ట్ర రైతాంగం అభివృద్ధి కోసం ఈ ప్రభుత్వం సర్వదా కృషి చేస్తున్నది. ముఖ్యమంత్రిగారు ఎప్పుడయినా స్పందించి ఆదుకోవడం జరుగుతుంది. రైతాంగానికి న్యాయం చేయడం ఈ ప్రభుత్వ ధ్యేయం అని గౌరవ సభ్యులకు సవినయంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

12.10 మ. శ్రీ బద్దం బాల్‌రెడ్డి.- అధ్యక్షా, నాకు అవకాశం యివ్వండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ప్యాడీ విషయం చెప్పమనండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:- విద్యాధరరావుగారు, వారి గవర్నమెంట్‌కు ఏదయినా యిబ్బంది వస్తే, గట్టిగా అర్గ్యూ చేస్తే ఫరవాలేదు. వారు కష్టపడుతున్నందుకు అభినందిస్తున్నాను. ఇష్యూ ఏమిటంటే గోధుమల విషయంలో రూ. 50 బోనస్ యిచ్చారు. ప్యాడీకి సంబంధించి ఎంత సంపాదించడానికి అవకాశం వుంటే అంత సంపాదిస్తే వుయ్ విల్ బీ హ్యాపీ. అందరము కలిసి రిజొల్యూషన్ పాస్ చేసి, కేంద్రానికి పంపించి ప్యాడీ ప్రైస్ పెంచే విషయంలో ప్రయత్నం చేద్దాము. దానికి మంత్రిగారు ఆన్సర్ చేస్తే వుయ్ విల్ బీ హ్యాపీ. మేము కూడా కోఆపరేట్ చేస్తాము.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, This Government has already addressed the Government of India that they have given a bonus for wheat procurement - అదేవిధంగా రైస్ పూల్‌కి మేక్సిమం కంట్రిబ్యూషన్ ఆంధ్రప్రదేశ్ నుండి వస్తుంది కాబట్టి ఆంధ్ర రైతాంగానికి బోనస్ యివ్వాలని, ముఖ్యమంత్రిగారు కేంద్రానికి అప్పీలు చేసిన విషయం తమ దృష్టికి తీసుకు వస్తున్నాను. హౌసులో యూనానిమస్ రిజొల్యూషన్ పాస్ చేయడానికి నాకు అభ్యంతరం లేదు. రిజొల్యూషన్ ప్రవేశపెడతాము. We are prepared for it. జీరో అవర్‌లో రెయిజ్ చేసిన యిష్యూకి పూర్తి సమాధానం కావాలంటే సాధ్యం కాదు. ఎగ్రికల్చర్ డిమాండ్ మీద చర్చ వచ్చినప్పుడు అన్ని పాయింట్స్‌కు స్టాటిస్టికల్‌గా సమాధానం చెబుతానని తమ ద్వారా గౌరవ సభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, చిన్న సబ్‌మిషన్.

ఛైర్మన్:- రిజొల్యూషన్ చేస్తామన్నారు కదా. ఇంకా ఎందుకు బాధ?

శ్రీ పి. అశోక గజపతిరాజు:- అధ్యక్షా,....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అవకాశం నాకు యిచ్చారా, లేక అశోక గజపతిరాజుగారికి యిచ్చారా?

ఛైర్మన్:- వారు మంత్రిగారు కదా, ముందు వారిని మాట్లాడనీయండి.

Sri P. Ashok Gajapathi Raju:- One submission to the Chair, The convention states that the Zero Houf is meant for a mention. It is not a debate or seeking clarifications from others. ఇప్పుడు జీరో అవర్ ఎలా మారిందంటే, ఒక డిబేట్ లాగా మారింది. First of all, it is not for one member to quantify what another member

says. There is nothing for quantifying or qualifying it. ఇవన్నీ జరుగుతూ వున్నాయి. It does not speak well of the Zero Hour. Zero Hour is a mention. If a member requires a reply, he can come in any other form. If he requires a resolution, he can give a notice for resolution also. Nobody says 'no' to that. We have to follow some procedure. If we do not follow any procedure, we are going to make a mockery of this Assembly. This is what I am trying to bring to your notice, Sir.

ఛైర్మన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీ సబ్‌మిషన్ ఏమిటో చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, అశోక గజపతిరాజుగారు అక్కడ కూర్చొని నీతులు చెబుతున్నారు. వారు యిక్కడ, ప్రతిపక్షంలో వున్నప్పుడు - విద్యాధరరావు, చంద్రబాబునాయుడు తదితరులు - వైట్ పేపర్ తెచ్చి జీవో అని చెప్పి, జ్యుడిషియల్ ఎంక్వయిరీ కావాలని పట్టుపట్టిన రోజులు వున్నాయి. కావాలంటే అడగండి. ఆ రోజులను వారు మరచిపోయారు.

శ్రీ కె. విద్యాధరరావు:- అది రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు సంబంధించిన జీవో. వాళ్ళు చివరకు విత్‌డ్రా చేసుకున్నారు. అవునో, కాదో జనార్ధన్‌రెడ్డిగారిని చెప్పమనండి.

ఛైర్మన్:- జనార్ధన్‌రెడ్డిగారూ, మీరు మెన్షన్ చేయదలచుకున్నదేదో జస్ట్ మెన్షన్ చేయండి.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, is this House to discuss Ashok Gajapathi Raju's behaviour? I don't understand. Ashok Gajapathi Raju is only a normal mortal. Even Sri Vidayadhar Rao has pointed out what is the G.O. that they withdrew. That G.O. restricted the taxation to a few businessmen. That level of corruption was pointed out by us here. అధ్యక్షా, అది తప్పుపడితే ఎలా? మేము ఏమి అన్నాము? We have to save public money here. We are wasting public money here. There is a world of difference, Sir. ఇదీ ఏమి ప్రాక్టీసు? Is the Zero Hour to discuss the behaviour of Ashok Gajapathi Raju?

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఇంతకుమునుపు యిక్కడ వున్నప్పుడు ఒకరకంగా, అక్కడ వుండి మరొక రకంగా మాట్లాడుతున్నారు. యిది ఏమి పద్ధతి?

ఛైర్మన్:- ప్లీజ్, సబ్జెక్ట్‌లోకి రండి.

శ్రీ పి. అశోకగజపతిరాజు:- జీరో అవర్‌లో వారు అవాస్తవాలు చెబుతున్నారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- వారి ప్రభుత్వం అవినీతితో నిండి వున్నది.

Sri. P. Ashok Gajapathi Raju:- Is this the way to behave? Are we going to run the House like this, Sir? If this is what they are going to do, I will be forced to move a closure motion. We cannot waste the people' money like this.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ప్లీజ్, కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ ప్రభుత్వం అవినీతితో నిండిపోయింది.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- వాట్ ఈజ్ యువర్ మెన్షన్? చెప్పండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా పార్టీ తరఫున ముద్దుకృష్ణమ నాయుడుగారు మాట్లాడడం జరిగింది. గోధుమ దర పెంచారు. ప్యాడీ ధరను కూడా పెంచవలసి వుంది. ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు ఆత్మహత్యలకు గురి అవుతూ వున్నారు. పత్తి రైతులు కానీయండి ...

ఛైర్మన్:- అది యిస్యూ కాదు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- మా పార్టీ తరఫున రిజొల్యూషన్ సమర్పిస్తాము. రిజొల్యూషన్ విషయం విద్యాధరరావుగారు కూడా ఒప్పుకున్నారు. అందుకు ధన్యవాదాలు. రిజొల్యూషన్ మూవ్ చేయమనండి.

శ్రీ కె. విద్యాధరరావు:- జీరో అవర్‌లో వారు సమస్యను లేవనెత్తి సమాధానం యిప్పుడే కావాలని కోరడం న్యాయం కాదు. ముద్దు కృష్ణమనాయుడు క్రొత్త పాత్ర కాబట్టి, అలా మాట్లాడారు.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ముఖ్యమంత్రి కూడా యిక్కడి నుండి అక్కడికి వెళ్ళిన వారే.

(ఇంటరప్షన్స్)

ఛైర్మన్:- ప్లీజ్, కూర్చోండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- 33 శాతం కాంగ్రెస్ రక్తం తనలోవుందని ముఖ్యమంత్రి చెప్పారు ఇప్పుడు బిజెపి రక్తం ఎంత వుందో చెప్పమనండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, ఒక సబ్‌మిషన్. మన ప్రధాని వాజ్‌పాయిగారి పేరు లేవనెత్తడం, వారిప్పైన అపవాదు వేయడం జరుగుతోంది. సదుద్దేశంతోనే అంటున్నారని నేను భావిస్తున్నాను. ఉత్తర హిందూస్థాన్‌లో ఎక్కువగా గోధుమలు తింటారు కాబట్టి రూ. 55 బోనస్ యిచ్చారు. దక్షిణ ప్రాంతంలో రైతులకు ప్యాడీ మీద బోనస్ యివ్వడం లేదు. మద్దతు ధర పెంచడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది? మా పార్టీ తరఫున మా నాయకుడు, సిటీ యంపి మరియు స్టేట్ మంత్రి అయిన శ్రీ బండారు దత్తాత్రేయ, ఆల్ ఇండియా జనరల్ సెక్రటరీ వెంకయ్యనాయుడుగారు కర్నాటక నుండి మంత్రులు అయిన వారు అందరం కలిసి సెంట్రల్ ఎగ్రికల్చర్ మినిస్టర్‌గారి దగ్గరకు వెళ్ళినాము. రైతుల ఆత్మహత్యల విషయం, గిట్టుబాటు ధర విషయం మాట్లాడి, మన రాష్ట్రాన్ని సందర్శించవలసిందిగా కోరాము.

(బెల్)

చెప్పేది వినండి సర్. గోధుమలకు రు. 55 యిచ్చారు. ప్యాడీ ధర కూడా పెంచమనండి. ప్రధానమంత్రిప్పై నిందారోపణలు చేయవద్దని కోరుతున్నాను. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకు దేశ సమగ్రతను, సౌభాగ్యాన్ని మా పార్టీ తీర్చిదిద్దుతోంది. ఈ దేశాన్ని అన్నపూర్ణగా, సశ్యశ్యామలం చేయడానికి బిజెపి కంకణం కట్టుకుంది. అడిగితే తప్ప అమ్మ కూడా అన్నం పెట్టదు. ప్రభుత్వం తీర్మానం చేస్తే అందరం కలిసికట్టుగా పాస్ చేసి పంపుదాము. ప్రభుత్వం ముందుకు రావాలి.

శ్రీ వై. కిష్టారెడ్డి:- అధ్యక్షా,....

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, the last two hours are to be given for non-official business. As it is we are crossing the time.

Chairman:- We will take it up.

(Interruptions from Sri M.A. Gafoor)

Gafoor Garu, everybody is wasting time. What can I do? Now Kista Reddy garu...

శ్రీ ఎం.ఎ. గఫూర్ (కర్నూలు):- అధ్యక్షా, ఇది ఏమిటి? మాకు అవకాశం యివ్వాలి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, రిజొల్యూషన్ పెడతారో, లేదో చెప్పమనండి.

12.20 మ. శ్రీ జి. ముద్దు కృష్ణమనాయుడు:- సార్, రిజొల్యూషన్ పెడతారా చెప్పమనండి.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, పెట్టమనండి. లేకపోతే మేము ప్రొటెస్టు చేస్తాం.

శ్రీ వై. కిష్టారెడ్డి:- అధ్యక్షా, త్రాగేందుకు నీరు లేక ....

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- సార్, ప్రొటెస్టు చేస్తాం. ఒకసారి అవకాశం ఇవ్వండి.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తమ తమ స్థానాలు వదిలి వెల్ దగ్గరకు వచ్చి రిజొల్యూషన్ పెట్టవలసిందిగా కోరారు)

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- ప్రొటెస్టు చేయడానికి కూడ అవకాశం ఇవ్వకపోతే ఎట్లా? తీర్మానం అయినా పెట్టండి లేదా, ప్రొటెస్టు చేయడానికి అయినా అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. విద్యాధరరావు:- సార్, జీరో అవర్‌లో రేయిజ్ చేసి, రిజొల్యూషన్ కావాలని అడగడం మన రూల్స్‌కు విరుద్ధం. నేను తప్పకుండా తగిన సమయంలో, పద్ధతిలో రేపు ప్రవేశపెడతాను. అంతేగాని, జీరో అవర్‌లో రెయిజ్ చేసిన దానికి సమాధానం కావాలని, తీర్మానం పెట్టాలని పట్టుపట్టడం పద్ధతి కాదు. జనార్ధన్‌రెడ్డిగారు కొంచెం అర్థం చేసుకోండి. ఒక ఇండిపెండెంట్ మెంబర్ రేయిజ్ చేస్తే, దానిని పట్టుకొని రిజొల్యూషన్ పాస్ చేయాలని చెప్పడం భావ్యం కాదు.

(కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు తిరిగి తమ స్థానాల వద్దకు వెళ్ళారు)

శ్రీ వై. కిష్టారెడ్డి (కల్వకుర్తి):- అధ్యక్షా, త్రాగే నీరు లేక బాధపడుతున్న ప్రజానీకానికి వెంటనే త్రాగునీటి సౌకర్యం కల్పించవలసిన ప్రధానమైన సమస్య ఇది. మీకు తెలుసు, మన మహబూబ్‌నగర్ జిల్లాలో మార్చి నెలలోనే జిల్లా కలెక్టరు, ఎం.డి.ఓ., ఎం.ఆర్.ఓ.లు, ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారులతో మాట్లాడి, వారు నుండి సమాచారం తెప్పించుకొని, డివిజన్ లెవెల్‌లో సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రజా ప్రతినిధులతో మంచి నీటి సమస్య గురించి వెంటనే నిధులు విడుదల చేయవలసిందిగా కోరడం జరిగింది. మంచి నీటి ఎద్దడిని తొలగించి ఇబ్బంది లేకుండా మంచినీరు అందిస్తామని, దానికి ఎన్ని నిధులు అయినా ఖర్చు చేస్తుందని ప్రభుత్వం ప్రకటించడం జరిగింది. కాబట్టి దయచేసి వెంటనే ఆర్.డబ్ల్యు.ఎస్. అధికారుల నుండి సమాచారం తెప్పించుకొని, దాని ప్రకారం బోర్సు డ్రిల్ చేయడానికి గాను, అవసరమైన చోట మెయిన్టెనెన్స్ వేయడానికి గాను నిధులు మంజూరు

చేయవలసిందిగా కోరుతున్నాను. నా నియోజకవర్గంలో 280 గిరిజన గ్రామాలున్నాయి. అక్కడి ప్రజలు మంచినీటికి చాలా ఇబ్బందిపడుతున్నారు. రోజు రోజుకు బోర్లు ఎండి పోతున్నాయి. నీటిమట్టం తగ్గిపోతున్నది. అనేక చోట్ల ఆర్.డబ్ల్యు.ఎస్. స్కీమ్స్ అసంపూర్తిగా ఉండిపోయాయి. వాటిని పూర్తి చేయడానికి గాను నిధులు మంజూరు చేసి, కనీసం మంచినీటి సౌకర్యం కల్పించి, ప్రజల్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

డాక్టర్ కోడెల శివప్రసాదరావు:- గతంలో కూడ సభ్యులు వేసవి కాలంలో మంచి నీటి కొరత గురించి చెప్పినప్పుడు సమాధానం చెప్పాను. ఇప్పుడు కూడా గౌరవ సభ్యులు మంచినీటి సమస్య గురించి చెప్పారు. మంచినీటి సమస్య తీర్చేందుకు నిధుల కొరత లేదు. అక్కడి కలెక్టరుతో, ఇంజనీర్స్‌తో ఎప్పటికప్పుడు నేను మాట్లాడి, మానిటర్ చేస్తున్నాను. ఏదైన, ఎక్కడైనా మంచినీరు దొరకని ప్రాంతాల గురించి స్పెసిఫిక్‌గా ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తే, తప్పకుండా మంచినీటి సౌకర్యం కల్పిస్తామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- సార్, నిన్న మా పార్టీ తరఫున మా ట్రేడ్ యూనియన్ లీడర్స్ రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని అంశాల మీద డిమాండ్ చేస్తూ ఆందోళన చేశారు. మేము కూడా ఇక్కడ అనేక విషయాల అమలు విషయంలో రాష్ట్ర విధానాలతో విభేదిస్తున్నాం – ప్రధానంగా పరిశ్రమల మూసివేత, లేఆఫ్‌లు, రిట్రెంచ్‌మెంట్స్, ప్రభుత్వ రంగాన్ని ప్రయివేట్ రంగంగా మార్చడం, కనీస వేతనాల అమలు మొదలైన అంశాల మీద మేము చాలాసార్లు ప్రొటెస్టు చేశాం. మమ్మల్ని బలవంతంగా బయటకు పంపి చట్టాలు చేసుకున్నారు. సరే అది వేరే విషయం. సార్, ఈ డిమాండ్స్ మీద నిన్న మా నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ల కార్యాలయాల వద్ద పికెటింగ్ చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ యొక్క ప్రొటెస్టు చేసే హక్కు వుంది. నిన్న మరి ఈ ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకొందో తెలియదు కాని, చాలా జిల్లాల్లో మహిళలని కూడ చూడకుండా వివక్షత లేకుండా దారుణంగా లాఠీఛార్జీలు చేయడం, మగ పోలీసులతో కొట్టించడం జరిగింది. దారుణమైనటువంటి విషయం ఏమిటంటే, సరే అరెస్టు చేశారు, కాని సెక్షన్ 151 క్రింద కేసులు పెట్టారు. ఇక్కడ కూర్చున్న మంత్రిగారిని, ప్రభుత్వాన్ని అడుగుతున్నాను – వీళ్ళు కూడ ఆ రకమైన ఏజిటేషన్స్‌ను గతంలో చేశారు. కాని నిన్న కర్నూలు జిల్లా కలెక్టరే స్వయంగా ఒక కంప్లయినెంట్‌గా మారి కంప్లయింట్ ఇచ్చి మా పార్టీ నాయకులందరినీ జైలులో పెట్టించడం జరిగింది. కార్మికులు నోరు విప్పకూడదు, విప్పితే మాడు పగులగొడతామనే పద్ధతిలో ప్రభుత్వం వ్యవహరించడం ఏమి న్యాయం అధ్యక్షా? ఇది ఏ రకమైన పద్ధతి? అది ప్రజాస్వామ్యంలో చెల్లుతుందా? ఇందులో కలెక్టరుకు అసలు సంబంధం లేదు. వారు కలెక్టరేట్ ముందు చేయలేదు. బయట రోడ్డు మీద చేస్తున్నారు. జిల్లాలో కమ్యూనిస్టులు ఎక్కువ అయిపోతున్నారనే ఉద్దేశ్యంతో కలెక్టరు కేసులు పెట్టడం జరిగింది. దయచేసి ప్రభుత్వం ఆలోచించి, కేసులన్నింటిని ఎత్తివేయాలని కోరుతున్నాను. వెంటనే ప్రభుత్వం స్పందించి, ఆ కలెక్టరు మీద యాక్షన్ తీసుకోవాలి.

Sri P. Ashok Gajapathi Raju:- Sir, before I respond, I would like to know what it is. Is it a Zero Hour mention? What exactly is this? Under what rule? If I know it, then accordingly I can respond, Sir.

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చామండి.

Sri P. Ashok Gajapathi Raju:- Under what rule? If I know it, accordingly I can respond.

Chairman:- Everybody is just not mentioning, but giving speech. That is the problem. They do not know what exactly Zero Hour is.

Sri P. Ashok Gajapathi Raju:- There is no such thing as special mention in our rules.

Chairman:- Hon'ble Speaker gave permission.

శ్రీ పి. రామయ్య:- స్పీకర్‌గారు ఇచ్చిన తరువాత ఏమిటండీ?

Sri P. Ashok Gajapathi Raju:- If Hon'ble Speaker gave permission to mention something, they mentioned it and we have made note of it. We are not anti-labour. We are for labour. We respect democratic practices. We have respect for all the political parties and their leaders. We have also respect for the law of the land; nobody is above the law. Appropriate action will be taken at appropriate time.

(సి.పి.ఎం. పార్టీ గౌరవ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ ఎం.ఎ. గఫూర్:- మీరు యాంటీ లేబర్, ఏమి సమాధానం చెపుతారండీ?

ఛైర్మన్:- జీరో అవర్‌లో సమాధానం రాదండి. వారి దగ్గర జవాబు ఉంటే చెపుతారు లేకపోతే ఇవ్వరు. You cannot demand. That is the procedure. You can come in another form.

Now I have to make an announcement.

ప్రకటన

శ్రీ జక్కా వెంకయ్య అరెస్టు మరియు విడుదల గురించి

12.30 మ. Chairman:- I am to announce to the House that Sri Jakka Venkaiah, M.L.A. was arrested under Section 151 Cr.P.C. at Nellore on 16.4.1998 while he was participating in picketing at Collectorate, Nellore in protest against the Government's move to privatise the State Undertakings and demanding implementation of Minimum Wages Act, scrapping of casual labour contract system etc., He was released on bail immediately on the same day.

1998-99 సంవత్సరానికి వార్షిక ఆదాయ వ్యయపట్టిక
గ్రాంట్ల కొరకు అభ్యర్థన - (తొమ్మిదవ రోజు)

Sri P. Ashok Gajapathi Raju (Deputising the Chief Minister):- Sir, with your permission I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 29,38,38,000/- under Demand No. LII - Minority Welfare."

Sri Kadiam Srihari:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 449,98,38,000/- under Demand No. XXIV - Social Welfare."

Sri P. Ashok Gajapathi Raju (Deputising the Minister for Woman, Child Welfare and Cultural Affairs):- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 235,04,08,000/- under Demand No. XXVII - Woman and Child Welfare."

Sri Yella Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. Rs. 158,22,49,000/- under Demand No. VIII - Backward Classes Welfare."

Sri G. Nagesh:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 240,97,36,000/- under Demand No. XXV - Tribal Welfare."

"That the Government be granted a sum not exceeding Rs. 158,08,57,000/- under Demand No. XXVI - Tribal Sub-Plan."

Chairman:- Demands moved. Cut motions are deemed to have been moved.

DEMAND No. XXIV - SOCIAL WELFARE

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

సాంఘిక సంక్షేమ హాస్టళ్లను రద్దుచేయాలని ప్రభుత్వం యోచిస్తున్నందున నిరసనగా

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఎస్.సి, ఎస్.టి, బి.సి హాస్టల్స్‌లలో సరియైన ఆహారం సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఎస్.సి, ఎస్.టి, బి.సి వారిపై దాడులు జరుగుతున్న ప్రభుత్వం పట్టించుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

దొంగ కులధృవపత్రాలతో ఇతరులు ఉన్నత ఉద్యోగాలలో ఉన్నారని ప్రభుత్వానికి తెలిసినా వారిపై చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఎస్.సి. హాస్టల్స్‌ని మూసివేయాలన్న ప్రభుత్వ నిర్ణయానికి నిరసిస్తూ.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, దుస్తులు మొదలగునవి ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

అంబేద్కర్ విగ్రహాలను అవమానపరచిన వారిపై తగిన చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

For not developing the lands of the S.Cs.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

For not acquiring House sites to all the S.Cs.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

వికలాంగులకు కావలసిన సదుపాయాలు సమకుర్చని ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

Sri P. Ramaiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్స్ అండ్ హోమియోపతిలో ఎస్.సి. బ్యాక్‌లాగ్ డాక్టర పోస్టులను నింపమని ప్రభుత్వానికి అనేకమార్లు గుర్తు చేసినప్పటికి ఆ విజ్ఞప్తులను కనీసం పరిశీలించనందుకు నిరసనగా.

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండజిల్లాలో సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌లో పనిచేయని పార్ట్‌టైం స్వీపర్స్‌కు తప్పుడు బిల్లులు చేస్తూ ప్రభుత్వానికి నష్టం కల్గచేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండలోని ప్రభుత్వ నాగార్జున డిగ్రీ కళాశాల ఆవరణలోయున్న ఎస్.సి. హాస్టల్ పెంటయ్య మెమోరియల్ బిల్డింగ్స్ రిపేరు లేక విద్యార్థులకు ఇబ్బందులు జరుగుచున్నా అధికారులు శ్రద్ధ తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండలోని సాంఘిక సంక్షేమ హాస్టల్స్ పక్కా భవనములు లేక గాలి, వెలుతురు లేని ప్రయివేటు బిల్డింగ్స్‌లో హాస్టల్ విద్యార్థులు ఇబ్బందులు పడుచున్నా ప్రభుత్వం శాశ్వత హాస్టల్ భవనములు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని యస్.సి. వారికి వ్యవసాయ బోర్‌వెల్స్‌కు విద్యుత్ సరఫరా కాక వారికి ఉపాధి లేకుండాపోయినందుకు నేటికి ప్రభుత్వం చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండలో బాలికల రెసిడెన్షియల్ పాఠశాల మంజూరి ప్రతిపాదన ప్రభుత్వము వద్ద పెండింగ్‌వుండి చాలాకాలంగా మంజూరి చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

నల్లగొండలో అంబేద్కర్ కల్చరల్ సెంటర్ నిర్మాణమునకు ముఖ్యమంత్రిచే శంఖు స్థాపన చేసి రెండు సంవత్సరాలు అయినా నేటికి నిర్మాణపనులు ప్రారంభించనందుకు నిరసనగా.

Sri D. China Mallaiah:- Sir. I beg to move.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్ నాయీబ్రాహ్మణ వృత్తి అభివృద్ధికి తగిన సదుపాయాలు కల్పించబడుట లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రజకులకు దోబీఘాట్స్ నిర్మాణములో అనేక జిల్లాలలో నిర్మించినవి ఉపయోగపడుట లేనందుకు సగము నిర్మించి వదిలివేసినందులకు ప్రభుత్వ నిర్లక్ష్యముకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరము మండలములో ప్రభుత్వ బాలుర వసతి భవనము (యస్.సి)లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, స్నానాలగదులు పరిశుభ్రముగా లేనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మహేశ్వరము మండలము హెడ్‌క్వార్టరులో బాలికల వసతి గృహము (యస్.సి)లో నీటిసరఫరా కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా సోషల్ వెల్ఫేర్ ప్రిమెట్రిక్ విద్యార్థులకు 97-98 సంవత్సరము స్కాలర్‌షిప్పులు ఆపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపటన్‌లో గురుకుల పాఠశాల విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రాహీంపటన్ నియోజకవర్గములోని యస్.సి. హాస్టల్ విద్యార్థులకు ట్రంక్ పెట్టెలు, గ్లాసులు, ప్లేట్లు సరఫరా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా మంచాల మండలము ఆరుట్ల గ్రామంలో ఉన్న బాలుర వసతి గృహము నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము, వనపర్తి గ్రామంలో ఉన్న ఎస్.సి. బాలుర వసతి గృహ నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యాచారమండలము, నక్కెర్తమేడిపల్లి గ్రామంలో ఉన్న ఎస్.సి. విద్యార్థుల వసతి గృహనిర్మాణము చేపట్టకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యస్.సి.సి.యస్.ఎల్. వారు భూమి లేని, నిరుపేద, దళిత వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ స్కీము ఆచరణలో అమలుపరచనందుకు నిరసనగా (ల్యాండ్‌పర్చేజ్‌స్కీము)

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్రము యస్.సి.సి.యస్.యల్. వారు ల్యాండ్ పర్చేజ్ స్కీమును సరళీకృతము చేయనందున రాష్ట్రములో ఉన్న దళిత వ్యవసాయ కార్మికులు ప్రభుత్వ స్కీము ద్వారా భూమిని, పొందలేక నిరుపేదలుగా మిగిలిపోవుచున్నందుకు నిరసనగా.

To reduce tne allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

రాష్ట్ర యస్.సి. కార్పొరేషన్ సంస్థ, రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపటన్ నియోజక వర్గ దళితులకు మండల కేంద్రములోనైనా యస్.సి. కమ్యూనిటి భవనము నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలో నిర్మాణంలోఉన్న హాస్టల్ పూర్తి చేయవల్సిఉన్నను ఇంకా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మంజిల్లా పాలేరు నియోజకవర్గం రిజర్వునియోజకవర్గం అట్టివోట రెసిడెన్షియల్ పాఠశాల నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నను నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మంజిల్లా ఖానాపురం హవేలిలో నిర్మాణంలోఉన్న అంబేద్కర్‌భవన్ పూర్తి చేయవల్సి ఉన్నను చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,36,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మంజిల్లా పాలేరు నియోజకవర్గంలో కమ్యూనిటీహాల్స్ నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నను నిర్మించుటకు చర్యలు తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మంజిల్లా పాలేరు నియోజకవర్గంలో సామూహిక బావులు త్రవ్వి కరెంట్ కనెక్షన్ ఇవ్వవల్సి ఉన్నను ఇంకా ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

ఖమ్మంజిల్లా నేలకొండపల్లి మండలం మంగాపురం గ్రామంలో గిరిజనుల ఆధీనంలో ఉన్న భూములకు పట్టాలు ఐ.టి.డి.ఏ. ద్వారా ఇవ్వవల్సి ఉన్నను ఇవ్వనందుకు నిరసనగా.

Sri V. Yellamanda Rao:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

వినుకొండ పట్టణములో ప్రముఖ దళిత కవి శ్రీగుర్రం జాషువాగారి గుర్తుగా జాషువా కళాప్రాంగణం ఎన్నిసార్లు అభ్యర్థించినప్పటికి కట్టనందుకు నిరసనగా.

Sri K. Anjaneyulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

విజయవాడలో అంబేద్కర్ భవన నిర్మాణానికి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

Sri Ch. Raja Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 449,98,38,000/- for Social Welfare by Rs. 100/-

వరంగల్‌జిల్లాలో యస్.సి. బి.సి.లకు జీవనధార ద్వారా మంజూరైన పేదరైతులు బావులు త్రవ్వకున్నా కరెంటు కనెక్షన్స్ ఇవ్వనందుకు నిరసనగా.

DEMAND NO. XXV - TRIBAL WELFARE

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

గిరిజన ప్రాంతాలలో ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

For not providing sufficient number of G.I. wells in Tribal areas.

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

ఆంధ్రప్రదేశ్‌లోని గిరిజన విద్యార్థులకు ప్రత్యేక గురుకుల విద్యాలయముల సంస్థను ఇంతవరకు ఏర్పాటు చేయకుండా జాప్యం చేస్తున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

ఏ.పి. వికలాంగుల కార్పొరేషన్‌లోని 407 మంది ఉద్యోగులకు రిట్రెంచ్‌మెంటు నోటీసులు యిచ్చి అక్రమముగా తొలిగిస్తున్నందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ వింగ్‌లో సుమారు 120 మంది డిప్లొమా, డిగ్రీ అర్హతలతో 10, 12 సంవత్సరాల నుండి ఎన్.ఎమ్.ఆర్. వర్కర్స్ పనిచేస్తూ, షెడ్యూల్డ్ ఏరియాలోగిరిజనుల అభివృద్ధికి కృషిచేస్తున్నా వీరి సర్వీసులను రెగ్యులర్జైజ్ చేయనందుకు నిరసనగా

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

నల్లగొండజిల్లాలో హుడా ద్వార జరిగిన కుంభకోణంలోని నిందితులను నేటివరకు ఏలాంటి చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని వికలాంగులకు ట్రైస్కికిల్స్ కొరకు వికలాంగుల సంక్షేమ కార్యాలయం ద్వారా ఇవ్వమని దరఖాస్తు పెట్టుకోగా నేటికి ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

రాష్ట్ర వికలాంగుల సంక్షేమ కమీషనర్‌ను ఎక్సైజ్‌శాఖ నుండి అసిస్టెంట్ ప్రొహిబిషనర్ అండ్ ఎక్సైజ్ వారిని తక్కువ క్యాడర్ వారిని ఎక్కువ క్యాడర్‌లో నియామకం చేసినందుకు నిరసనగా.

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

నల్లగొండజిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని మఠంపల్లి మండలములో అనేక గిరిజన లంబాడి తండాలు ఉన్నప్పటికి మాడా క్రింద చేర్చనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహీంపటన్ నియోజకవర్గములో నివసించుచున్న గిరిజనులు 50 శాతం లేరనిసాకుతో మాడా స్కీము పొందలేని గిరిజనులు అన్యాయంగా బలైపోవుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రహింపటన్ నియోజకవర్గములో ఉన్న గిరిజనతండాలన్నింటికి మాడా స్కీము వర్తింపచేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్‌లో ప్రభుత్వ గిరిజన బాలికల హాస్టలులో ట్రంక్ పెట్టెలు, గ్లాసులు, ప్లేట్లు సరఫరా చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో నివసించుచున్న గిరిజనులకు బాల, బాలికల వసతిగృహము ఏర్పాటు చేయక, గిరిజనులు చదువుకొనుటకు వీలుకలిగించనందుకు నిరసనగా·

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 240,97,36,000/- for Tribal Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో ట్రైబల్స్ కోసం ఆశ్రమ పాఠశాల నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నను నిర్మించనందుకు నిరసనగా·

DEMAND NO. XXVII - WOMEN AND CHILD WELFARE

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

మహిళలపై అత్యాచారాలు పెరుగుతున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

శిశు సంక్షేమానికి బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

ఉద్యోగినులపై జరుగుతున్న లైంగిక వేధింపులకు నిరసనగా·

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

వరకట్న కేసులలో పోలీసులు కుమ్మక్కై దోషులపై ఎట్టి చర్యలు తీసుకోనందుకు నిరసనగా·

Sri P. Ramaiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

అంగన్‌వాడి వర్కర్లకు పండుగ అడ్వాన్స్ మంజూరీ చేయాలని ప్రభుత్వానికి అర్జీ సమర్పించినప్పటికీ మంజూరీ చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

పుల్‌డే పనిచేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లకు అదనపు పనికి అదనపు వేతనం చెల్లించనందుకు నిరసనగా·

Sri N. Narasimha Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

జనాభాలో సగభాగం అయిన స్త్రీల విషయంలో బడ్జెట్‌లో తక్కువ నిధులు కేటాయించినందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

నల్గొండ బ్లాక్ ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు మంజూరిలో జరుగుచున్న జాప్యానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలో ఆడపిల్లల రక్షణ పథకమునకు అర్హులైన వారందరికి వర్తింపచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

చట్టసభలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోరుచున్న దానిని అమలుచేయనందుకు నిరసనగా.

Sri K. Subba Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

విజయవాడ మహిళా సంక్షేమశాఖ స్వంతభవన నిర్మాణానికి చర్యలు చేపట్టనందుకు నిరసనగా.

Smt. P. Bharathi:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

మహిళా శిశు సంక్షేమ శాఖలోని గుంటూరు జిల్లా పేరేచర్ల సెంటర్‌లో ఊయల కేంద్రాలు లేకుండానే వున్నట్లు తప్పుడు రికార్డులు వ్రాసిన దానిపై సంబంధిత వ్యక్తులపై చర్య తీసుకోనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

రాష్ట్రంలోని మహిళాప్రాంగణాల్లో డిగ్రీలు, పోస్టుగ్రాడ్యుయేషన్ మొదలగు అర్హతలు కలిగి పనిచేస్తున్న ఉద్యోగులను గత 10 సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ, వారిని రెగ్యులరైజ్ చేయనందుకు నిరసనగా.

Sri K. Ramulu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా కందుకూరు మండలములో 120 డ్వాక్రా గ్రూపులకు 1993-1998 వరకు 18.06 మాత్రమే ఇచ్చి తక్కువ గ్రూపులను నిరాశపరిచినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా మహేశ్వరమండలములో 156 డ్వాక్రా గ్రూపులకు కేవలము 23.00 రూ. రివాల్వింగ్ ఫండు ఇచ్చి తక్కిన గ్రూపులకు ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో కందుకూరు మండలములో ఐ.సి.డి.ఎస్. ప్రాజెక్టు ఏర్పరచనందుకు నిరసనగా.

To reduce tne allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

రంగారెడ్డిజిల్లా ఇబ్రాహింపటన్ నియోజకవర్గములో మహేశ్వరము మండలములో ఐ.సి.డి.యస్. ప్రాజెక్ట్ ఏర్పరచనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 235,04,08,000/- for Women and Child Welfare by Rs. 100/-

ఖమ్మంలో హాస్టల్ కూలుటకు సిద్ధంగా ఉన్నది. క్రొత్తది నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నను నిర్మించనందుకు నిరసనగా.

## DEMAND NO. LII - MINORITY WELFARE

Sri P. Janardhan Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 29,38,38,000/- for Minority Welfare by Rs. 100/-

అల్పసంఖ్యాక వర్గాల అభివృద్ధికి తగిన నిధులను కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 29,38,38,000/- for Minority Welfare by Rs. 100/-

అల్పసంఖ్యాక వర్గాలమీద ఇటీవలకాలంలో ఎక్కువవుతున్న దాడులకు నిరసనగా.

To reduce the allotment of Rs. 29,38,38,000/- for Minority Welfare by Rs. 100/-

అల్పసంఖ్యాక వర్గాలవారి విద్య అభివృద్ధికి తగినన్ని విద్యాసంస్థలు లేనందుకు నిరసనగా.

Sri J. Ranga Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 29,38,38,000/- for Minority Welfare by Rs. 100/-

నల్గొండ జిల్లాలోని జాన్‌పహాడ్‌దర్గా వద్ద భక్తులకు కావలసిన సౌకర్యాలు కల్పిస్తామని కల్పించనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 29,38,38,000/- for Minority Welfare by Rs. 100/-

మైనార్టీ వెల్ఫేర్ కోసం వక్ఫ్‌బోర్డుకు కేటాయించిన నిధులను పూర్తిగా విడుదల చేయనందుకు నిరసనగా.

## DEMAND No. LIII - BACKWARD CLASSES WELFARE

Sri P. Janardhana Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 158,22,49,000/- for Backward Classes Welfare by Rs. 100/-

వెనుకబడిన వర్గాలవారిపై దాడులు జరుగుతున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,22,49,000/- for Backward Classes Welfare by Rs. 100/-

కులవృత్తులు మెరుగుపరచుకోవడానికి తగినన్ని నిధులు సమకూర్చనందుకు నిరసనగా

Sri Ch. Raja Reddy:- Sir, I beg to move.

To reduce the allotment of Rs. 158,22,49,000/- for Backward Classes Welfare by Rs. 100/-

జిల్లాలో జీవనధార బావులు గానీ బి.సి. కార్పొరేషన్‌ద్వారా గాని పేదలకు మంజూరికి డబ్బులు కేటాయించనందుకు నిరసనగా.

Sri S. Venkata Veeraiah:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 158,22,49,000/- for Backward Classes Welfare by Rs. 100/-

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో బి.సి. కార్పొరేషన్ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ లకు బి.సి. లబ్ధిదారులకు మార్జిన్ మనీ ఇవ్వవల్సి ఉన్నను ఇవ్వనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 158,22,49,000/- for Backward Classes Welfare by Rs. 100/-

ఖమ్మంజిల్లా వనంవారికిష్టాపురం, నేలపట్లగ్రామాల్లో బి.సి. హాస్టళ్ల నిర్మించాలనే ప్రతిపాదన ఉన్నను నిర్మించనందుకు నిరసనగా.

Chairman:- Cut motions moved.

(Interruptions from the members belonging to CPI (M) )

The Minister gave a reply. Please take your seats.

(Interruptions)

They want to know whether the Home Minister has any information.

Sri P. Ashok Gajapathi Raju:- Speaker Sir, we are not anti-labour. It was already told in the House. We are for labour. We respect democratic practices. We have respect for all the leaders of all the political parties.

Regarding the rest, I noted, Sir. I will pass it on to the concerned. That's all.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- అధ్యక్షా, వారు రెయిజ్ చేసినప్పుడు నేను హౌసులో లేను. ఫైనాన్సు మినిస్టరుగారు సమాధానం చెప్పారు. నేను నోట్ చేసుకుని కనుక్కుంటాను.

ఛైర్మన్:- కనుక్కుంటానని అంటున్నారు. You have to give some time. Let him enquire into the matter. You have raised it in Zero Hour. ఆయనను ఎంక్వయిరీ చేయనివ్వండి. ప్లీజ్, కూర్చోండి. Now non-official business please.

శ్రీ పి. రామయ్య:- ఇప్పుడు ఆయన వున్నారు కదండీ. కర్నూలు జిల్లాలో కలెక్టరు కక్ష కట్టి....

శ్రీ డి. రాజగోపాల్:- తప్పుడు కేసులు పెట్టారు. నిర్దాక్షిణ్యంగా కొట్టారు.

Chairman:- Please let him find out. He does not have any information with him. చెప్పారు కదా. వారి వద్ద ఇన్ఫర్మేషను లేదని. తెలుసుకోనివ్వండి.

శ్రీ టి. వెంకయ్య:- సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- టోటల్‌గా అన్ని జిల్లాలలో ఇన్ఫర్మేషన్ నా వద్ద లేదు. పికెటింగు జరిగినపుడు అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరిగాయి. లాఠీ ఛార్జీలు జరిగాయి. విషయం తెలుసుకోవాలి. తెలుసుకోకుండా ఎట్లా చెబుతాను? పోనీ ఏ విధంగా చెప్పాలో వారిని రాసి యివ్వమనండి, ఆ విధంగా చెబుతాను.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- అధ్యక్షా, లిక్కరు గురించి చర్చించాలి సార్.

(కాంగ్రెసు పార్టీకి చెందిన గౌరవ సభ్యులు లేచి లిక్కరు పై చర్చ జరగాలని కోరారు.)

Chairman:- I will find out. I will enquire into it.

శ్రీ గాదె వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఉదయం మేము ఒక అడ్జర్న్మెంటు మోషను యిచ్చాం. ఈ రాష్ట్రంలో నార్మ్స్ లేకుండా విచ్చలవిడిగా లిక్కరు షాపు ఎక్కడపడితే అక్కడ రావడం, సారా, బ్రాంది షాపులు ఓపెన్ చేయడం గురించి అడ్జర్న్మెంటు మోషను యిచ్చాం. మేము రిక్వెస్టు చేస్తే జీరో అవర్. క్వశ్చన్ అవరు తర్వాత మీకు మాట్లాడ టానికి అవకాశం యిస్తామని చెప్పారు.

Chairman:- I will find out.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము కూడా అడ్జర్న్మెంటు మోషనిచ్చామండి.

Chairman:- Now petitions.

## అర్జీల సమర్పణ.

శ్రీ కె. సుబ్బరాజు:- అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది రీడర్సు పెట్టుకున్న పిటిషను యిది. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో వున్న గ్రంథాలయాలను మూసివేసి, ప్రైవేటు సంస్థలకు యివ్వాలని నిర్ణయించడం పట్ల రీడర్సు చాలా ఆందోళనగా వున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అసలు ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి గ్రంథాలయ సెస్సు వసూలు చేసినదానితో కొత్త గ్రంథాలయాలను పెట్టాల్సివుండగా ఉన్నటు వంటి వాటిని క్లోజ్ చేయడం సమంజసం కాదు. దీని విషయంలో సరైన చర్య తీసుకోవాలి.

(పిటిషను గౌరవ సభాపతికి అందచేసారు)

12.40 మ. శ్రీ డి. ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, రాష్ట్రంలో గ్రామసేవకులు చాలా తక్కువ జీతం తీసుకుంటున్నారు. వారికి నెలకు 12 వందల జీతంగా పెంచాలని కోరుతున్నారు. అంతేకాక నాలుగవ తరగతి ఉద్యోగులుగా ప్రమోషన్ ఇవ్వాలనీ, కరువు భత్యం ఉద్యోగులకు పెంచినప్పుడు వీరికి కూడా పెంచాలని కోరుతున్నారు. దయచేసి దీనిని కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

(పిటిషన్ గౌరవ సభాపతిగారికి అందజేశారు)

శ్రీ పి. సారయ్య:- అధ్యక్షా, ఇటీవలి కాలంలో కాలేజి సర్వీస్ కమీషన్ ఆధ్వర్యంలో జూనియర్ లెక్చరర్ల అపాయింట్మెంట్స్ విషయంలో విపరీతమయిన అవకతవకలు జరిగాయి. దళితులకు, ఎస్టిలకు కూడా జోన్వైడ్ నాన్లోకల్ పోస్టుల విషయంలో కూడా అవకతవకలు జరిగాయి. దీనిపై న్యాయ విచారణ జరిపించి సంబంధిత వ్యక్తులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. దీనికి సంబంధించిన నోటీను మీకు పంపుతున్నాను.

(పిటీషన్ గౌరవ సభాపతిగారికి అందజేశారు)

శ్రీ ఎన్. నరసింహారెడ్డి:- అధ్యక్షా, నల్గొండ జిల్లాలో 12.4.98న మోత్కూరు మండలం దాచారం గ్రామంలో ఒక ప్రత్తిరైతు అప్పులపాలై దిక్కుతోచక ఆత్మహత్య చేసుకున్నారు. తిప్పర్తి మండలం మాడగుల పల్లె గ్రామంలో కూడా కట్టా శ్రీనివాస్ అనే రైతు గ్రాడ్యుయేట్ ఆత్మహత్య చేసుకున్నారు. వీరి రెండు కుటుంబాలకు, వారి భార్యలకు ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలని కోరుతున్నాను.

(పిటీషన్ గౌరవ సభాపతిగారికి అందజేశారు)

శ్రీ జె. వెంకటరెడ్డి:- అధ్యక్షా, ఒక స్వీపర్ ఎం.ఎ.లిట్., ఎం.ఏ. తెలుగు చదివిన అతను లెక్చరర్ పోస్టు కావాలని కోరుతూ కోర్టుకు వెళ్ళినా కూడా న్యాయం జరగలేదు. అతను ఇచ్చిన అర్జీల మీద న్యాయం చేయాలని కోరుతున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ జక్కా వెంకయ్య:- అధ్యక్షా, ఈ నెల 14వ తేదీన మంగళవారం రాత్రి ఒక రజక యువతిని ముగ్గురు అగ్రకులాలకు చెందిన వారు ఒక పోలీసు కానిస్టేబుల్ కలిసి మానభంగం చేసే ప్రయత్నం చేశారు. ఈ విషయాన్ని కేసు మాఫీ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఈ సమాచారాన్ని హోం మంత్రిగారికి పంపుతున్నాను.

(సమాచారం అందజేయడం జరిగింది)

Mr. Speaker:- Today we have Non-Official business. Please cooperate with the Chair.

Sri Gade Venkat Reddy:- This is a petition relating to the Grants-in-Aid to the Girls High School which was started in the year 1986 at Parchur. 1986 సంవత్సరం నుండి బాలికోన్నత పాఠశాలకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ కావాలని అడుగుతున్నారు. ముఖ్యమంత్రిగారు పర్చూరు గ్రామానికి వచ్చినప్పుడు సహాయం చేస్తామని చెప్పారు. కానీ చేయలేదు. కాబట్టి వెంటనే దీనిని సెకండరీ ఎడ్యుకేషన్ మంత్రిగారికి పంపి ఆర్డర్స్ పాస్ చేయించాలని కోరుతున్నాను.

Mr. Speaker:- The matters under Rule 304 have been postponed. Now, I will take up Non-Official business.

(Interruptions from Congress Benches)

You verify the records. I told that upto 11.15 I would allow mentions in Zero Hour.

(Interruptions)

Yes, I will admit under rule 304 and post it so that you can discuss it.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- 304 కాదు సార్, జీరో అవర్లో ఇవ్వండి. రెండు పాస్ వేశారు. ఇది 10 రోజుల నుండి వరుసగా వస్తున్నది.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- ఈ రోజు రవీంద్రారెడ్డిగారి రిలేటివ్ చనిపోయారని ఆయన రాలేదు. అందుకని కెసి కెనాల్ ఇస్యూ పోస్ట్‌పోన్ చేయమని కోరాము.

Mr. Speaker:- Mr. Varadarajula Reddy has also asked me to postpone it.

శ్రీ పి. జనార్ధన్‌రెడ్డి:- రేపు ఉదయం జీరో అవర్ కాగానే తీసుకోండి సార్.

Mr. Speaker:- That is why; instead of K.C. Canal subject you can discuss it tomorrow.

శ్రీ జి. ముద్దుకృష్ణమ నాయుడు:- మీరు స్పెషల్ మెన్షన్‌గా ఇస్తామని అన్నారు.

Mr. Speaker:- You can mention it during zero hour. You cannot demand like that. Under your quota you will get one opportunity under Ruel 304. So you choose it yourself.

శ్రీ పి. నాగేశ్వరరావు:- మేము కూడా 304 ఇచ్చాము సార్.

Mr. Speaker:- Yes, I will post it. It is left to the House to discuss it.

Sri Gade Venkat Reddy:- Sir, this is an important and burning issue in the State. You have also said that you will consider to make a mention of it. మీ నిర్ణయానికే మేము కట్టుబడి వుంటాము. మీరు మాకు కూడా గౌరవం ఇచ్చే పద్ధతిలో చేయండి. రేపు పోస్టింగ్ చేయండి మాకుకూడా బాగుంటుంది.

Mr. Speaker:- I will post it on out of priority basis, but it is left to the House to discuss it.

అనధికార తీర్మానము
రైతులకు ఆర్థిక సహాయము మరియు ప్రైవేటు వడ్డీ వ్యాపార నియంత్రణ గురించి

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. వెంకయ్యగారు నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మూవ్ చేశారు. "This House recommends to the Government to take urgent steps to extend relief to farmers facing severe private debt problems." అని వారు మూవ్ చేశారు. వారు ఎ.పి. అగ్రికల్చర్ ఇన్‌డెటెడ్‌నెస్ యాక్ట్ ప్రస్తావిస్తూ మూవ్ చేశారని భావిస్తున్నాను. ఈ విషయంపై గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ హౌస్‌లో స్పష్టంగా చెప్పారు. ప్రతిపక్ష నాయకులతో సంప్రదించి, ప్రజలతో చర్చించిన తరువాత ఈ యాక్ట్‌ను ప్రవేశ పెడదామని, ప్రస్తుతం ఇన్‌స్టిట్యూషనల్ అసిస్టెన్స్ 20 శాతం, ప్రైవేటు లెండర్స్ రుణాలు 80 శాతం సేకరించడం జరుగుతోంది. దీనికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి ముఖ్యమంత్రిగారు మీ అందరితో చర్చించిన తరువాత దీనిని కన్సిడర్ చేసేవరకు ఈ రిజల్యూషన్ విత్‌డ్రా చేయాలని వారిని కోరుతున్నాను.

Mr. Speaker:- (Addressing Sri Jakka Venkaiah) It is an appeal from the Government. If you concede to their appeal then we can proceed to the next item in the agenda.

శ్రీ జక్కా వెంకయ్య:- మంత్రిగారు రుణ విమోచన చట్టం తీసుకొని రావడానికి మాతో చర్చిస్తామని అన్నారు. ఇది ఒక పాయింట్. మేము చెప్పదలచుకొన్న దాంట్లో ఇంకా చాలా పాయింట్లు ఉన్నాయి. అందుకని మా అభిప్రాయం చెప్పాలి. వారు దీనిని తీసుకొని వస్తున్నందుకు సంతోషం. కొన్ని కాంక్రీట్ సజెషన్స్ ఉన్నాయి. ఈ రోజు మన ఆంధ్రదేశంలో రైతాంగం యొక్క దయనీయ పరిస్థితిపై ఇదివరకే 1, 2 సార్లు ఈ సభలో చర్చ జరిగింది. రైతులు అనేకమంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ఆ ఆత్మహత్యలు చేసుకొన్న వారి గురించి అనేక రకాలుగా విషాదకర వ్యాఖ్యానాలు చేస్తున్నారు.

Mr. Speaker:- Since the Resolution No.1 and 3 are one and the same we will club them together for discussion.

12.50 మ. శ్రీ జక్కా వెంకయ్య (అల్లూరు):- ఒక్క విషయం మాత్రం సీరియస్‌గా మన ప్రభుత్వం పట్టించుకోవడంలేదనే అభిప్రాయంతో మేము బాధను వ్యక్తం చేస్తున్నాము. ఏ రైతు అయినా తాను చనిపోతే కొంత డబ్బు పరిహారంగా వచ్చి తన

భార్యాబిడ్డలకు ఆధారంగా వుంటుందనే నిర్ణయానికి వచ్చే దయనీయమైన పరిస్థితి ఆంధ్ర దేశంలో ఎందుకు వచ్చిందనే మొదటి ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పాల్సి వుంటుంది.

రెండో విషయం ఆంధ్రదేశంలో పెద్ద నదులున్నాయి, సెల ఏర్లున్నాయి, కోస్తా ప్రాంతంలో ఉపనదులున్నాయి. అనేక నీటి వనరులుండి, గత 10 సంవత్సరాల నుండి వ్యవసాయోత్పత్తులు మొత్తం మీద పెరగలేదు, నిలచిపోయి వున్నాయి. ఈ నిలిచిపోయి వుండే దానికి కారణం ఏమిటి అనేది సీరియస్‌గా ఆలోచించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మన రాష్ట్ర ప్రభుత్వం గత 7, 8 ఏళ్ల నుంచి తీసుకున్న అనేక చర్యలు వ్యవసాయంతో సంక్షోభం ఏర్పడడానికి దారి తీసామని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఒక చిన్న ఉదాహరణ చెప్పదలచుకున్నాను. ఇరిగేషన్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ వారు 3.00 లక్షల ఎకరాలలో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు పెట్టి పంట పండిస్తూ వచ్చారు. గత సంవత్సరం నుండి 3 లక్షల ఎకరాలకు లిఫ్ట్ ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వారు స్కీమును వర్తింపచేయడం తమ బాధ్యత కాదని, ప్రజలకూ, రైతులకూ ఒదిలేసారు. ఎవరు ఈ రైతులు? హరిజనులు, గిరిజనులు, బి.సి.లకు సంబంధించిన వారు. లిఫ్ట్ ఇరిగేషన్‌ను నడపడం రాష్ట్ర ప్రభుత్వం మానుకున్నది. 3 లక్షల ఎకరాలలో ఈనాడు సరిగా సాగు జరగకుండా రైతాంగం దివాళా తీసే పరిస్థితి వచ్చింది. వారికి పెట్టే మోటార్లు 26 హెచ్.పి., 15 హెచ్.పి. మోటార్లు పెట్టారు. వారి రేటు పెంచారు. విద్యుచ్ఛక్తి బిల్లులు చెల్లించుకోవడం అనేది లిఫ్ట్ ఇరిగేషన్ రైతులకు కష్టమైపోయింది. ఆ రకంగా ఈ 3 లక్షల ఎకరాలూ వుండిపోయాయి.

ఆంధ్రదేశంలో చెరువులు వున్నాయి. వర్షం కురిస్తే ఆ చెరువులు తెగిపోతూ వుంటాయి. కరువుకు ఆలవాలయమైన రాయలసీమ కానీ, తెలంగాణా కానీ, కోస్తా జిల్లాలలో కాని వర్షం కురిసే వరకు చెరువులు తెగవు. వర్షం కురిస్తే చెరువులలో నీళ్లు వుండవు. అదీ ఈనాటి మైనర్ ఇరిగేషన్ యొక్క పరిస్థితి.

అదే కాదు, విద్యుచ్ఛక్తి రేట్లను పెంచండని ఈ రోజు ప్రపంచ బ్యాంకు సలహా చెబుతుంది. దానిని వినడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆ విధంగా మినిట్స్ కూడా రికార్డు అయి ఒక ఒప్పందం కూడా రాష్ట్ర ప్రభుత్వం చేసుకుందని సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. వచ్చే కొద్ది కాలంలోనే యూనిట్ రేటు 50 పైసల చొప్పున వసూలు చేయాలని, 2 మాసాల విద్యుత్ ఖరీదును రైతుల దగ్గర వసూలు చేయాలని — ఒక రకంగా వరల్డ్ బ్యాంకుకు రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది; ఆ ఒప్పందం చేసుకునే మాటకు కట్టుబడే పరిస్థితి వచ్చిందని విన్నాము. ఇదే కనుక జరిగితే, ఆంధ్రరాష్ట్రంలో రైతులు పంపు సెట్లు పెట్టుకుని వ్యవసాయం చేయవలసిన అవసరం లేదు.

ఈ రోజు 3 ఎకరాల భూమి 3 హెచ్.పి. పంపుసెట్ల క్రింద సాగు చేసే మాట వుంటే 4 ఏళ్ళలో రూ. 450/-, రూ. 500/- కరెంటు బిల్లు చేస్తారు. యూనిట్ 0.50 పైసల చొప్పున వసూలు చేసే మాత్రైతే రోజుకు 9 గంటల కరెంటుకు, 6 మాసాల కాలానికి రూ. 1,950/- విద్యుచ్ఛక్తి బిల్లు వసూలు చేసే పరిస్థితి వుంటుంది. ఉత్పత్తి చేసిన ధరకే కనుక విద్యుత్ ఇచ్చే పరిస్థితి అయితే, రూ. 2.50 చొప్పున రూ. 12,000/- కట్టాలి. అందుకని మేము చెప్పేది, ప్రపంచ బ్యాంకు సలహాలు వినకండి. ఇక్కడ రైతులు దివాళా తీస్తారు. ప్రపంచ బ్యాంకు ఉద్దేశ్యం ఏమిటంటే, భారత దేశంలో కాని, ఆంధ్రదేశంలో కాని, ఆహార ధాన్యాల ఉత్పత్తిని ప్రక్కకు నెట్టి వేయడం. ఇంగ్లీషు వారు మన దేశాన్ని పరిపాలించినప్పుడు దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గిపోయింది. విదేశాలనుంచి ఇంపోర్టు చేసుకోవలసిన దుర్గతి పట్టింది. ఈ రోజు ప్రపంచ బ్యాంకు చెప్పే సలహా ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- పెద్దలు వెంకయ్యగారు ఒక పద్ధతిగా నడిచే గౌరవ శాసన సభ్యులు. ప్రపంచ బ్యాంకుతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక ఒప్పందానికి వచ్చింది, భవిష్యత్తులో స్లాబ్ రేటు తీసివేసి యూనిట్ 0.50 పైసల చొప్పున కరెంటు ఛార్జీలు వసూలు చేస్తారు, రైతాంగం వ్యవసాయం చేయడానికి ఇబ్బందిపడతారని చెబుతున్నారు. ముఖ్యమంత్రిగారు స్పష్టంగా పదే పదే .....

శ్రీ జక్కా వెంకయ్య:- చీఫ్ మినిస్టర్‌గారు అంగీకరించారు. మినిట్స్‌ను బయట పెట్టమనండి. నేను బాధ్యతగా చెబుతున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు:- ముఖ్యమంత్రిగారు పదే పదే నిర్మొహమాటంగా, స్పష్టంగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఎట్టి పరిస్థితులలో అగ్రికల్చర్ సెక్టార్‌లో టారిఫ్ పెంచేది లేదని స్పష్టంగా చెప్పడం జరిగింది. వారు స్పష్టం చేసిన తరువాత కూడా మీరు పదే పదే అదే విషయాన్ని చెప్పడం మంచిది కాదు.

శ్రీ జక్కా వెంకయ్య:- ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకున్నటువంటి మినిట్స్‌ను సభ ముందు పెట్టమని నేను ఛాలెంజ్ చేస్తున్నాను. అది కాదంటే నేను రిజైన్ కూడా చేసి పోతాను. ఆ మినిట్స్ పెట్టమని కోరుతున్నాను. నేను చేసిన ఛాలెంజ్‌కు మీరు ఏమి చెబుతారో చెప్పండి. ఆ మినిట్స్‌ను బయట పెట్టమనండి.

Sri K. Vidyadhara Rao:- We are not here to make challenges and counter challenges. The Hon'ble Chief Minister has categorically announced that at no cost the tariff in the agriculture sector will be enhanced. That is his commitment to the people of Andhra Pradesh.

(Interruptions from Sri G. Muddu Krishnama Naidu)

Mr. Speaker:- It is a challenge between them. You are in no way concerned with it.

శ్రీ జక్కా వెంకయ్య:- సర్, ఆ మినిట్స్‌ను బయట పెట్టమనండి.

Mr. Speaker:- What is your resolution? I am very sorry. Your resolution is something and you are discussing on so many things.

శ్రీ జక్కా వెంకయ్య:- ఆ మినిట్స్‌ను బయట పెట్టమనండి. అదే కాదు, సబ్సిడీ బియ్యం కార్డులను 55 లక్షలకు తగ్గించడానికి కూడా ఒప్పందం కుదుర్చుకున్నారు. నేను చెప్పేదానిని వారు కాదంటున్నారు కాబట్టి వరల్డ్ బ్యాంకుతో చేసుకున్నటువంటి ఒప్పందాన్ని బయటపెట్టమనండి. అదే మేము కోరుతున్నాము. ఈనాడు రైతులకు వ్యవసాయ పంపుసెట్లకు ఇస్తున్న సబ్సిడీని కూడా ఎత్తివేయడానికి వరల్డ్ బ్యాంకు మన రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి పెడుతున్నది. దానికి మన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరిస్తున్నది. ఆ విధంగా అంగీకరించే పరిస్థితి వున్నట్లయితే ఆంధ్ర రాష్ట్రంలోని రైతులు పంపుసెట్లు పెట్టుకుని సాగు చేసే పరిస్థితి లేదు. వారి పొలాలు బీళ్లు పడతాయి. వారు దివాళా తీసే పరిస్థితి వస్తుంది. మూడవ విషయం ఏమిటంటే, రైతులకు విత్తనాలు సరఫరా చేసే విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం నిర్లిప్తంగా వుంది. సరియైన శ్రద్ధ తీసుకోవడం లేదు. నేను ఎక్కువ చెప్పను. పాయింట్ వైజ్ చెబుతున్నాను. మైక్రో న్యూట్రియంట్స్ వున్నాయి. జింకు సల్ఫేటు కానీ, ఐరన్ ఆక్సైడ్ కానీ, పొటాషియం సల్ఫేట్ కానీ - ఇటువంటి కీలకమైన మైక్రో న్యూట్రియంట్స్ సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం తన బాధ్యతను ఒదిలేసింది. అవన్నీ మార్కెట్‌లో కల్తీ రూపంలో జరుగుతున్నాయి, రైతులకు ఉపయోగ పడడం లేదు. ఎందుకు ఒదిలేసిందని అడుగుతున్నాను.

వ్యవసాయోత్పత్తులు పెరగడానికి మైక్రో న్యూట్రియంట్స్ యొక్క ప్రాధాన్యత చాలా వుంది. యూరియా మాదిరిగా, పొటాష్ మాదిరిగా, కాంప్లెక్సు ఎరువుల మాదిరిగా మైక్రో న్యూట్రియంట్స్ యొక్క అవసరం చాలా వుంది. 3 సంవత్సరాల వరకూ వాటిని డిస్ట్రిబ్యూట్ చేస్తూ వచ్చారు. కల్తీ లేనటువంటి వాటిని ఇస్తూ వచ్చారు. ఈ మధ్య ప్రభుత్వం ఆ బాధ్యతను ఒదులుకుంది. మార్కెట్‌లో ఎక్కడ చూసినా కల్తీ మైక్రో న్యూట్రియంట్సే. అటువంటపుడు ఆంధ్రరాష్ట్రంలో రైతులు కల్తీ లేని మైక్రో న్యూట్రియంట్స్ దొరకనపుడు వ్యవసాయోత్పత్తులను ఎట్లా పెంచగలరని మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

1.00 మ. (శ్రీమతి కె. ప్రతిభాభారతి అధ్యక్ష స్థానం వహించారు)

ఇక ఐదవ అంశం ఈనాడు పురుగుమందులు అన్నీ కల్తీవే. ఏవీ పనిచేయడం లేదు దీనివల్ల రైతులు ఎంతగానో నష్టపోతున్నారు. డబ్బు ఖర్చు అవుతోంది. సస్య రక్షణ సరిగ్గా జరగడం లేదు. దాని మీద చేసే కంట్రోలు ఏమిటి? ఇక ఆరవ సమస్య పంట పండిన తరువాత మార్కెటింగ్ సమస్య రైతులకు అతి కీలకమయినది. ఈ మార్కెటింగ్ సౌకర్యం లేదు. భూస్వాములకు మార్కెటింగ్ సదుపాయం ఉంది. సామాన్య రైతులకు ఈ సౌకర్యం లేదు. కాబట్టి సామాన్య రైతులు దివాలా తీసే పరిస్థితి ఏర్పడింది దీనిని ప్రభుత్వం అరికట్టనట్లయితే సామాన్య రైతులకు రక్షణ కల్పించనట్లయితే ఇటువంటి బాధాకరమయిన పరిస్థితులే ఎదుర్కోవలసి వస్తుంది.

ఈనాడు మార్కెట్ యార్డ్స్ ఉన్నాయి. రైతుల ప్రొడ్యూస్ మీద 70 శాతం లోన్ ఇచ్చే అవకాశం చట్టంలో ఉంది. 'రైతు బంధు' అనే పేరుతో ఈ స్కీమ్ ఉంది. కాని ఈ స్కీమ్ గురించి ఎంత మంది రైతులకు తెలుసు? ఎంత మంది సామాన్య రైతులు దీనిని వినియోగించుకుంటున్నారు? అసలు దీనిని సామాన్య రైతులు వినియోగించుకుంటున్నారా? వ్యాపారస్థులు వినియోగించుకుంటున్నారా అనేది ఒక్కసారి పరిశీలించాలి. ఈ రైతు బంధు పథకం 90 శాతం వరకూ వ్యాపారస్థులు వినియోగించుకుంటున్నారు. సామాన్య రైతులకు అందుబాటులో లేదు గొప్పవారు వినియోగించుకుంటున్నారు. సామాన్య రైతులు వినియోగించుకోవడం లేదు. ఇటువంటి స్కీమ్ ఉన్నదని, తద్వారా 70 శాతం లోన్ తీసుకోవడానికి ఆస్కారం ఉన్నదని చాలా మందికి తెలియదు. కాబట్టి ఈ విధానాన్ని సరి చేసుకోవలసిన అవసరం ఎంతయినా ఉంది.

మన రాష్ట్ర ప్రభుత్వం తరఫున వ్యవసాయ శాఖామాత్యులు గిట్టుబాటు ధర విషయంలో డిస్ట్రెస్ సేల్స్ నివారించడానికి శ్రమ తీసుకొని కేంద్రప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాస్తున్నారు. ఇక్కడి రైతులను ఆదుకోమని వారు చెబుతున్నారు. వారికి ఈ విషయమై ఒక విషయం ఆలోచించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను ముఖ్యంగా వాణిజ్య పంటలు అంటే మిరపకాయలు, పొగాకు, ప్రత్తి, వేరుశనగ మొదలయిన వాటిలో డిస్ట్రెస్ సేల్స్ లేకుండా ఉండేందుకు, అంటే ఒకవేళ ధరలు పడిపోతే, రాష్ట్ర ప్రభుత్వం రంగంలో దిగి మద్దతు రేటుకి మించి కొంత ధర ఇచ్చి ఆ విధంగా వ్యాపారస్థుల బారి నుండి రైతాంగాన్ని కాపాడ డానికి ఒక యంత్రాంగం అవసరం.

ఒక ఉదాహరణ చెబుతాను గతంలో ప్రత్తి ధర పడిపోయినప్పుడు మహారాష్ట్రంలో 'అంతులే' ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ పెట్టి తరువాత రైతులకు మద్దతు ఇచ్చి కాపాడారు. అటువంటి ఏర్పాటు మన రాష్ట్ర ప్రభుత్వం చేయకుండా కేవలం కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరాలు వ్రాసి, వారి నిర్ణయాలు తీసుకొని, ఆ నిర్ణయాలు అమలు అయ్యేసరికి పుణ్యకాలం దాటి పోతుంది. 'కలిగిన అమ్మకు గార తీస్తే, లేని అమ్మకు ఉపిరి పోయింది', అనే విధంగా రైతుల పరిస్థితి ఉంది. కేంద్రప్రభుత్వం చెప్పే లోపల ఊపిరి పోయే పరిస్థితి ఉంది ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుదిట్టమయిన నిర్ణయాలు తీసుకోవాలి.

మన రాష్ట్రంలో ఈనాడు దాదాపు 70 శాతం ఆదాయం వ్యవసాయం నుండే లభిస్తుంది. నూటికి 70 మంది వ్యవసాయ మీదనే ఆధారపడిఉన్నారు. ఈ విధమయిన స్థితిలో రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి మంచి ఏర్పాట్లు చేసి, మార్కెట్‌లో ప్రవేశించి పరుకుల్లు కాని డిమాండ్ కల్పించి డిస్ట్రెస్ సేల్స్ కలగకుండా వారిని కాపాడి కార్పొరేషన్ వ్యవస్థను ఏర్పాటు చేసే విషయం ఆలోచించాలి. ఇందుకుగాను కావాలంటే, రూ. 500 కోట్లు, రూ. 1,000 కోట్లు పెట్టుకోవచ్చును. మనకు డ్వాక్రా పథకం ఉంది. మహిళా బ్యాంకులు ఉన్నాయి, వికలాంగుల బ్యాంకులు ఉన్నాయి. మైనారిటీ బ్యాంకులు ఉన్నాయి కాని రైతులకు బ్యాంక్ లేదా? లేదు. కాబట్టి ఒక కార్పొరేషన్ పెట్టి వీరిని కాపాడాలి. ఈ విధంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ప్రయత్నించదు?

కాబట్టి దీనికి మాడల్‌గా ఆంధ్రరాష్ట్రం చేయవచ్చు. అలా చేసినట్లయితే, మన రాష్ట్రంలో ఏర్పడిన వ్యవసాయ సంక్షోభం నుండి బయటపడడానికి రైతులను ఆదుకోవడానికి, వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోడానికి ఆస్కారం వుంటుంది. ఆంధ్రరాష్ట్రంలో వ్యవసాయోత్పత్తులు పెంచి, ఆ విధంగా, ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి దోహదపడడానికి అవకాశం ఏర్పాటు చేయాలి. దీనిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పరిశీలించదు అని మేము ప్రశ్నిస్తున్నాము.

ఈనాడు రైతులకు ఈ బాధాకరమయిన పరిస్థితి ఎందుకు ఏర్పడింది? రైతులకు ఆంధ్రరాష్ట్రంలో కావలసిన పెట్టుబడి రూ. 10,000 కోట్లు ఇందులో కమర్షియల్ బ్యాంక్స్ ద్వారా, కోఆపరేటివ్ బ్యాంక్స్ ద్వారా, రైతులకు ఇచ్చే సదుపాయం రూ. 2,300 కోట్లేనా? మిగతా రూ. 7,700 కోట్లు వడ్డీ వ్యాపారస్థుల నుండి తెచ్చుకునే పరిస్థితి తప్పనిసరి అయ్యింది. రూ. 7,700 కోట్లు వడ్డీకి తెచ్చుకొంటున్నారు. అది కూడా 36 శాతం నుండి 60 శాతం రైతులు అప్పు తెచ్చుకుంటున్నారు. ఈ విధంగా వడ్డీవ్యాపారస్థుల దయాదాక్షిణ్యాలకు వదిలిపెట్టినంత కాలం వారి కబంధహస్తాలలో రైతులు ఉంటారు. రైతు బాగుపడదు. వారికి ముక్తి లేదు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచించాలి.

మనకు ఎన్నో బ్యాంకులు ఉన్నాయి. కమర్షియల్ బ్యాంక్స్, నేషనలైజ్డ్ బ్యాంక్స్, కోఆపరేటివ బ్యాంక్స్ ఉన్నాయి. ఆంధ్రరాష్ట్రంలో వాటిలో జరిగు అయ్యే డిపాజిట్స్ ఎక్కువ. ముఖ్యంగా గ్రామసీమలలో అవుతున్నాయి. మన రాష్ట్రంలో చూసినట్లయితే సుమారు రూ. 20,000 కోట్ల వరకూ గ్రామీణ ప్రాంతాల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్స్ క్యుములేటివ్ స్కీమ్ డిపాజిట్స్ సేవింగ్స్ అకౌంట్‌లో ఉన్నాయి.

1.10 మ. అయినా కానీ రైతాంగానికి క్రెడిట్ ఫెసిలిటీలు ఏమీ రావడం లేదు. ఎందుకు 23 శాతానికే ఆగిపోయిందని ప్రశ్నిస్తున్నాను. ఇది చిన్న విషయం కాదు. అప్పు రైతులకు అందడం లేదు. రైతులు బంగారము తదితరములు కుదవ పెట్టుకొని అప్పులు తెచ్చుకొంటున్నారు.

వారు 50 శాతం వడ్డీ వసూలు చేసుకొంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు క్రెడిట్ ఫెసిలిటీలను కల్పించడానికి ఏమైనా ఆలోచిస్తోందా అని అడుగుతున్నాను. మీరు నాబార్డ్, రిజర్వుబ్యాంక్, నేషనలైజ్డ్ బ్యాంక్స్‌కి వ్రాయవచ్చు; మన రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణాత్మకంగా నిర్ణయించి రైతులకు క్రెడిట్ ఫెసిలిటీలు ఏర్పాటు చేయడానికి ప్రయత్నించాలి; డెట్ రిలీఫ్ యాక్ట్ తెచ్చినా అది సక్సెస్ ఔతుంది. వడ్డీ వ్యాపారస్థుల చేతుల్లో నశించి, క్రుంగిపోయే రైతులను కాపాడడానికి ప్రయత్నం మీరు చేయవచ్చు; ఈ విషయాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏ చర్యలు తీసుకొంటోంది? ఆంధ్రప్రదేశ్ గ్రామ ప్రాంతాలలో వచ్చేటటువంటి ఫిక్స్‌డ్ డిపాజిట్స్, టైమ్ డిపాజిట్స్, సేవింగ్స్ అకౌంట్స్ కలుపుకొంటే మూడు రెట్ల అప్పు ఇవ్వవచ్చు. రిజర్వుబ్యాంక్ రూల్స్ ప్రకారంగా మూడు రెట్ల అప్పు వసతి కల్పించడానికి అవకాశం ఉంది. వివిధ గ్రామస్థుల నుండి, డిపాజిట్స్ ద్వారా బ్యాంక్ నిధులు సేకరించి ఉత్పత్తిదారులకు, వ్యాపారస్థులకు అప్పులు ఇచ్చే విధంగా బ్యాంకింగ్ వ్యవస్థ మారిపోయిందని తెలియజేస్తున్నాను. ఆ డిపాజిట్స్ పై 3 రెట్లు రైతాంగానికి ఇచ్చే పరిస్థితి ఉంటే రైతులకు ఫ్రీగా అప్పు పెడ్తే వడ్డీ వ్యాపారస్థుల బారి నుండి నిలదొక్కుకోడానికి అవకాశం ఏర్పడుతుంది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకొంటోంది? ఈ రోజు కోపరేటివ్ సొసైటీలు ఉన్నాయి. ఇవి ఆంధ్రరాష్ట్రంలో డెమాక్రటిక్‌గా లేవు. కొంతమంది పెత్తందార్ల, ధనికరైతుల, భూస్వాముల చేతుల్లో ఇవి ఉన్నాయి. సామాన్యరైతాంగానికి అప్పు అందడం లేదు ధనిక రైతులు దీనిని బాగా ఉపయోగించుకొంటున్నారు కో-ఆపరేటివ్ సంస్థని డెమాక్రటైజ్ చేయడానికి పేద రైతాంగానికి అప్పులు విరివిగా ముట్టచెప్పడానికి మీరు ప్రయత్నం చేయండి. ఈ కో-ఆపరేటివ్ వ్యవస్థని మార్పు చేసి దానిని సరైన పద్ధతిలో పెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తున్నాను. ఈ విషయమై ప్రభుత్వం తీసుకోబోతున్న చర్యలు ఏమిటి? తెలియజేయాలి. రైతులకు పరపతి సౌకర్యాలు మెరుగుపర్చాలి. ఇప్పుడున్న పద్ధతిలోనే ఈ సంస్థ ఉంటే రైతాంగానికి ఉపయోగపడదు. రైతులను మీరు కాపాడండి. అప్పుడే రైతులు మిమ్మల్ని కాపాడతారు. రైతులను కాపాడకుండా మీరు పోతే సరైన సమయంలో సరైన విధంగా వారు గుణపాఠం చెప్తారు. అధ్యక్షా, రైతులకు క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ ఉంది దీని విషయమై మనం అనేక పర్యాయాలు తీర్మానాలు చేశాము. అసలు ఇది పంటల భీమా పథకం 'కాదనీ' 'లోన్స్ భీమా పథకమని', తెలియజేస్తున్నాను. ఈ భీమా పథకం ద్వారా లోన్స్ వసూలు చేసుకొంటున్నారే తప్ప పంటలను భీమా చేసి రైతులకు ఇవ్వడం లేదు. దీనిని లోన్స్ ఇన్స్యూరెన్స్ స్కీమ్‌గా చెప్పవచ్చే కానీ క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్ కాదని చెపుతున్నాను. దీంట్లో సర్వే నెంబరు వైజ్‌గా సవరణలు రావాలి; కేవలం వరి పంటకే కాకుండా అన్ని వాణిజ్య పంటలకు ఇది రావాలి. అన్ని ప్రాంతాలకు, అన్నిటికి రావాలని కోరుతున్నాము. ఈ రకమైన మార్పు తెచ్చినప్పుడే ఈ స్కీమ్ వాస్తవంగా 'క్రాప్ ఇన్స్యూరెన్స్ స్కీమ్' ఔతుంది. ఈనాడు దీని కంటెంట్స్, సారాంశము చూస్తే అది 'లోన్ ఇన్స్యూరెన్స్ స్కీమ్', లాగానే ఉంది. ఇది కేంద్రం పరిధిలో ఉంది. మన రాష్ట్ర ప్రభుత్వం ఒక మోడల్ స్కీమ్ తయారు చేసి మన రాష్ట్రంలో ఎందుకు అమలుపరచరని అడుగుతున్నాను. మన రాష్ట్ర రైతులను ఆదుకోడానికి క్రాప్ ఇన్స్యూరెన్స్

స్కీమ్‌ని మన రాష్ట్రంలో తయారు చేసి రైతాంగానికి తోడ్పడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ముందుకు రావడం లేదని ప్రశ్నిస్తున్నాను. అలా మన రాష్ట్రంలో చేస్తే రైతులు సంతోషిస్తారు. అది రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. ఆర్.టి.సి. లో 16 వేల బస్సులు ఉంటే వాటికి గాను ఇన్స్యూరెన్స్ పెట్టుకొన్నారు కానీ కోట్లాది మంది రైతులు ఉండగా వీరికి ఒక ఇన్స్యూరెన్స్ స్కీమ్ రాష్ట్ర ప్రభుత్వం పెట్టకుండా కేంద్రప్రభుత్వం పైనే ఆధారపడి ఎందుకు ఉండాలని అడుగుతున్నాను.అగ్రికల్చర్ ప్రైస్ కమీషన్ ఉంది. ఇది రైతుల కష్టనష్టాలను చూసి నిర్ణయించే కమీషన్ కాదు. ఈ రోజు రైతాంగాన్ని మార్కెట్ దయాదాక్షిణ్యాలకు వదిలి వేయడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకొంది. మన రాష్ట్ర ప్రభుత్వం కొంత వరకు అంగీకరించిందనుకొంటున్నాను. అదే జరిగితే మార్కెట్ ఫోర్స్‌ల దయాదాక్షిణ్యాలకు రైతాంగాన్ని వదిలి వేయడానికి తెచ్చిన మాటే అయితే రైతులు దివాళా తీస్తారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను రక్షించే విధంగా అగ్రికల్చర్ ప్రైస్ కమీషన్ నిర్ణయాలు తీసుకోవాలి. దానికి కావల్సిన డేటా వర్క్ అవుట్ చేసి అవసరమైన గిట్టుబాటు ధరలను రైతాంగానికి నిర్ణయించే విధంగా ప్రిన్సిపల్స్‌ని తయారు చేసి చేయాలి. ఆ ప్రిన్సిపల్స్ ఏమంటే యంత్రాల వినియోగానికి, ఎరువులు, పెస్టిసైడ్స్, లేబర్‌కి అయ్యే ఖర్చు అన్నీ ఉండాలి. లేబర్ అత్యంత శక్తివంతముగా వ్యవసాయంలో పాల్గొని ఉత్పత్తిని చేస్తున్నారు కాబట్టి వారికి కనీస వేతనాలు, జీతాలు ఇవ్వాలి. అది యాడ్ చేసుకొని రైతులు బ్రతకడానికి, గిట్టుబాటు ధరలు వచ్చేట్లు చేయాలి. ఇటువంటి పద్ధతులు రాష్ట్ర ప్రభుత్వం అనుసరించడం లేదు. ధనిక రైతుల గురించి మీరు ఆలోచిస్తున్నారు. ఇటువంటి ప్రిన్సిపల్స్‌ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని కేంద్రప్రభుత్వానికి పంపి రైతాంగాన్ని ఆదుకోడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. మేము ఈ విషయాలన్నీ చెపుతోంది మీ మీద కోపంతో కాదు. మిరపకాయలు, పొగాకు, ప్రత్తి తదితర పంటలు పండించే రైతులు దివాళా తీస్తున్నారు. జొన్న, వేరుశనగ, ధాన్యం పండించే రైతులు గత మూడు సంవత్సరాల నుండి ధరలలో పెరుగుదల లేక ఇబ్బందులకు గురౌతున్నారు. పెట్టుబడులు ఎక్కువ ఔతున్నాయి. ఇటువంటి పరిస్థితులలో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉండి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. సరైన నిర్ణయాలు వారు తీసుకోలేకపోతున్నారు. ఎల్లకాలం రైతులు ఆత్మహత్యలు చేసుకోరు. ఏదో ఒక రోజున ఖచ్చితంగా తిరగబడతారని తెలియజేస్తున్నాను. సరైన దారికి తీసుకువస్తారు. వారి ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చ డానికి ఏమేమి చర్యలు చేపడతారో దయచేసి చెప్పండి. వీటన్నిటిని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం సూచించే చర్యలన్నింటినీ సమగ్రంగా చెప్పి రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలియజేస్తూ, ఈ అవకాశం నాకు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

1.20 మ.

(అంతరాయం)

శ్రీ ఆర్. చంద్రశేఖర రెడ్డి:- అధ్యక్షా, ఎవరికీ ఆసక్తి లేనట్లు వుంది.

J. 106-13

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- గౌరవనీయులు జక్కా వెంకయ్యగారు ప్రవేశపెట్టిన...

(అంతరాయం)

శ్రీ కె. విద్యాధరరావు:- మేడం, అంతా వెళ్ళిపోయారు. కాంగ్రెసువాళ్ళు కూడా అంతా వెళ్ళిపోయారు. కొత్త, కల్తీ కాంగ్రెసు వాళ్ళు వింటున్నారు.

(అంతరాయం)

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు:- అసలు ఈ శాసనసభా నాయకుడే కాంగ్రెసు పార్టీకి చెందిన వాడు. ఆయన పుట్టింది పెరిగింది, పనిచేసింది కాంగ్రెసు పార్టీకే. మరి యిప్పుడు ఈ విధంగా ఎలా మాట్లాడగలరు?

(అంతరాయం)

Chairperson:- Please resume your seat. I have called Sri Ch. Rajeswara Rao.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- ఇలాంటి ప్రయోజనంలోని ప్రసంగాలే మా రైతాంగాన్ని నాశనం చేస్తున్నాయి. అధ్యక్షా, నేను మళ్ళీ చెప్తున్నాను. ఈ ప్రయోజనం లేని ప్రసంగాలు, ఫలితాలు లేని చర్చలు ఈ సభలో చాలా జరుగుతున్నాయి. దానివల్ల రైతులకేమీ లాభంలేదు. ఈ దుస్థితి వాళ్ళ నాశనానికి దారితీస్తున్నది. నిజానికి వారి దీనావస్థను ఎవరూ పరిగణించడంలేదు. రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వాలు అనేక దశాబ్దాలుగా అదేపనిగా రైతాంగం సమస్యలను పరిష్కారం చేస్తున్నాయని చెప్తున్నారు. కాని వారికీ బాగా తెలుసు. రైతాంగం సమస్యలు పరిష్కారం చేయకూడదని. ఎందుకంటే రైతాంగం కష్టపడి, తమ చమటోడ్చి, రక్తమాంసాలను ఒడ్డి పంటలు పండించి యిస్తే, వాటిని ఎగుమతి చేసి, వాటికి విలువ కట్టి, వారు పండించిన చెరకును చక్కరగా, పొగాకును సిగరెట్‌గా చేసి తద్వారా కోట్లాది రూపాయలను గడించే ధనస్వాములు ఈ దేశం నిండా వున్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ వారు పరిపాలన చేస్తున్నారు. మరి రైతాంగం సమస్యలు పరిష్కరించాలంటే ఎలా సాధ్యం అవుతుంది? ఏదో రైతాంగం సమస్యల పరిష్కారం అంటు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు తీర్మానాలు చేస్తున్నాయి తప్ప మరేం చేయడం లేదు. ఈనాడు రైతాంగం ప్రయివేటు మనీ లెండర్స్ ఉక్కుపాదాల క్రింద నలిగి పోతున్నా మనం ఏమీ చేయడం లేదు. సందర్భం వచ్చినప్పుడు ఆ విషయాలను చెప్తాను. ఈనాడు రైతులకు చాలా తీవ్రమైన ఆర్థిక దుస్థితి వుంది. అందువల్ల వారు నాశనం అవుతున్నారు. వ్యవసాయ శ్రామికుల సమస్యల పరిష్కారం చేయాలంటే రెండు తక్షణ మార్గాలునా అవి తక్షణం తాత్కాలిక నివారణోపాయం చేయాలి. రెండోది దీర్ఘకాలిక

అనధికార తీర్మానము : రైతులకు ఒప్పక సహాయము మరియు ప్రైవేటు వర్తక వ్యాపార నియంత్రణ గురించి.

17 సెప్టెం., 1998.

నివారణోపాయాలక్కై తీర్మానం చేయడం. తక్షణ నివారణే కాకుండా దీర్ఘకాలిక నివారణోపాయాలు చేయడం అత్యవసరం. ఆ పద్ధతిలో వారు చెప్పారు. ఈ జబ్బు ఎప్పుడో వచ్చింది. దానికి నివారణోపాయాలు అవసరం. అవి లేక రైతాంగం సర్వనాశనం అవుతున్నది. ప్రాణాలు కోల్పోతున్నారు. తక్షణం వారి ప్రాణాలు కాపాడవలసిన అవసరం ఎంతైనా వుంది. అందుకు తగు చర్యలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టాలి. ఆ విధానానికి ఒక అగ్రికల్చరల్ పాలసీని పెట్టాలి. విద్యాధరరావుగారు చక్కని విషయాలు రైతాంగం గురించి చెప్పారు, చెప్పారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ కలిస్తేనే సమస్యలు పరిష్కారం చేయగలుగుతాయి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతాంగానికి 70 కోట్లో, 80 కోట్లో, 100 కోట్ల రూపాయలు ఇచ్చి సహకరించాలి. అందులో మన రైతాంగం అంతా సన్నకారు, చిన్నకారు రైతులే వున్నారు. మనకు కీలకమైన పరిశ్రమ వ్యవసాయమే. అనేక దశాబ్దాలుగా, శతాబ్దాలుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు రెండూ ఈ కీలక పరిశ్రమ గూర్చి ఒక పాలసీని అమలుపరచవలసి వుంది. అసలు మనకు ఒక పాలసీ ఈ విషయంలో వుందా? అందరికీ ఈ రైతాంగం విషయమై తెలుసు. బి.డి.పి. వారికి కూడా తెలుసు. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిందంటూ ఎరువులూ, క్రిమిసంహారక మందులు యిస్తున్నాం అంటూ ఏదో కంటితుడుపు చర్యలు చేపడుతున్నారు. ఎవరిని అడిగినా తమకు సహాయం అందలేదు అంటున్నారు. మనం కేంద్రం యిచ్చే అవకాశాన్ని, సదుపాయాలను ఉపయోగించుకుని రాష్ట్రంలో ఒక స్పష్టమైన అగ్రికల్చరల్ పాలసీని ప్రవేశపెడితే బాగుంటుంది. రైతులు పండించిన పంటలకు ధరలను నిర్ణయించేందుకు ఒక కమిషన్‌ను నియమించారు. అసలు ధరలు వారు నిర్ణయించడం ఏమిటి? ఈ వ్యవసాయ ధరలను ఆహార, వాణిజ్య పంటల ధరలను అదుపుచేయడం, భారతదేశ పరిపాలన చేయడం వాణిజ్యపంటల వ్యాపారస్థులు చేస్తున్నారు. వాణిజ్యపంటల వ్యాపారస్థులు, వ్యవసాయ పంటలను ఎగుమతులు చేయడం, వ్యవసాయ సరకులను అంటే ప్రత్తి, మిర్చి, పొగాకు వంటి పంటలను ముడిసరుకుగా చేసి, ఇతర వాణిజ్య వస్తువులను తయారుచేసి ఎగుమతి ధరలను సంపాదించుకుని పెట్టుబడిదారులు లాభాలను పొందుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు అందుకు అనుకూలంగా వున్నాయి. ఈ విషయాలను మంత్రిగారు ఆలోచించాలి. రైతులకు అనుకూలంగా వుండేవిధంగా, వారికి సరైన ధరను యిచ్చే విధంగా చట్టం చేయవలసిన అవసరం ఎంతైనా వుంది. నిత్యావసర వస్తువుల ధరలను నిర్ణయించేందుకుగాను, కష్టించి పంటలను పండించిన రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం లభించేవిధంగా, వారి పొట్టకూటికి సరిపడే విధంగా, వారి కనీసావసరాలను తీర్చుకునే విధంగా ఒక చట్టం చేయాలి.

కనీసం గిట్టుబాటు ధరలు కూడా లేకుండా రైతుల నుంచి మధ్య దళారీలు ప్రత్తి, మిర్చి, పొగాకు వంటి వాణిజ్యపంటలను సేకరించి, దానిని వారు ముడిసరుకుగా అంతర్జాతీయ మార్కెట్‌లో ఎక్కువ ధరలకు విక్రయించి, కోట్లాది రూపాయల లాభాలను గడిస్తున్నారు. అందువల్ల రైతులు నష్టపోవడమే కాకుండా, తమ ప్రాణాలను కూడా ఈనాడు పోగొట్టుకునే స్థితిలో వున్నారు. ఆ విధంగా కాకుండా రైతులే అంతర్జాతీయ

మార్కెట్‌కు తమ సరుకును అమ్ముకునే విధంగా ఒక పాలసీని ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది.

నేటి రోజు రైతుల ఆర్థిక స్థితి ఎలా వుందంటే, రెండు ఎకరాలు, మూడు ఎకరాల భూమి కలిగిన పేద రైతు తమ తాతలు, తండ్రులు చేసిన అప్పులకు వడ్డీలు, చక్ర వడ్డీలను కట్టవలసి రావడంతో బ్యాంకులకు 40 వేలు 50 వేల రూపాయలను చెల్లించవలసి వుంది. అందువల్ల బ్యాంకుల వారు వారికి అప్పులు యిచ్చేందుకు ముందుకు రావడం లేదు. ఏమైనా అంటే వారు అప్పులను తీర్చలేరన్న భావన వ్యక్తం చేస్తున్నారు.

1.30 మ. రైతు అంటే పనికి రానివాడు. భారతదేశంలో మంత్రిత్వ శాఖలు ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం చేత నిర్వహించబడే వాణిజ్య, వ్యాపార శాఖ, ఫైనాన్సు శాఖ వుంది. వాళ్ళు ఏమి చేస్తున్నారు.? రైతుల పట్ల వారికి ఏ మాత్రం అభిమానం లేదు. పెట్టుబడిదారులు సంపాదించే వ్యాపారస్థులకు అప్పులు ఇస్తారు తప్ప రైతాంగానికి అప్పులు ఇవ్వరు. ఇన్‌స్టిట్యూషన్ క్రెడిట్సు 80 శాతం చేయండి. మా వల్ల కాదు, మా చేత కాదు, కేంద్రప్రభుత్వం వల్ల కానే కాదు అంటున్నారు. కంట్రోల్ చేసే వాళ్ళు కోటేశ్వరులు కాబట్టి ప్రపంచ వ్యాప్తంగా ఎగుమతి చేసి డబ్బు సంపాధించే వాళ్ళు కాబట్టి లాభాలు వచ్చే పరిశ్రమలకు అప్పులు ఇస్తారు తప్ప రైతాంగానికి అప్పులు ఇవ్వరు. రైతాంగానికి మౌలికమైన సమస్యలు పరిష్కారం చేస్తేనే పేదరికం పోతుంది. మీరు తాత్కాలికమైన తక్షణమైన సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత ఉండదు, బరువు వుండదు, భారం కూడా మీకు వుండదు. మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి ఒక ఖచ్చితమైనటువంటి, శాశ్వతమైనటువంటి ధరవరలు మొదలుకొని ప్రాజెక్టులు, క్రాపు ఇన్స్యూరెన్సు, ఇలాంటి మౌలికమైన రైతాంగానికి శాశ్వతమైన ఆత్మవిశ్వాసం కలిగించి వాళ్ల కాళ్ల మీద వాళ్ళు నిలబడేటటువంటి విధాన మార్పులు గురించి ప్రయత్నం చేయండి. రుణాలు ఇప్పించండి, 80 శాతం రుణం యిన్‌స్టిట్యూషన్స్ ద్వారా ఇప్పించండి, ఇవి చేయగల్గితే మంచిది, చేయకపోతే కేంద్ర ప్రభుత్వంతో పోరాడండి. కేంద్ర ప్రభుత్వంతో రాత్రింబవళ్ళు ఎడ్జెస్టుమెంటులు చేసుకొని అవకాశం ఉపయోగించుకొని ఏదో బండి నడుపుతామని కాదు మనం ఉన్నది. రైతాంగానికి ప్రజానీకానికి శాశ్వత సంక్షేమం కొరకు పాటుపడే విధానాలు అమలు జరపండి, కేంద్రాన్ని డొక్క చీల్చండి, అడగండి. యునైటెడ్ ఫ్రంటు ప్రభుత్వం కాని కాంగ్రెస్ ప్రభుత్వం కాని బి.జె.పి. ప్రభుత్వం కాని గట్టిగా ప్రజల ప్రక్కన నిలబడి అడగాలి మనందరం కలిసి పోరాడితే శాశ్వతంగా పేరు వుంటుంది. కుర్చీలు కాదు మనకు కావల్సింది ప్రజల జీవితాలలో మార్పులు. అగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్టు వుంది. ప్రయివేటు మనీ లెండర్స్ జలగల్లాగా పీక్కు తింటున్నారు మీకు తెలియనిది కాదు. అయ్యా నీవు అప్పుచెల్లిస్తున్నావా అంటే నేను ఇప్పుడు ప్రత్తి అమ్మి చెల్లించిన డబ్బు మా నాయన గారు వ్యవసాయం చేసి ఆ తరువాత గతించి ఆయన తీసుకొన్న అప్పులకు వడ్డీ పెరిగి చక్రవడ్డీ పెరిగి వడ్డీలు చెల్లించడానికే నేను కష్టపడు తున్నాను. అది సాధ్యం కాకపోతే 2, 3 ఎకరాలు అమ్మి వేసి దుబాయికో మస్కట్‌కో పోతాను లేకుంటే బ్రతకడానికి హైదరాబాదు పోతాను. ప్రయివేటు వడ్డీ వ్యాపారస్థులు

నిర్దాక్షిణ్యంగా రైతుల మూలుగ పీల్చివేస్తున్నారు. వాళ్ళ యొక్క ధన దాహానికి ఫ్యూడల్ విధానానికి తోడ్పడే శ్రమ లేకుండా శ్రమించే రైతాంగాన్ని నవనాడులు పీల్చివేసే పద్ధతులు ఇంకా కొనసాగుతున్నాయి. వీటిని అరికట్టే నాథుడే లేడా? 1970లో ఒక చట్టం చేశారు ఆ చట్టం పొడిగిస్తూ 1991, 1992 దాకా వచ్చింది. ఆ తరువాత ల్యాప్సు అయిపోయింది. ఆ చట్టాన్ని పొడిగించాలంటే బహుశ ఈ ప్రభుత్వానికి కూడా అనుమానం ఉన్నదేమో? ప్రయివేటు మనీ లెండర్సు యొక్క తీసుకొని వస్తే ప్రభుత్వం పగడ్బందీగా చట్టం చేసే వడ్డీ ఇంత కంటే మించ కూడదు, చక్రవడ్డీ వేయకూడదు ఇలాంటి షరతులు పెడతారు. అందుకొరకు అప్పులు ఇవ్వకూడదు. ఆ విధంగా రైతాంగానికి అప్పులు లేకుండా పోతాయి. ఇన్స్టిట్యూషన్స్ క్రెడిట్ చాలా తక్కువగా వుంది. కాబట్టి ప్రయివేటు అప్పులు చాలా అవసరం. ప్రయివేటు మనీ లెండర్సు చట్టం పెడితే భయపడతారు కాబట్టి రైతాంగానికి అప్పులు ఇవ్వకుండా పోతే రైతులు నష్టపడతారు కదా? ఆ చట్టం అక్కరలేదనే వాదన ఉన్నది. ఇది కుతర్కం కాదు. న్యాయమైన వాదన ఏమంటే శాశ్వతమైనది పరిష్కారాలు చెప్పాను నేను మళ్ళీ చెప్పనక్కరలేదు. అవి వుంటే ప్రయివేటు మనీ లెండర్సు చట్టం అక్కర లేదు, వడ్డీ రిలీఫ్ చట్టం అక్కరలేదు. రైతాంగానికి బాధలు వుండవు. మిమ్ముల్ని అడిగేవాడు కూడా వుండడు తప్పనిసరిగా అగ్రికల్చర్ డెట్ రిలీఫ్ యాక్టు కావాలి. దానిలో ప్రధానంగా ఒక ఖచ్చితమైనటువంటి వడ్డీ పెట్టాలి అంత కంటే వడ్డీ పెంచడానికి వీలులేదు. ఒక రైతు 100 రూపాయలు వడ్డీకి తీసుకొంటే 200/- రూపాయలు వడ్డీ చెల్లిస్తే అప్పుడు 100/- రూపాయలు ప్రిన్సిపల్ క్రింద 100/- రూపాయలు వడ్డీ క్రింద చెల్లింపు అయిపోతుంది కాబట్టి బాకీలు లేదు కాగితాలు చింపివేయాల్సినటువంటి పద్ధతిలోకి రావాలి. ఎవరైనా ప్రిన్సిపల్ కంటె వడ్డీ ఎక్కువగా చెల్లించడానికి వీలులేదని చెల్లించి వుంటే అది స్క్రాప్ చేయాలని ఆ విధంగా రైతాంగాన్ని రుణ విముక్తులను చేయాలని హైకోర్టు, సుప్రీం కోర్టు చాలాసార్లు జడ్జిమెంట్సు ఇచ్చాయి. మనీ లెండర్సు చేసేటటువంటి దోపిడిని అరికట్టడానికి వెంటనే ల్యాప్సు అయిన చట్టాన్ని అవసరమైన మార్పులు చేర్పులతో సవరించి ఈ సభలోనే ఆమోదం కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రతి రైతులు 200, 300 మంది ఆత్మహత్యలు చేసుకొని యున్నారు, భూములన్నీ పోగొట్టుకొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరచి ఇకముందు రైతాంగం బాధపడకుండా చట్టాన్ని తీసుకొని వస్తామనే సంకల్పంతో ముందుకు రావాలి. ఆ చట్టం తీసుకొనివస్తే ఆత్మహత్య చేసుకోవాలనుకునే రైతు కనీసం ఆలోచించి నాకు ఒక చట్టం వుంది నేను వడ్డీ చెల్లింప నక్కరలేదు, ప్రిన్సిపల్ చెల్లింప నక్కరలేదు ఇది మాఫీ అయిపోతుంది నేను బ్రతకవచ్చు అనేటటువంటి ఆత్మవిశ్వాసంతో చట్టాన్ని చూసి ధైర్యంగా వుంటాడు. అప్పు ఇచ్చే షావుకారు నేను ఎక్కువ వడ్డీ వేయకూడదు ఎక్కువ ఇబ్బంది పడకూడదని భయపడతాడు. అప్పుపుచ్చుకొన్న రైతు కూడా ధైర్యంగా చట్టాన్ని ఆధారం చేసుకొని కోర్టుకు వెళ్ళి నేను బయటపడతాను అని చెప్పి ఆత్మ విశ్వాసంతోటి చావకుండా బ్రతకడానికి అది కూడా ఆధారంగా వుంటుంది. ల్యాప్సు అయిపోయిన చట్టాన్ని మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తేవాలని నేను ఇదివరకే ముఖ్యమంత్రిగారితోను, విద్యాధరరావుగారితోను మాట్లాడినాను. ప్రతిపక్ష నాయకులతోటి మాట్లాడి తెస్తామని అన్నారు. ప్రతిపక్షం లేదు అధికారం లేదు, అందరం ఒకే పక్షంలం

అందరం రైతుల ప్రతినిధులమే. అన్ని గ్రామాల్లో రైతులకు అప్పులు ఉన్నాయి. ఈ శాసనసభలో మీరు ఒక స్టేటుమెంటు ఇవ్వండి. మనీ లెండర్సుకు రిలీఫ్ ఇవ్వడానికి చట్టం అవసరం లేదని చెప్పారు. ఒక రెండు, మూడు నెలల్లో పబ్లిక్‌ను అడిగి అప్పుడు చట్టం చేద్దామని అన్నారు. అది కూడా న్యాయం అయినది కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, పెద్దలు రాజేశ్వరరావుగారు మాట్లాడుతూ డెట్ రిలీఫ్ యొక్క గురించి ముఖ్యమంత్రిగారితోను, విద్యాధరరావుగారితోను మాట్లాడినాను "అవసరం వుంది తేవాలని సంప్రదించి చేద్దామని" దీని గురించి 2, 3 నెలల్లో ప్రజల అభిప్రాయాలను తెలుసుకొని చట్టాన్ని తీసుకొస్తామనే భావన వ్యక్తం పరిచారు. నేను ఒక్కటే పెద్దల దృష్టికి తీసుకొని రాదలచుకొన్నాను. ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం We have no sympathy for these blood-suckers. ఎప్పుడైతే ప్రయివేటు మనీ లెండర్స్ యొక్క బ్యాన్ చేశామో డెట్ రిలీఫ్ యొక్క ద్వారా ఇంటర్‌డ్యూస్ చేసి ఆటంకం కలుగ చేశామో ఆల్టర్‌నేటివ్‌గా మన రైతాంగానికి 80 శాతం అని వారు చెబుతున్నారు. 80 శాతం మందికి ఇన్‌స్టిట్యూషనల్ ఫైనాన్సు ద్వారా ఈ రుణం ఇచ్చే పరిస్థితులు వచ్చిన రోజున మనం డెట్ రిలీఫ్ యొక్క తీసుకొని వస్తే రైతాంగం ఇబ్బంది పడకుండా చేయగల్గుతాము వెంటనే డెట్ రిలీఫ్ యొక్క తీసుకొనివచ్చి రైతులు ఈనాడు ఉన్న పరిస్థితులకు విముక్తి చేయగల్గుతాము కానీ రేపటి యొక్క భవిష్యత్తు ఏమిటి అనేది ఈ ప్రభుత్వం ఆలోచిస్తుంది తప్ప మరొకటి కాదు అని చెప్పి గౌరవ సభ్యుల దృష్టికి తీసుకొనిరాదలచుకొన్నాను.

1-40 మ. శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు:- నేనేమీ అపార్థం చేసుకోలేదు, మీ చిత్తశుద్ధిని శంకించలేదు. పంచభక్ష్య పరమాన్నాలు వచ్చేనాటికి కనీసం గంజి నీళ్ళు అయినా ఇస్తారా అని అడుగుతున్నాను. ప్రాజెక్టులు కట్టి, పాలసీలు మార్చి, వ్యాపారం చేసి రైతాంగానికి గిట్టుబాటు ధర వచ్చేనాటికి రైతాంగానికి మనీ లెండింగ్‌తో అవసరం లేకుండా పోతుంది. అప్పుడు ఎక్కువ వడ్డీలకు తీసుకురావలసిన కష్టం ఉండదు, ఎవరి కాళ్ళో పట్టుకుని, మిమ్మల్ని అడిగి లేక బ్రతిమిలాడి తీసుకోవలసిన అవసరం వారికి రాదు. ఎద్దు ముందో లేక బండి ముందో చూడండి. పదివేలో, ఇరవై వేలో, ముప్పై వేలో దగ్గరి వారి వద్ద నుండి అభిమానంతో, విశ్వాసంతో అప్పుకు తీసుకువచ్చి కట్టలేక బాధపడుతున్న రైతాంగాన్ని ఆదుకోవాలంటే తక్షణమే ఈ చట్టాన్ని తేవడం అవసరం. 80 శాతం వడ్డీ ఇన్‌స్టిట్యూషన్స్ నుండి రైతాంగానికి వచ్చిన రోజు వారికి ఇబ్బంది ఎందుకు ఉంటుంది? వారికి మనీ లెండింగ్ అవసరం ఏమిటి? ఆ రోజు మీకు కావాలంటే రైతు అప్పు ఇస్తాడు, వారే బ్యాంకులలో డబ్బు పెడతారు. ఇప్పటికీ కొంతవరకు వారే బ్యాంకులలో డబ్బు పెడుతున్నారు. రైతు స్వావలంబన దశకు వచ్చి, పంటలు బాగా పండించి లాభాల దిశలో పయనిస్తున్న నాడు మీరు ఈ కొత్త చట్టాన్ని పెట్టవలసిన అవసరం లేదు. ఈ చట్టం మా గౌరవం కొరకు కాదు, చావలేక బ్రతకలేక అవమానంతో అడుగుతున్నాము. దీనిలో ఉన్నటువంటి అర్జన్సీని, ఎమర్జన్సీని గుర్తించండి, చేస్తున్న పోరాటాలను అర్థం చేసుకోండి. 15వ తేది నుండి 20వ తేదీ వరకు అన్ని చోట్ల ధర్నాలు, సత్యాగ్రహాలు చేయ బోతున్నాము, 23 నాడు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు కూడా పిలుపు ఇచ్చాము. రైతాంగం

బాధలను, ఆత్మహత్యలను చూసి ఆవేదన చెంది ఈ కార్యక్రమం చేపట్టాము. మా లక్ష్యం తప్పనిసరిగా సాధిస్తాము. మీరు దీర్ఘకాలిక చర్యల కొరకు పోరాడండి, కేంద్ర ప్రభుత్వంతో కలిసి ఉద్యమించండి. కాని ఈ లోపల తక్షణమైన చర్యలు చేపట్టండి, ఇదే శాసనసభలో చట్టాన్ని పెట్టి ఆమోదించండి. అప్పుడుగాని రైతాంగానికి ఆత్మ విశ్వాసం రాదని మనవి చేస్తున్నాను ఒక విధంగా మీరు మరోలా భావించకపోతే హెచ్చరిక చేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- అధ్యక్షా, పెద్దలు మరియు గౌరవనీయులైన వెంకయ్యగారు ప్రతిపాదించిన ఈ అనధికార తీర్మానాన్ని మా పార్టీ తరఫున మనస్ఫూర్తిగా బలపరుస్తున్నాను. రైతాంగాన్ని అప్పుల బారి నుండి ఆదుకోవటం ప్రభుత్వం బాధ్యత.

(అంతరాయం)

శ్రీ గాదె లింగప్ప:- మేడం, నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

శ్రీ కడియం శ్రీహరి - అక్కడ ఉన్న మీరెవ్వరూ కాంగ్రెస్ పార్టీ కాదు, కూర్చోండి.

శ్రీ గాలి ముద్దు కృష్ణమనాయుడు:- మేము కాంగ్రెస్ పార్టీ కాకపోతే మీ ముఖ్య మంత్రి కాంగ్రెస్ పార్టీ, చంద్రబాబు కాంగ్రెస్ పార్టీ.

శ్రీ బద్దం బాల్‌రెడ్డి:- ఈ రోజు ప్రభుత్వం సహకార బ్యాంకుల ద్వారా, బ్యాంకుల ద్వారా రైతులకు ఎంత అప్పు కావాలో అంత అప్పు అందించలేకపోవటం వలన రైతులు వడ్డీవ్యాపారస్థులను ఆశ్రయిస్తున్నారు. బ్యాంక్ వడ్డీ సంవత్సరానికి 18 శాతం లేక 24 శాతం కంటే ఎక్కువ ఉండదు, అయితే ప్రయివేటు వారు ఈ రోజు రైతుల నుండి నెలకు 5 శాతం నుండి 10 శాతం వరకు వడ్డీ వసూలు చేస్తున్నారు. కాలం కలిసొచ్చి పంట పండించంతే రైతు బయటపడతాడు, కాలం కలిసిరాకపోతే అంటే ప్రకృతి వైపరీత్యాలైన తుఫానుల వల్లగాని, కరువుకాటకాల వల్లగాని పంటలు పండకపోతే కోలుకోలేని విధంగా నష్టపోతాడు. నేను పండించిన పంట నా చేతికి వస్తే నా కుటుంబాన్ని పోషించకోగలుగుతాననే ఆత్మ విశ్వాసంతో రైతు బ్రతుకుతాడు. మార్కెట్‌లో తాను పండించిన పంటకు గిట్టుబాటు ధర దొరుకుతుందని ఆశలు పెట్టుకుంటాడు. అయితే ఈనాడు రైతు ధాన్యం, ప్రత్తి, మిర్చి, పొగాకు వంటి పంటలు పండించినప్పటికి అతనికి లభించవలసిన గిట్టుబాటు ధర మాత్రం లభించటంలేదు. ఉదాహరణకు రైతు ధాన్యం పండిస్తే అతనికి ఎంత ధర ఇస్తున్నారు? ఎంతో పోరాటం చేస్తే రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వంగాని రూ. 250 నుండి రూ. 350 వరకూ, లేదంటే రూ. 400 వరకు ఇస్తుంటుంది. రైతు ధాన్యం పండించినప్పుడు రూ. 400 నుండి రూ. 500 వరకు ఇస్తే మాత్రమే అతను

నష్టపడకుండా ఉంటాడు. అప్పుడు మధ్య దళారీలు కూడా అతనిని కాజేయలేరు. అప్పుడే వినియోగదారునికి సరసమైన ధరలకు బియ్యం కొనుక్కునే పరిస్థితి ఏర్పడుతుంది. రైతులను మనం ఈ రోజు బాగుపరచడంలేదు. గిట్టుబాటు ధర ఉన్నా నిర్ణయించేవారిలో సమన్వయం లోపించడంవల్ల రైతుకు తీరని నష్టం ఏర్పడుతోంది. రైతుకు గిట్టుబాటు ధర ఆ కారణంగా ఇవ్వలేకపోతున్నాము. స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు అవుతున్నప్పటికీ స్వర్ణ జయంత్యుత్సవములు జరుపుకుంటున్నప్పటికీ ధరలు నిర్ణయించే వారి లోపభూయిష్ట విధానముల వల్ల తీరని నష్టం జరుగుతోంది. కృషిభవన్‌లో కూర్చుని నిర్ణయాలు తీసుకునే వారు రైతులను మర్చిపోతున్నారు. రైతులు నేడు ఉన్న పరిస్థితిని, పేద ప్రజానీకానికి సరసమైన ధరలకు ఉత్పాదకాలను అందించాలనే పద్ధతిలో మనం ఆలోచించాలి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక రేపు అప్పుల పాలైతే దేశంలో తిండి గింజలు కూడా దొరకవు. ఈ రోజు చిన్న ఇండస్ట్రీస్ పెట్టుకుంటే, ఉదాహరణకు ఒక పెన్ ఇండస్ట్రీ పెట్టుకుంటే ఎక్కువ ధరకు అమ్ముకునే హక్కు స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్‌కు ఉంది. రూ. 10 మొదలుకొని మార్కెట్ డిమాండ్‌ను బట్టి రూ. 50 వరకు కూడా అమ్ముకోవచ్చు. అదే రైతు కుటుంబ సభ్యులందరూ రాత్రింబవళ్లు కష్టపడి 24 గంటలలో 18 గంటలు పనిచేసినా పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక పేదరికంలో కూరుకుపోతున్నారు. పేదరికంలో కూరుకుపోతున్న అతనిని ఆదుకోవడానికి అవసరమైన అప్పులు కూడా ఇవ్వలేని పరిస్థితిలో నేడు ప్రభుత్వం ఉంది. ప్రభుత్వం అంచనాల ప్రకారం రాష్ట్రంలోని రైతులను ఆదుకోవాలంటే రూ. 10,000 కోట్లకు పైగా అప్పులు రైతులకు ఇవ్వవలసి ఉండగా ఇప్పుడు ప్రభుత్వాల ద్వారా అందుతున్న మొత్తం కేవలం రూ. 2,300 కోట్లు మాత్రమే. వారి అంచనాల ప్రకారమె మిగిలిన రూ. 7,700 కోట్లు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థుల నుండి తీసుకువావలసి వస్తోంది. వారు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా ఇప్పిస్తున్న సంవత్సరానికి 18 శాతం లేక 24 శాతం వడ్డీకి బదులు నెలకు 5 శాతం నుండి 10 శాతం వరకు వసూలు చేస్తున్నారు. ఈ పరిస్థితి రైతులు ఆత్మహత్యలు చేసుకోవటానికి ప్రేరేపిస్తుంది. ఇదే రాష్ట్రంలో ఈ రోజు 250 నుండి 300 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణమైనది. పెద్దలు చెప్పినట్లు పార్టీ ప్రమేయం లేకుండా మాట్లాడడం జరుగుతోంది. జరిగిన 50 సంవత్సరాలలో సుమారు 40 సంవత్సరాలు కేంద్రంలో కాంగ్రెస్ పరిపాలించింది, సుమారు 10 సంవత్సరాల ఎలయన్స్ ప్రభుత్వాలు పరిపాలించాయి, ఇప్పుడు బి.జె.పి. అధికారంలోకి వచ్చింది. మొన్ననే మా పార్టీ తరఫున మన రాష్ట్ర అగ్రికల్చర్ మినిస్టర్‌గారిని కలవడం జరిగింది. ఎన్నడూ లేని విధంగా మన రాష్ట్రంలో రైతులు ఆత్మహత్య చేసుకున్న విషయం, వారి దృష్టికి తీసుకుపోయి రైతులను ఆదుకోవడానికి లక్ష రుపాయల చొప్పున యిచ్చే ఎక్స్‌గ్రేషియా సరిపోదని, రైతులు చేసిన అప్పులు కూడా మాఫీ చేయాలని కోరాము. రైతులను ఏ రకంగా ఆదుకోగలుగుతామో ఆ రకంగా ఆదుకోవాలని అన్ని అంశాలను వారి దృషికి తీసుకుపోయాము.

1.50 మ. | అసలు కంటే వడ్డీలు ఎక్కువై అవి కట్టలేక రైతు కృంగిపోతున్నాడు. బ్యాంకు నుండి తీసుకున్న అప్పును కట్టలేని పరిస్థితుల్లో దానికి చక్రవడ్డీలు పడి అది

పదింతలైపోతున్న పరిస్థితులో్ల అటువంటి వడ్డీని మాఫీ చేయవలసిన అవసరముంది. గతంలో జనతాదళ్ ప్రభుత్వం వచ్చినప్పుడు భారతీయ జనతా పార్టీ పేద రైతుల రుణాలను మాఫీ చేయాలని, సన్నకారు, చిన్నకారు రైతులను ఆదుకోవాలని కోరింది. ఆనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న జనతాదళ్ ప్రభుత్వం పదివేల రూపాయల లోపు ఉన్న రుణాలను మాఫీ చేసింది. కాని ఆనాడు మన రాష్ట్ర ప్రభుత్వందానిని సద్వినియోగపరచలేదు. దీనికి ఎవరు కారకులు అంటే రెవిన్యూ శాఖ వారే అని చెప్పకతప్పదు. రైతులను ఏ రకంగా ఆదుకోవాలనే విషయంలో రెవిన్యూ శాఖ శ్రద్ధ చూపకపోగా రైతులపైన నీటి తీరువా, విద్యుచ్ఛక్తి ఛార్జీలు, ఇతర ట్యాక్సులు పెంచడమే గాక ఫ్రీజోన్ చేయకుండా పలు ఆంక్షలు విధించడంవల్ల రైతులు తీవ్రంగా నష్టపోవలసి వచ్చింది. రైతులు తాము పండించిన పంటను ఎగుమతి చేసుకునే పరిస్థితి లేదు. ఇప్పుడు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటను ఎక్కడయినా అమ్ముకోవడానికి వీలుగా చర్యలు తీసుకోవడానికి ఒత్తిడి తీసుకురావాలి. ఈ విషయంలో అన్ని పార్టీ నాయకులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ఈ మేరకు ఒక తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపించాలి. అప్పుడే రైతాంగాన్ని ఆదుకో గలుగుతాము. పొగాకుకు బోర్డు ఉంది. ప్రత్తికి బోర్డు ఉంది. కాని మిర్చికి బోర్డు లేదు. గతంలో క్వింటాలుకు రూ. 4500/- నుండి రూ. 5000/-ల వరకు మిర్చికి ధర పలికితే ఈ రోజున రూ. 2,000/- ల నుండి రూ. 2,500/- ల వరకు మాత్రమే ఉంది. దీనికి కారణం మధ్య దళారీలే. మార్కెట్ యార్డులలో ఈ మధ్య దళారీలు బాగా ధర ఉన్న దానిని ఎవరూ కొనకుండా చేసి ఆ తరువాత తక్కువ ధరకు కొనుగోలు చేసి నెల, రెండు నెలల తరువాత ఎక్కువ ధరకు అమ్ముకుని రైతులను దోపిడీ చేస్తున్న సంగతి అందరికీ తెలిసిందే. రైతుల పరిస్థితి అమ్మడానికి పోతే అడివి - కొనడానికి పోతే కొరివి లాగా తయారయింది. ఉదాహరణకు కంది పంటకు రైతుకు క్వింటాలుకు రూ. 1215/- ధర ఇస్తున్నారు. కాని కందిపప్పు ధర మార్కెట్‌లో 30 నుండి 40 రూపాయల వరకు ఉంది. అదేవిధంగా పల్లి (వేరుశెనగ) పంటకు ధర తక్కువ ఇస్తున్నారు. కాని పల్లీనూనె ధర మార్కెట్‌లో ఒక కిలో రూ. 40/- ఉంది. రైతులకు వరి పంట మీద లభించే ధర తక్కువగా ఉంది. కాని బియ్యం మార్కెట్‌లో కిలోకు రూ. 10 నుండి రూ. 12 వరకు ఉంది. కాబట్టి ఇటువంటి వ్యత్యాసాలకు కారణాలేమిటో కనుక్కొని తగిన చర్యలు తీసుకోవాలి. పండించే రైతుకు ఎంతో నష్టం కలుగుతూంది. కాని వాటిని మార్కెట్‌లో అమ్మే దళారీలకు లాభాలు వస్తున్నాయి. చిన్న తరహా పరిశ్రమలలో గాని, భారీ పరిశ్రమలలో గాని కల్పించే స్వేచ్ఛను రైతులకు కూడా కల్పించాలి. ఇక వడ్డీ వ్యాపారస్తుల నుండి రైతులను రక్షించాలంటే మనకు ఉన్న బ్యాంకుల నుండి గానీ, సొసైటీల నుండి గాని కోపరేటివ్ బ్యాంకుల నుండి గాని వారికి రుణాలు ఇవ్వడానికి రిజర్వు బ్యాంకు ద్వారా చర్యలు తీసుకోవాలి. మన దగ్గర డబ్బు ఉంటే రైతులను ఆదుకోగలుగు తాము. వారికి రుణాలు ఇవ్వగలుగుతాము. మన దగ్గర డబ్బు లేదు కాబట్టి కనీసం బ్యాంకుల ద్వారా నైనా వారికి రుణాలు ఇప్పించలేకపోతున్నందు వల్లనే రైతులు

ఆత్మహత్యలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. కాబట్టి రైతులను ఆదుకోడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలి. ఇప్పటికయినా వారికి తక్కువ వడ్డీలకు రుణాలు ఇవ్వాలి. వారి వడ్డీలను మాఫీ చేయాలి. వారిని అన్ని విధాలా ఆదుకోడానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ అవకాశాన్ని కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, రైతులకు ......

(అంతరాయం)

శ్రీ కె. రామకృష్ణ:- మేడమ్, ఇది చాల ఇంపార్టెంట్. స్పీకర్‌గారు కూడా ఆ రోజు అరగంట చర్చకు ఆమోదించారు.

ఛైర్‌పర్సన్:- ఈ రోజు ప్రయివేటు మెంబర్స్ బిజినెస్ ఉన్న కారణం చేత ఈ రోజు వీలుకాదు.

శ్రీ కె. రామకృష్ణ:- ఈ రోజు లేకపోతే కనీసం రేపైనా ఇవ్వాలి. ఏదో ఒక రూపంలో మాకు చర్చకు అవకాశమివ్వాలి.

ఛైర్‌పర్సన్:- సరే, చూస్తాను.

శ్రీ పి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, రైతుల ప్రయివేట్ అప్పుల మీద ప్రవేశ పెట్టిన అనధికార తీర్మానంపై చర్చ జరగడం ఎంతైనా సంతోషం. రైతుల విషయంలో వారిని ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వాలకున్న పరిమితులు తక్కువగాను, కేంద్ర ప్రభుత్వ పరిమితులు ఎక్కువ కావడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ వాటిపై చర్యలు తీసుకోవలసింది కేంద్ర ప్రభుత్వమే. విత్తనాలు, ఎరువులపై సబ్సిడీలు ఇవ్వాలన్నా వారి అప్పులపై మారిటోరియం విధించాలన్నా, వడ్డీల మాఫీ గాని, గిట్టుబాటు ధరల విషయంలో గాని కేంద్ర ప్రభుత్వానికి 70 నుండి 80 శాతం వరకు అధికారం ఉండడం వల్ల మనం చేస్తున్న ప్రయత్నాలు ప్రయత్నాలుగానే ఉంటాయి. మనకు స్వాతంత్ర్యం వచ్చి 50 సంవత్సరాలు గడచినప్పటికీ వ్యవసాయాన్ని పరిశ్రమగా గుర్తించాలని ఇంకా అనుకోవడంతోనే సరిపోయింది. ఈ విషయాన్ని ఇంతవరకు ఒక కొలిక్కి తీసుకురాలేకపోయాము. నూటికి 60 నుండి 70 మంది ప్రజాప్రతినిధులు రైతులే ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం కొరవడడం వల్ల ఇది సాధ్యపడడం లేదు. మనకు తుఫానులు, సైక్లోన్లు వచ్చినప్పుడు జరిగిన నష్టాన్ని అంచాన వేసి ఆరు వేల కోట్లో, ఐదు వేల కోట్లో అడిగితే కేవలం వంద కోట్లో, రెండు వందల కోట్లో అంటే పది శాతం లోపే ఇస్తున్నారు. రైతులకు క్రాప్ ఇన్స్యూరెన్స్ విషయంలో గాని, వడ్డీల విషయంలో గాని న్యాయం చేయలేకపోతున్నాము. ఈ రోజున రైతు

పరిస్థితి ఎంతో దయనీయంగా ఉంది. అమ్మలేకపోతున్నాడు కొనలేకపోతున్నాడు. పేద, చిన్నకారు రైతులు వ్యవసాయం చేయలేక పోతున్నారు. రాజకీయాలకు ఏ మాత్రం తావు లేకుండా గతంలో ఎన్నో సందర్భాలలో వారిని ఆదుకోడానికి ఎన్నో సూచనలు చేయడం జరిగింది. మనకున్న చట్టాలను కూడా మనం సరిగా అమలు చేయలేకపోతున్నాము. 1995-96 మరియు 1996-97 సంవత్సరాలలో కరువు వచ్చినప్పుడు క్రాప్ ఇన్సూరెన్స్ 6 శాతం మనం క్లెయిమ్ చేయలేకపోయాము.

2.00 మ. అదేవిధంగా తీసుకున్నటువంటి ఋణానికి సంబంధించి వడ్డీ విషయాన్ని, లేకపోతే ఋణ విషయాన్ని చూసినట్లయితే ఎప్పుడో ఒకసారి వి.పి. సింగ్ దేవీలాల్‌గార్ల హయాంలో పదివేల రూపాయల మేరకు రైతుల ఋణాన్ని మాఫీ చేయడం జరిగింది. మంత్రిగారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరేది ఒక్కటే, పెద్దలు చెప్పినటువంటి సూచనలను పాటించి రైతుల కోసం ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టాలి. తాత్కాలిక ఉపశమనం కాకుండా, పర్మనెంట్‌గా మన పరిధిలో, మన చట్టం క్రింద వుండే విధంగా, కేంద్ర ప్రభుత్వాన్ని ఎంతమేరకు కన్విన్స్ చేయగలం, అదేవిధంగా రైతులకు ఏ విధంగా సహాయం చేయగలం అనే విషయాన్ని దృష్టిలో వుంచుకొని కార్యక్రమాన్ని చేపట్టాలి. రాష్ట్రంలో ప్యాడీ, చిల్లీ, పొగాకు రైతులను చూసినట్లయితే, అందులో పొగాకు రైతుల పని పూర్తిగా అయిపోయింది. ప్రత్తి పండించే రైతుల పరిస్థితి కూడా అదేవిధంగా వుంది. రాష్ట్రంలో వున్నటువంటి ఉద్యోగులు, వారి జీతభత్యాలు ....

ఛైర్‌పర్సన్:- పురుషోత్తమరావుగారూ, ఒక విషయం, మన నెక్స్ట్ ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ డే నాడు మీ మిగతా ప్రసంగాన్ని కంటిన్యూ చేద్దురుగాని. ఎందుకంటే ఆల్‌రెడీ యిట్ ఈజ్ టు ఓ క్లాక్. నెక్స్ట్ ప్రైవేట్ మెంబర్స్ బిజినెస్ ఏ రోజు వస్తే ఆ రోజు మీరు మళ్ళీ కంటిన్యూ చేద్దురుగాని.

The House is adjourned to meet again at 9.00 a.m. tomorrow, the 18th April, 1998.

(The House then adjourned at 2.01 p.m. to meet again at 9.00 a.m. on Saturday, the 18th April, 1998)

పేజీ. నెం.

6. అర్జీల సమర్పణ. .. 239

7. అనధికార తీర్మానము. .. 242

రైతులకు ఆర్థిక సహాయము మరియు ప్రైవేటు
వడ్డీ వ్యాపార నియంత్రణ గురించి.

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the Assembly Press, Public Gardens, Hyderabad."